ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



చిత్తూరు
గురువారం, 31 ఆగస్టు 2017 | 16




16

వృషభ వాహన వినాయకా!

కాణిపాకంలో వరసిద్ధుడి బ్రహ్మోత్సవాలు అంగరంగవైభవంగా సాగుతున్నాయి. సిద్ధి, బుద్ధి సమేత వరసిద్ధుడు బుధవారం రాత్రి వృషభ వాహనంపై ఊరేగుతూ భక్తులను కటాక్షించాడు. ఉదయం నుంచి రాత్రి పొద్దుపోయేదాకా సాంస్కృతిక కార్యక్రమాలు భక్తజనాన్ని ఆకట్టుకుంటున్నాయి. శుక్రవారం జరగవలసిన రథోత్సవానికి దేవస్థానం భారీ ఏర్పాట్లు చేస్తోంది.

తిరుపతికి రేపు రాష్ట్రపతి

- మెయిన్ లో -



రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ దేశ ప్రథమ పౌరుడి హోదాలో తొలిసారి శుక్రవారం నాడు తిరుపతి వస్తున్నారు. అదే రోజున ఆయనకు తిరుపతిలోని ఎస్వీ ఆర్ట్స్ కళాశాల మైదానంలో గవర్నర్, ముఖ్యమంత్రి సమక్షంలో ఘనంగా పౌరసన్మానం జరగనుంది. శనివారం నాడు తిరుమలేశుని దర్శించుకున్న తర్వాత రాష్ట్రపతి తిరిగి న్యూఢిల్లీకి బయలుదేరి వెళతారు.

తూర్పున ఇక ఆయిల్ పామ్



నాలుగు మండలాల్లో తోటల పెంపకం

6

జిల్లాలో నాలుగు తూర్పు మండలాలు శ్రీకాళహస్తి, నగరి, విజయపురం, కేవీబీపురం ఆయిల్ పామ్ పెంపకానికి అనుకూలమని ప్రభుత్వం నిర్ణయించింది. 12,500 హెక్టార్లలో సాగుకు ప్రణాళిక సిద్ధం చేసింది. ఆయిల్‌పామ్ మొక్కల పెంపకం బాధ్యతను గోద్రెజ్ ఆగ్రోవెట్‌కు అప్పగిస్తూ జీవో కూడా జారీ చేసింది. ఆయిల్ పామ్ సాగు, ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు వంటి పనులన్నీ కూడా ఈ కంపెనీ చూసుకోవలసి ఉంటుంది. జిల్లాలో భూగర్భ జలాలు పుష్కలంగా ఉన్న తూర్పు మండలాలే ఈ పంటకు అనుకూలమని సర్వే నివేదికలు తేల్చాయి.



7

జూలై 17 తేదీతో ఉన్న పాల ప్యాకెట్

నిర్లక్ష్యం పాలు

అంగన్‌వాడీ.. అడిగేవారేరీ ?

పేద చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించే అంగన్‌వాడీలకు కాలపరిమితి దాటిన కంపు కొట్టే పాలు సరఫరా అవుతున్నాయి. పంపిణీలో జాప్యం కారణంగా కాలపరిమితి ముగిసిన తేదీలతో ఉండే పాల పాకెట్లు కేంద్రాలకు సరఫరా అవుతున్నాయి. అవి ఉబ్బిపోయి కంపు కొడుతుండడంతో సిబ్బంది పక్కన పడేస్తున్నారు. కొన్నిచోట్ల తెలిసీ తెలియక వాడుతున్నారు కూడా. ఈ పాలు చిన్నారులు తాగితే రోగాల బారిన పడడం ఖాయం. గుడిపాల, యాదమరి మండలాల్లో పలు అంగన్‌వాడీలకు కాల పరిమితి దాటిన పాలు సరఫరా కావడంతో వాటిని పక్కన పడేశారు.

ఏడిపిస్తున్న ఎర్రగొంగళి

6



వానలు బాగానే పడుతున్నాయిలే.. ఇక పంటలకు ఏమీ భయం లేదు అనుకుంటున్న తరుణంలో వేరుశనగకు శనిలా ఎర్రగొంగళి దాపురించింది. పంటను మొత్తం కబళిస్తూ రైతుకు తీరని వేదన కలిగిస్తోంది. పీలేరు మండలంలో వేరుశనగ పొలాలన్నీ ఎర్రగొంగళికి బలవుతున్నాయి. వ్యవసాయ అధికారులు వెంటనే మేలుకుని వీటిని అరికట్టకపోతే జిల్లా అంతటా విజృంభిస్తాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ముగిసిన టీచర్ల వర్క్ అడ్జెస్ట్‌మెంట్ కౌన్సెలింగ్

- 25 మంది పీఈటీలు, ఆరుగురు ఎల్పీలకు పోస్టింగులు
- గైర్హాజరైన ఆరుగురు టీచర్లకు త్వరలో నోటీసులు

చిత్తూరు సిటీ: జిల్లాలో పోస్టింగులు లేకుండా డీఈవోపూల్ పరిధిలో ఉన్న 31 మంది పీఈటీలు, భాషా పండితులకు బుధవారం వర్క్ అడ్జెస్ట్‌మెంట్ కౌన్సెలింగ్ పూర్తయ్యింది. కాగా, ఈనెల 1 నుంచి 17వతేదీ వరకు జరిగిన టీచర్ల బదిలీ కౌన్సెలింగ్ నిర్వహించిన విషయం విదితమే. అయితే పాఠశాలల్లో ఖాళీలు లేకపోవడంతో 25 మంది పీఈటీలు, ఆరుగురు భాషా పండితులు డీఈవో పూల్ పరిధిలోని వెళ్లారు. వీరందరికీ ఈనెల 29, 30 తేదీల్లో ప్రత్యేక కౌన్సెలింగ్‌ను నిర్వహించాలని విద్యాశాఖ కమిషనర్ సంధ్యారాణి ఆదేశించారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం చిత్తూరు పీసీఆర్ హైస్కూల్‌లో ఇన్‌చార్జి డీఈవో శామ్యూల్ పర్యవేక్షణలో కౌన్సెలింగ్‌ను చేపట్టారు. దీంతో 25 మంది పీఈటీలు, ఆరుగురు భాషా పండితులకు కుప్పం, తంబళ్లపల్లె నియోజకవర్గ పరిధిలోని ప్రాంతాల్లో పోస్టింగులిచ్చారు. రెండు మూడు రోజుల్లో తమకు కేటాయించిన స్కూళ్లలో వీరు బాధ్యతలు చేపట్టాల్సి ఉంది.

ఆరుగురు టీచర్లకు నోటీసులు..

జిల్లాలో ఇటీవల పూర్తయిన టీచర్ల బదిలీల కౌన్సెలింగ్‌కు గైర్హాజరైన ఆరుగురు టీచర్లకు విద్యాశాఖ అధికారులు నోటీసులు జారీ చేసేందుకు సిద్ధమయ్యారు. ఒకే పాఠశాలలో ఎనిమిదేళ్ల సర్వీసు పూర్తి చేసిన టీచర్లకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల తొలివారంలో బదిలీ కౌన్సెలింగ్‌ను నిర్వహించింది. తప్పనిసరిగా టీచర్లు హాజరై ఏదో ఒక పాఠశాలను ఎంపిక చేసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. కాగా, జిల్లాకు చెందిన ఆరుగురు టీచర్లు(ముగ్గురు ఫిజికల్ సైన్స్, ఇద్దరు బయోలాజికల్ సైన్స్, ఒక మ్యాథ్స్ టీచర్), కౌన్సెలింగ్ సెంటర్‌కు వచ్చినా గైర్హాజరయ్యారు. దీంతో వీరందరూ డీఈవో పూల్‌లోకి వెళ్లడంతో ఇటీవల ఆరుగురికి కుప్పం నియోజకవర్గంలోని పలు పాఠశాలల్లో పోస్టింగులిస్తూ ఇన్‌చార్జి డీఈవో ఆదేశాలు జారీచేశారు. ఈనెల 27వతేదీలోగా బాధ్యతలు స్వీకరించాలని ఆదేశించినట్టు తెలిసింది. కాగా, వీరందరూ చిత్తూరు, తిరుపతి నగర పరిసరప్రాంతంలో పనిచేస్తున్నారు. అయితే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గతంలో పనిచేస్తున్న పాఠశాలల నుంచి రిలీవ్ కాలేదు, మరోవైపు కొత్త పాఠశాలల్లో బాధ్యతలు చేపట్టలేదు. దీనిని క్రమశిక్షణ ఉల్లంఘన కింద జిల్లా విద్యాశాఖ పరిగణించి ఆరుగురికి నోటీసులిచ్చేందుకు సన్నద్ధమైంది. అప్పటికీ స్పందించని టీచర్లపై సస్పెన్షన్ వేటు వేస్తామని ఇన్‌చార్జి డీఈవో శామ్యూల్ పేర్కొన్నారు.

తిరుమలలో ఆక్రమణల తొలగింపు



తిరుమల: నిబంధనలకు విరుద్ధంగా దుకాణాల ముందున్న ఆక్రమణలను బుధవారం టీటీడీ అధికారులు తొలగించారు. కేటాయించిన స్థలానికంటే అధికంగా అక్రమించి, భక్తులకు ఇబ్బందికరంగా వ్యాపారాలు చేస్తున్నారనే ఉద్దేశంతో టీటీడీ జేఈవో శ్రీనివాసరాజు, సీవీఎస్‌వో రవికృష్ణ ఆదేశాల మేరకు విజిలెన్స్ ఏవీఎస్‌వో చిరంజీవి, రెవెన్యూ, పోలీసులు తిరుమలలోని వివిధ ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేశారు. షాపింగ్ కాంప్లెక్స్ వద్ద ఆక్రమణలను తొలగించారు. మరోసారి నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

చిత్తూరు ప్రభుత్వాస్పత్రి తరలిపోనుందా?

మదనపల్లె లేదా కుప్పం ఆస్పత్రులలో విలీనం ● ప్రభుత్వానికి జిల్లా వైద్యాధికారుల ప్రతిపాదనలు



చిత్తూరు టౌన్: సుమారు వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రి మదనపల్లె లేదా కుప్పం ప్రభుత్వ ఆస్పత్రులలో విలీనం కానుందా? జిల్లా ఆస్పత్రి అధికారులు పంపిన ప్రతిపాదనలు ఇందుకు బలం చేకూరుస్తున్నాయి. జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాలను రాష్ట్రప్రభుత్వం 33 ఏళ్ళపాటు అపోలో ఆస్పత్రికి క్లినికల్ అటాచ్‌మెంట్ కింద ఎంఓయు చేసిన విషయం తెలిసిందే. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జిల్లా ఆస్పత్రిని తరలించడానికి అనువైన మరో రెండు ప్రభుత్వాస్పత్రులకు సంబంధించిన పూర్తిస్థాయి (స్టాఫ్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్), భవన వసతులు, విస్తీర్ణం, ఇతర సమగ్ర వివరాలను సమర్పించాలని జిల్లా వైద్యశాఖ అధికారులను ఆదేశించింది. దీంతో గత కొన్ని రోజులుగా జిల్లా ఆస్పత్రి అధికారులు, ఇంజనీర్లు జిల్లాలోని 19 ప్రభుత్వాస్పత్రులను పరిశీలించి మదనపల్లె, కుప్పం ఆస్పత్రులను పరిగణనలోకి తీసుకుని నివేదిక తయారు చేశారు. ఇందులో మదనపల్లె ప్రభుత్వాస్పత్రిని మొదటి ప్రాధాన్యతగా, కుప్పం ప్రభుత్వాస్పత్రిని రెండవ ప్రాధాన్యత కింద పేర్కొంటూ ప్రభుత్వానికి (ఆంధ్రప్రదేశ్ వైద్యవిధాన పరిషత్) నివేదిక పంపినట్లు సమాచారం.

చిత్తూరు ప్రభుత్వ ప్రధాన వైద్యశాలను అపోలో ఆస్పత్రికి లీజుకు ఇచ్చిన విషయం తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వ దృష్టిలో చిత్తూరు ఆస్పత్రి టీచింగ్ ఆస్పత్రి కావడంతో ఇక్కడ ప్రభుత్వ ఆస్పత్రి వుండకూడదన్న నిబంధన వుండడంతో ప్రభుత్వం ఇతర ప్రభుత్వ ఆస్పత్రులకు జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాలను తరలించడానికి చర్యలు చేపట్టినట్లు సమాచారం. ఇటీవల విజయవాడలో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆస్పత్రులలో 2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి శానిటేషన్‌పై టెండర్లు ఆహ్వానించారు. ఇందులో చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రిని మాత్రం విస్మరించడం గమనార్హం. ఎందుకంటే చిత్తూరు ఆస్పత్రిని అపోలోకు లీజుకు ఇవ్వడంతో ఇకపై అన్ని కార్యక్రమాలు, టెండర్లు వంటివి అపోలో యాజమాన్యం చూసుకుంటుందంటూ రాష్ట్రస్థాయి అధికారులు జిల్లా ఆస్పత్రి అధికారులకు సమాధానం ఇచ్చినట్లు తెలిసింది. ఇదే నిజమైతే చిత్తూరు ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలోని అన్ని క్యాడర్ల పోస్టులు, పారామెడికల్ పోస్టులు, ఇతర స్టాఫ్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ మొత్తం కూడా బదిలీ చేయనున్న ఆస్పత్రికి బదలాయిస్తారు.

ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం

జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాలను మరో ఆస్పత్రిలో విలీనం విషయమై మొదటి ఆప్షన్‌గా మదనపల్లె ప్రభుత్వ ఆస్పత్రి, రెండవ ఆప్షన్‌గా కుప్పం ప్రభుత్వ ఆస్పత్రి పేర్లు ప్రతిపాదించాం. రెండు నెలల క్రితం ఏపీవీవీపీ కమిషనర్ కార్యాలయం నుంచి చిత్తూరు ప్రభుత్వ ప్రధాన వైద్యశాలను ఇతర ఆస్పత్రులకు మార్పు చేసే విషయమై సర్వే నిర్వహించి ఆస్పత్రులకు సంబంధించిన పూర్తి వివరాలు ఇవ్వమని కోరారు. దీంతో భవన వసతులు, విస్తీర్ణం అన్ని విధాలుగా అనువైన మదనపల్లె, కుప్పం ప్రభుత్వాస్పత్రుల పేర్లను ప్రతిపాదిస్తూ కమిషనర్ కార్యాలయానికి నివేదిక పంపాం.

- సరళ, డీసీహెచ్‌ఎస్, చిత్తూరు

సంకల్ప సిద్ధితో వ్యవసాయంలో రెండింతల ఆదాయం





కలికిరిలో మాట్లాడుతున్న టీసీఎం నాయుడు - సంకల్పసిద్ధి ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

కలికిరి: సంకల్పంతో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకుని రెండింతల ఆదాయం పొందవచ్చని తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ టీసీఎం నాయుడు అన్నారు. బుధవారం స్థానిక మార్కెట్‌యార్డులో కేవీకే ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో సంకల్ప సిద్ధి కిసాన్‌మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలో వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడమే లక్ష్యంగా ఏడు సూత్రాలతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ సంకల్ప సిద్ధి కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. రైతులు సంకల్పంతో పనిచేస్తే మంచి దిగుబడులు, ఆదాయం సాధించవచ్చునన్నారు. కేవీకే ద్వారా విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై మహిళలకు శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ఆత్మ పీడీ మాట్లాడుతూ ఆత్మ ద్వారా నూతన, సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు అందించడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా సంకల్పసిద్ధి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్‌ఇండియా రేడియో ప్రోగ్రాం అధికారి వేణుగోపాల్, రాస్ కేవీకే కో-ఆర్డినేటర్ శ్రీనివాస్, తిరుపతి వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు కృష్ణారెడ్డి, మురళి, కేవీకే ప్రో గ్రాం కో-ఆర్డినేటర్ బాలహుస్సేన్‌రెడ్డి, ఎంపీపీ నాగభూషణరెడ్డి, ఏడీహెచ్ సుభాషిణి, వ్యవసాయ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం, శాస్త్రవేత్తలు గణేష్ కుమార్, ప్రసన్నలక్ష్మీ, స్వర్ణ, శ్రీనివాసులు, భార్గవరామిరెడ్డి, హెచ్‌వో నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

తిరుమలకు రేపు రాత్రి రాష్ట్రపతి రాక

ఆంధ్రజ్యోతి, తిరుమల: భారత ప్రథమ పౌరుడు రామ్‌నాథ్ కోవింద్ తిరుమల తొలి పర్యటన ఖరారైంది. రాష్ట్రపతిగా ఎన్నికయ్యాక శ్రీవారి దర్శనార్థం ఆయన తిరుమల వస్తున్నారు. ఈ మేరకు రాష్ట్రపతి పర్యటన షెడ్యూల్ బుధవారం ఉదయం అధికారికంగా వెలువడింది. ఢిల్లీ నుంచి శుక్రవారం సాయంత్రం తిరుపతి చేరుకుంటారు. తిరుచానూరు పద్మావతి అమ్మవారిని దర్శించుకుంటారు. ఆ తరువాత స్థానిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. రాత్రి 9 గంటలకుపైన తిరుమలలోని పద్మావతి విశ్రాంతి గృహానికి చేరుకుని బసచేస్తారు. శనివారం ఉదయం 6 గంటలకు అతిథిగృహం నుంచి బయలుదేరి వరాహస్వామి ఆలయానికి చేరుకుంటారు. స్వామిని దర్శించుకున్నాక 6.25 గంటలకు శ్రీవారి ఆలయ మహద్వారం వద్ద చేరుకుంటారు. అక్కడ రాష్ట్రపతికి ఇస్తికపాల్ స్వాగతం పలుకుతారు. 6.25 నుంచి 6.40 గంటల వరకు మూలవర్ల దర్శనం, అనంతరం విమాన ప్రాకారం ప్రదక్షిణగా 6.55 గంటలకు రంగనాయకుల మండపానికి చేరుకుంటారు. అక్కడ ఆలయ అర్చకులు వేదాశీర్వాదం అందజేస్తారు. 7.10 గంటలకు ఆలయం నుంచి బయలుదేరి 7.20 గంటలకు శ్రీపద్మావతి అతిథిగృహానికి విచ్చేస్తారు. అల్పాహారం స్వీకరించాక 8.10కి తిరుగు ప్రయాణమవుతారు. కాగా, రాష్ట్రపతితో పాటు సీఎం చంద్రబాబు, గవర్నర్ నరసింహన్, ఇతర ప్రముఖులు కూడా తిరుమల రానున్నారు. వీరందరికీ పద్మావతి నగర్ ప్రాంతంలో వసతి ఏర్పాట్లు చేశారు. భద్రతా, ట్రాఫిక్ దృష్ట్యా శుక్రవారం పద్మావతి విశ్రాంతి గృహం సమీపంలోని గెస్ట్‌హౌస్‌ల కేటాయింపులు ఆపివేయనున్నారు. శనివారం ఉదయం వీఐపీ బ్రేకును కూడా ప్రొటోకాల్‌కే పరిమితం చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. కాగా, రామ్‌నాథ్‌కోవింద్ రాష్ట్రపతి హోదాలో తొలిసారిగా తిరుమల వస్తున్న నేపథ్యంలో ఆయన బసచేసే పద్మావతి విశ్రాంతి గృహాన్ని సుందరంగా ముస్తాబు చేస్తున్నారు.

రైతుల నికరాదాయం రెట్టింపు కావాలి

ఎస్వీ వ్యవసాయ కళాశాల సంకల్ప సాకారంలో ఎమ్మెల్యే

తిరుపతి రూరల్ : రైతుల నికరాదాయం 2022 నాటికి రెట్టింపు అయ్యేలా కార్యాచరణ రూపొందించాలని తిరుపతి ఎమ్మెల్యే ఎం.సుగుణ పిలుపునిచ్చారు. ఎస్వీ వ్యవసాయ కళాశాలలో బుధవారం 'సంకల్పంతో సాకారం' కార్యక్రమం అసోసియేట్ డీన్ డాక్టర్ వి.రాజేశ్వరి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే జ్యోతిప్రజ్వలన చేసి మాట్లాడారు. ఉత్పత్తిలో వృద్ధి కోసం నీటిపారుదలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిఉందని సూచించారు. ఎరువులు, పురుగు మందులు సరైన మోతాదులో వాడడం వలన వ్యవసాయ ఖర్చు తగ్గే అవకాశం ఉందన్నారు. వ్యవసాయరంగంలో ఉన్నతమైన ఆదాయం సాధించేలా ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు కష్టపడుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆచార్యులు సంకల్పసాకారం ప్రతిజ్ఞ చేశారు. ఈ సమ్మేళనంలో 7 ప్రధాన అంశాలను చర్చించి సాకారం చేసుకునే దిశగా కార్యక్రమం నిర్వహించినట్టు అసోసియేట్ డీన్ డాక్టర్ వి.రాజేశ్వరి తెలిపారు. శాస్త్రవేత్తలు డాక్టర్ పద్మోదయ, డాక్టర్ గిరిధరక్రిష్ణ, ఎన్జీరంగా వర్సిటీ పాలకమండలి సభ్యులు డాక్టర్ కోటేశ్వరరావు, డాక్టర్ భవానీదేవి పాల్గొన్నారు.



సంకల్పంతో సాకారం కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే సుగుణ

నీటికుంటలో పడి వ్యక్తి మృతి



మునిరత్నం మృతదేహం

పూతలపట్టు: ప్రమాదవశాత్తు నీటికుంటలో పడి పూతలపట్టు మండలానికి చెందిన ఓ వ్యక్తి మృతిచెందాడు. వివరాలివీ.. మండలంలోని తేనేపల్లె పంచాయతీ బీజీమిట్టూరుకు చెందిన మునిరత్నం(55) మంగళవారం ఉదయం సొంత పనులపై బయటికి వెళ్ళాడు. రాత్రయినా ఇంటికి రాకపోవడంతో ఆయన కోసం కుటుంబ సభ్యులు సమీపప్రాంతాల్లో గాలించారు. బుధవారం మధ్యాహ్నం స్థానిక నీవానది పక్కనున్న కుంటలో మునిరత్నం మృతదేహం ఉండటాన్ని పశువుల కాపరులు గుర్తించారు. ప్రమాదవశాత్తు ఆయన కుంటలో పడినట్లు స్థానికులు అంటున్నారు. ఘటనపై ఎస్ఐ మురళీమోహన్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

విషజ్వరంతో సీపీవో మృతి



నరసింహులు మృతదేహానికి పూలమాల వేస్తున్న సీఐ రవీంద్ర

పుంగనూరు: సోమల పోలీస్ స్టేషన్‌లో సీపీవోగా పని చేస్తున్న టి.వడ్డిపల్లెకు చెందిన నరసింహులు(25)విష జ్వరంతో బుధవారం మృతి చెందినట్లు పుంగనూరు రూరల్ సీఐ రవీంద్ర తెలిపారు. వివరాలిలా ఉన్నాయి.. మంగళవారం వినాయక చవితి నిమజ్జన కార్యక్రమానికి వెళ్లి వచ్చిన తరువాత నరసింహులుకు జ్వరం రాగా కుటుంబ సభ్యులు వెంటనే తిరుపతి రూయాకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందాడని సీఐ తెలిపారు. మృతదేహానికి పోలీస్ అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నమ్మించి నగదు లాక్కెళ్ళిన
ఇద్దరు పాతనేరస్థుల అరెస్ట్

మదనపల్లె అర్బన్: వ్యాపారిని నమ్మించి వెంట తీసుకెళ్లి అతనిపై దాడిచేసి జేబులో వున్న నగదు లాక్కెళ్లిన కేసులో ఇద్దరు పాతనేరస్థులను అరెస్ట్ చేసి రిమాండుకు తరలించినట్లు డీఎస్పీ కె.చౌడేశ్వరి తెలిపారు. కడప జిల్లా కమలాపురం పట్టణానికి చెందిన కె.కొండారెడ్డి ఈనెల 11న కర్ణాటక రాష్ట్రం బంగారుపేటలో బియ్యం విక్రయించి రాత్రి 9గంటలకు మదనపల్లె ఆర్టీసీ బస్టాండులో దిగాడు. బస్సు కోసం వేచి ఉండగా పెద్దతిప్పసముద్రం మండలం సంపతికోటకు చెందిన కోటకొండ సుధాకర్ అనే వ్యక్తి పరిచయమయ్యాడు. ఈ సమయంలో కమలాపురానికి వెళ్లేందుకు బస్సులు లేవు..పక్కనే మాఇల్లు ఉంది రాత్రికి అక్కడ బస చేసి ఉదయాన్నే ఊరికి వెళ్లొచ్చని సలహా ఇచ్చాడు. ఇతని మాటలు నమ్మిన కొండారెడ్డి సరేనంటూ అతని వెంట వెళ్లాడు. ఈక్రమంలో సుధాకర్ పథకం ప్రకారం తన స్నేహితుడు కురబలకోట మండలం దొమ్మన్నబావికి చెందిన శీనును సీటీఎంరోడ్డులోని దేవతానగర్ వద్ద ఉంచాడు. సుధాకర్ కొండారెడ్డిని ఆటోలో ఎక్కించుకుని అక్కడికి వెళ్లాడు. సుధాకర్, శీనులు కొండారెడ్డిపై దాడిచేసి అతని జేబులో వున్న రూ.70,700నగదు లాక్కుని అక్కడి నుంచి పరారయ్యారు. ఫిర్యాదు మేరకు టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పాత నేరస్థులను విచారించగా దోపిడీ విషయం బయటపడింది. ఈ కేసులో నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచి వారినుంచి నగదు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు గంగిరెడ్డి, నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.



నిందితులను అరెస్ట్ చూపుతున్న పోలీసులు

కార్మికులంతా ఏకం కావాలి: గఫూర్

కలికిరి: కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలను ఎదుర్కోవాలంటే కార్మిక సంఘాలు ఏకం కావాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గఫూర్ పిలుపునిచ్చారు. బుధవారం కలికిరిలో సీఐటీయూ ఉద్యోగ, కార్మిక శిక్షణా తరగతుల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ అసంఘటిత రంగాలైన భవన, హమాలీ కార్మికులకు సమగ్ర చట్టం తీసుకురావడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అజయ్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, నాయకులు బాలసుబ్రహ్మణ్యం, నాగరాజ, నారాయణ, చంద్రశేఖర్‌రెడ్డి, వాడా గంగరాజు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గఫూర్

తిరుమలలో ఎంప్లాయీస్ సెల్ పునరుద్ధరించండి
తిరుమల జేఈవోకు వినతి

తిరుపతి (ఆటోనగర్) : టీటీడీ ఉద్యోగులకు తిరుమలలో ఎంపాయీస్ సెల్ పునరుద్ధరించాలని బుధవారం తిరుమల జేఈవోను కోరామని టీటీడీ ఉద్యోగుల ఐక్యపోరాట కమిటీ కన్వీనర్ జి.వెంకటేశం తెలిపారు. ఈ మేరకు ఆయన కు వినతి పత్రం అందజేశామన్నారు. ఉద్యోగులకు ప్రత్యేక దర్శనం, వసతి, లడ్డూ ప్రసాదాలు పంపిణీకి ఉండే ప్రత్యేక సెల్‌ను ఇటీవల రద్దు చేయడంతో తమ కుటుంబ సభ్యులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నాలుగు షిఫ్టులుగా కేటాయించాలని, లడ్డూ టోకెన్ల సంఖ్య. వసతి కోటా పెంచాలని, ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లను ఎంప్లాయిస్ సెల్ ద్వారా ఇప్పించాలని నాయకులు కోరారు. జేఈవో సానుకూలంగా స్పందించారని వెంకటేశం తెలిపారు. కార్యక్రమంలో ఐక్యపోరాట కమిటీ నాయకులు ఎం.నాగార్జున, ఎం.మహిధర్‌రెడ్డి, కె.ఇందిర, జి.వెంకటరమణారెడ్డి, రామచంద్ర, మునికుమార్, శ్రీనివాసులు, కల్పన, సుబ్రహ్మణ్యం, శ్రీరాములు పాల్గొన్నారు.

పాముకాటుతో బాలుడి మృతి





మహేష్ మృతదేహం - బాలుడి మృతికి కారణమైన పాము

ఏర్పేడు: పాముకాటుతో బాలుడు మృతి చెందిన సంఘటన ఏర్పేడు మండలం జంగాలపల్లె పంచాయతీ శివగిరిపల్లెలో బుధవారం చోటు చేసుకుంది. శివగిరిపల్లెకి చెందిన దాసా మణి, రాధ దంపతుల రెండవ కుమారుడు మహేష్ (4) తల్లిదండ్రులతో కలిసి మంగళవారం రాత్రి ఇంట్లో నిద్రించాడు. అర్ధరాత్రి సమయంలో ఓ నాగుపాము ఇంట్లోకి ప్రవేశించి మహేష్‌ను కాటేసింది. విషయం గుర్తించిన తల్లిదండ్రులు ఆ బాలుడిని శ్రీకాళహస్తిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో తిరుపతికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే చిన్నారి మృతి చెందాడు. కాగా, బాలుడి మృతికి కారణమైన సుమారు 7 అడుగుల నాగుపామును గ్రామస్థులు ఇంట్లో వెతికి పట్టుకుని, చంపేశారు.

ఆహార కల్తీపై 57 కేసులు



శ్రీనివాసరావు

పుంగనూరు: జిల్లాలో వివిధ రకాల ఆహార పదార్థాల కల్తీ విషయాలపై 57 కేసులు నమోదు చేసినట్టు జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన పుంగనూరులో మాట్లాడుతూ జిల్లాలో సిబ్బంది కొరత కారణంగా ఆహార పదార్థాల తనిఖీ నిర్వహించడం ఇబ్బందిగా ఉందన్నారు. మరో 15 ప్రాంతాల్లో దాడులు నిర్వహించి, పదార్థాల శాంపిల్స్‌ను హైదరాబాద్ ల్యాబ్‌కు పంపడంతో కేసులు నమోదుకు ఉన్నతాధికారుల అనుమతికి ప్రతిపాదనలు పంపామన్నారు. ఆహార కల్తీపై ప్రజలు 7659045567 నెంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చన్నారు.

మునెయ్య సేవలు ఆదర్శనీయం


మునెయ్యను సన్మానిస్తున్న గ్రామస్థులు

యాదమరి: తులసి మునెయ్య సేవలు మరువలేనివని పలువురు కొనియాడారు. మండలంలోని ఓటేరుపల్లె ఎంపీపీ పాఠశాలలో హెచ్ఎంగా పనిచేస్తూ ఇటీవల మునెయ్య బదిలీపై వేపనపల్లె వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన్ను బుధవారం స్థానికులు సన్మానించారు. పలువురు మాట్లాడుతూ విద్యార్థులను హెచ్ఎం సొంతబిడ్డలుగా చూసుకునే వారని కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్ సురేంద్రరెడ్డి, ప్రముఖులు కల్పన, రాజేష్ పాల్గొన్నారు.

కాణిపాకంలో ప్రత్యేక పూజలు




ఉత్సవమూర్తులకు పూజలు - వినాయకుడి నఖ చిత్రం - విద్యార్థిని నాట్య ప్రదర్శన



రథోత్సవ ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు - వరసిద్ధుడి దర్శనం కోసం వచ్చిన దేవీపట్నం భక్తులు

ఐరాల(కాణిపాకం): కాణిపాక వరసిద్ధుడి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. స్వామి దర్శనార్థం పలుప్రాంతాల నుంచి అధికసంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. ఎక్కడా ఇబ్బందులు కలగకుండా ఆలయాధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

నేటి సాంస్కృతిక కార్యక్రమాలు

ఆలయంలో వద్ద నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా గురువారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఎస్ఆర్పురానికి చెందిన ఆనందనాయుడు ధార్మికోపన్యాసం, 12 నుంచి 2 గంటల వరకు మంగళానికి చెందిన చంద్రశేఖర్ భాగవతార్ హరికథ, 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సంతపేటకు చెందిన సాయితేజ, హారతి భక్తిగీతాలు, 4 నుంచి 6 గంటల వరకు శ్రీకాళహస్తికి చెందిన జగదీష్కుమార్, 6 నుంచి రాత్రి 8 గంటల వరకు హైదరాబాద్కు చెందిన క్రాంతి భరతనాట్య ప్రదర్శన, 8 నుంచి 11 గంటల వరకు కేవీబీపురానికి చెందిన అంజూరు హరిప్రసాద్ బృందం, రాత్రి 11 నుంచి 2 గంటల వరకు పళ్లంకు చెందిన రమణారావు బృందం పౌరాణిక నాటక ప్రదర్శన జరిగింది.

రథోత్సవానికి ఏర్పాట్లు

కాణిపాకంలో శుక్రవారం జరిగే వరసిద్ధుడి రథోత్సవానికి ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. బుధవారం రథం వెళ్తే మార్గాన్ని పరిశీలించి, ఏవైనా సమస్యలు తలెత్తుతాయా అని పరిశీలించారు. పలు దుకాణాలు అడ్డుగా ఉండడంతో తొలగించాలని ఈవో సూచించారు. ద్విచక్రవాహనాలు, కార్లను ఆలయ పరిసరాల్లో ఉంచరాదని తెలిపారు. ఇందుకు భక్తులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఏఈవో కేవవరావు, సర్పంచ్ మధుసూదన్రావు, కార్యదర్శి కుసుమకుమారి తదితరులు పాల్గొన్నారు.

వరసిద్ధి వినాయకస్వామిని బుధవారం దివ్యదర్శనం భక్తులు దర్శించుకున్నారు. తూర్పు గోదావరి జిల్లా దేవిపట్నం, చిత్తూరు జిల్లా వడమాలపేటకు చెందిన భక్తులు పథకం కింద కాణిపాకం వచ్చారు. ఆలయ ఈవో పూర్ణ చంద్రరావు ఆహ్వానించి భక్తులకు స్వామి దర్శన ఏర్పాట్లను చేశారు. ఆలయ సంప్రదాయం మేరకు అర్చకులు వారికి తీర్థప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో ఆలయ ఏసీ వెంకటేష్, ఏఈవో కేశవరావు, ఇన్స్పెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్ వేయించండి: సురేంద్ర


ఎంఆర్ వ్యాక్సినేషన్ పై ఆరా తీస్తున్న డాక్టర్ సురేంద్ర

ఐరాల: ప్రతి చిన్నారికి ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని డాక్టర్ సురేంద్ర అన్నారు. బుధవారం ఆయన మండలంలోని చుక్కావారిపల్లె, ఎస్టీకాలనీ, బీరప్పచెరువు, గోవిందరెడ్డిపల్లె, ఐరాల ఎంపీయూపీ పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఎంఆర్ వ్యాక్సిన్ వేశారా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్ లీల, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

184-గొల్లపల్లెలో సివిల్రైట్స్ డే



యాదమరి: మండలంలోని 184-గొల్లపల్లె దళితవాడలో బుధవారం సివిల్రైట్స్ డే జరిగింది. ఈ సందర్భంగా ప్రతినెలా విలేజ్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించడంలో భాగంగా ప్రత్యేక సదస్సు నిర్వహించినట్లు తహసీల్దార్ రెడ్డెప్ప చెప్పారు. అనంతరం స్మశానానికి దారి కల్పించాలనీ, ఓవర్హెడ్ ట్యాంక్ మరమ్మతులు, సిమెంట్ రోడ్డు, మరుగుదొడ్ల మంజూరు తదితర సమస్యలపై ప్రజలు అర్జీలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో పారిజాతం, ఆర్ఐ ప్రవీణ్, హెచ్డబ్ల్యూవో జయసుధ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీపీ



తవణంపల్లె: మండలంలో అర్హులైన రైతులు ఉపాధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ సరళ కుమారి తెలిపారు. 2016-17 ఆర్థిక సంవత్సరంలో మండలంలో జరిగిన ఉపాధి పనులపై బుధవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద సామాజిక తనిఖీ సభ జరిగింది. ఈ సందర్భంగా రూ.16 వేలు దుర్వినియోగం జరిగినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ మేరకు సంబంధిత సిబ్బంది నుంచి రికవరీకి ఆదేశించినట్లు ఏపీడీ గురుమూర్తిరావు తెలిపారు. దీంతోపాటు 26 మంది అనర్హులు సామాజిక భద్రతా పించన్లు పొందుతున్నట్లు తనిఖీ బృందం గుర్తించింది. ఈ విషయమై విచారణ జరపాలని ఏపీడీ ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవికుమార్, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

మౌలిక సౌకర్యాల నడుమ బోధన

గంగాధరనెల్లూరు: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మౌలిక సౌకర్యాల నడుమ విద్యాబోధన చేయాలని డీవైఈవో విజయేందర్రావు కోరారు. బుధవారం మండలంలోని వేల్కూరు ప్రాథమిక పాఠశాలల, గంగాధరనెల్లూరు హైస్కూల్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీవైఈవో మాట్లాడుతూ విద్యార్థులకు తాగునీరు, మరుగుదొడ్ల వసతి కల్పించాలని సూచించారు. తరగతి గదుల్లో ఫ్యాన్లు, లైట్లు తప్పనిసరి అన్నారు. సౌకర్యాల కల్పనపై ప్రధానోపాధ్యాయులు దృష్టి సారించాలని కోరారు. టెన్త్ విద్యార్థులకు నూతన ఒరవడితో బోధన సాగించాలన్నారు. కార్యక్రమంలో ఇన్చార్జి ఎంఈవో రాజేంద్ర ప్రసాద్, హెచ్ఎం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

స్థల ఆక్రమణ తగదు

రెవిన్యూ కార్యాలయం వద్ద ధర్నా


ధర్నా చేస్తున్న మణియానంపల్లె గ్రామస్థులు

పెనుమూరు: తమ స్థలాన్ని ఆక్రమించి మరో వ్యక్తి ఇళ్లు నిర్మిస్తున్నాడనీ, దీనిపై చర్యలు తీసుకోవాలంటూ మండలానికి చెందిన పలువురు ధర్నాకు దిగారు. ఈ విషయమై బుధవారం మండలంలోని మణియానంపల్లెకు చెందిన జితేంద్రబాబు తన కుటుంబసభ్యులు, బంధువులతో కలసి ఆందోళనకు దిగాడు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. మండలంలోని పులికల్లు రెవిన్యూ లెక్కదాఖలాలోని మణియానంపల్లె స.నెం.1006/5లో నారాయణస్వామి నాయుడు భార్య గంగలమ్మ పేరిట 56 సెంట్ల భూమి ఉందన్నారు. దీనికి సంబంధించి ఆమెకు పట్టా కూడా ఉందని చెప్పారు. అయితే ఈ స్థలంలో గ్రామానికి చెందిన ఓ వ్యక్తి దౌర్జన్యంగా ఇళ్లు నిర్మించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడని వాపోయారు. రెవిన్యూ అధికారులు విచారణ జరిపి ఆ స్థలాన్ని తమకు అప్పగించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్థులు కన్నయ్య నాయుడు, వాసుదేవ తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

చిత్తూరు

రాఘవ	అర్జున్ రెడ్డి
దేవి	వివేగం(త)
గురునాథ	వివేకం
ఎంఎస్ఆర్	జయ జానకి నాయక
విజయలక్ష్మి	నేనేరాజు నేనే మంత్రి
చాణక్య	ఆనందోబ్రహ్మ
వెంకటేశ్వర	వేలై ఇల్లాద పట్టదారి-2(త)
ఆనంద్	ఫిదా

ఉపాధ్యాయులకు ఘన సన్మానం



పాకాల: స్థానిక ఎస్వీఎన్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని జి.అరుళ్సెల్వి, తెలుగు మీడియం పాఠశాల హెచ్ఎం ఎన్.జ్యోతి ఇటీవల బదిలీ అయిన విషయం విదితమే. లకు బుధవారం వీరిని సహ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. పాఠశాల అభివృద్ధికి టీచర్, హెచ్ఎం ఎనలేని సేవలు చేసినట్లు కొనియాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య, శోభారాణి, ఉపాధ్యాయులు బాలసుబ్రహ్మణ్యం నాయుడు, సుభాష్ చంద్రబోస్, వెంకటరత్నమ్మ, వరలక్ష్మి, నజీమా, మహేశ్వరి, చాముండేశ్వరి, సర్వేశ్వరరావు, ఎస్ఎంసీ చైర్పర్సన్ లత, వలంటీర్లు విజయ సాయిలక్ష్మి, రాధిక, ఆయేషా పాల్గొన్నారు.


కాణిపాకంలో పెసలు పంపిణీ చేస్తున్న గిరిధర్బాబు



ఎమ్మెల్సీ దొరబాబుకు సన్మానం

తిరుపతి నగరం: ఎమ్మెల్సీ దొరబాబును బుధవారం ఎమ్మెల్యే సుగుణ, తుడా ఛైర్మన్ నరసింహ యాదవ్ తదితరులు ఘనంగా సన్మానించారు. బుధవారం తిరుపతిలోని తుడా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు పులివర్తి నాని, టీడీపీ నాయకులు ధనంజయలు నాయుడు, తుమ్మల గుణశేఖర నాయుడు, పుష్పావతి, తదితరులు పాల్గొన్నారు.

గోతిలో పడితే అంతే..!

చిత్తూరు క్రైం: నగర రాఘవ థియేటర్ వద్ద ఉన్న ఓ మ్యాన్‌హోల్ ప్రమాదకరంగా మారింది. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం కావడంతో ఎప్పుడే ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల ఇక్కడున్న మురుగు కాలువకు మరమ్మతులు చేసి వదిలేశారు. ఇందులో భాగంగా మ్యాన్‌హోల్ తవ్వి వదిలేయడంతో సమస్య వస్తోంది. 8 అడుగులకు లోతున్న గుంతకావడంతో వాహనదారులు భయాందోళన చెందుతున్నారు. మిట్టూరు, ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా వచ్చే వాహనాలతో ఈ ప్రాంతం రద్దీగా ఉంటోంది. సినిమా థియేటర్ కూడా పక్కనే ఉండడంతో నిత్యం జన సంచారమూ అధికమే. పలు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ఇదే మార్గంలో వస్తుంటారు. వర్షాలొస్తే ఇక్క మోకాళ్లలోతు నీరు ప్రవహిస్తుంది. ప్రమాదవశాత్తు వాహనదారులు, విద్యార్థులు పడితే ప్రాణాలకే ప్రమాదం. ఏవైనా ప్రమాదాలు జరగక ముందే నగపాలక సంస్థ అధికారులు స్పందించి మ్యాన్‌హోల్‌పై పైకప్పు ఏర్పాటు చేయాలి.


రాఘవ థియేటర్ వద్ద ప్రమాదకరంగా

అధ్వాన డ్రైనేజీలు.. కంపు కొడుతున్న వీధులు

చిత్తూరు క్రైం: నగరంలోని ప్రధాన డ్రైనేజీలు వ్యర్థాలతో పూడిపోయాయి. దీంతో చిన్నపాటి వర్షానికే పొంగి పొర్లుతున్నాయి. సమీప ఇళ్ళలోకి మురుగునీరు రావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నగరంలోని ఎమ్మెస్ఆర్, ఆర్టీసీ వన్‌డిపో, వెంగళరావు కాలనీ, ఎన్టీఆర్ బస్టాండ్ తదితర ప్రాంతాల్లోని మురుగు కాలువల దుస్థితి ఇది. నెలలుగా శుభ్రం చేయక పోవడంతో వీటిలో వ్యర్థాలు పేరుకు పోయాయి. ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్లు అడ్డుగా ఉండడడంతో చిరుజల్లులు పడితే నిండి రోడ్లపై ప్రవహిస్తున్నాయి. పక్కనున్న దుకాణాలు, ఇళ్లలోకి మురుగునీరు వెళ్లడంతో భరించ లేని దుర్గంధం వ్యాపిస్తోంది. మరోవైపు వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. ముఖ్యంగా పాదచారులు నడవాలంటే పాట్లు పడుతున్నారు. పెద్ద డ్రైనేజీలు కావడంతో నిండినపుడు ప్రమాదవశాత్తు ఎవరైనా పడితే ప్రాణాలు పోవాల్సిందే. ఇకనైనా నగరపాలక సంస్థ అధికారులు స్పందించి మురుగు కాలువల్లో పూడిక తీసి, ప్రజల ఇబ్బందులను తొలగించాలి.



ఎంఎస్ఆర్ సర్కిల్, ఎన్టీఆర్ బస్టాండ్ ప్రాంతంలో అధ్వానంగా ఉన్న డ్రైనేజీలు

ఐబీ ఆధ్వర్యంలో వంద స్టాండప్ యూనిట్లు

చిత్తూరు కలెక్టరేట్: ఇండియన్ బ్యాంకు ఆధ్వర్యంలో జిల్లాకు వంద స్టాండ్-అప్ యూనిట్లు మంజూరు చేస్తున్నట్లు ఆ బ్యాంకు జోనల్ మేనేజర్ లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ మేరకు ఎస్సీ, ఎస్టీ, ఓసీ, బీసీ, మైనార్టీలకు రూ.10 లక్షల నుంచి రూ.కోటి వరకు రుణాలను అందజేస్తామని చెప్పారు. రేటింగ్ ఆధారంగా రుణాలపై వడ్డీ వసూలు చేస్తామని తెలిపారు. సింగిల్ పాయింట్ రిజిస్ట్రేషన్ స్కీం కింద ఎస్సీ, ఎస్టీ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి


భోజనం తింటున్న ఎంఈవో సెల్వరాజ్

చిత్తూరు కల్చరల్: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందజేయాలని ఎంఈవో సెల్వరాజ్ సూచించారు. మంగళవారం ఆయన నగర బాలాజీ కాలనీలోని ఎంసీపీఎస్ పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని పేర్కొన్నారు. సమయపాలన పాటించాలనీ, భోజన నాణ్యతలో రాజీపడొద్దని పేర్కొన్నారు.

ఆత్మహత్యలే శరణ్యమా......!

కొనసాగుతున్న కాంట్రాక్టు కార్మికుల నిరసన


కాంట్రాక్టు కార్మికుల వినూత్న నిరసన

చిత్తూరు టౌన్: వేతన బకాయిలివ్వకంటే ఆత్మహత్యలే శరణ్యమని కాంట్రాక్టు కార్మికులు పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ఐదునెలలుగా జీతాలు అందని విషయం విదితమే. అధికారుల తీరును నిరసిస్తూ కొద్దిరోజులుగా చేపట్టిన నిరసన కార్యక్రమం బుధవారం కూడా కొనసాగింది. ఈ సందర్భంగా కార్మికులు మోకాళ్లపై నిలుచుకుని వినూత్నంగా నిరసన తెలిపారు. ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు నాగరాజన్ మాట్లాడుతూ... సకాలంలో జీతాలందకుంటే కార్మిక కుటుంబాలు ఎలా బతుకుతాయని ప్రశ్నించారు. ఇప్పటికే పలువురు చేసిన అప్పులు తీర్చేందుకు ఇంట్లో వస్తువులు తాకట్టు పెట్టారని వాపోయారు. పిల్లలకు స్కూల్ ఫీజులు కట్టలేక ఆందోళన చెందుతున్నారని చెప్పారు. ఈ విషయమై పత్రికల్లో వార్తలొస్తున్నా అధికారుల నిర్లక్ష్యం తగదని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు సీకే జయచంద్ర, డి.చంద్ర, వీసీ గోపీనాథ్, బాలాజీరావు, రాజారాం, శంకర్, మూర్తి, విక్టోరియా, వరలక్ష్మి, సుందరరాజన్, బాలాజీ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి: డీఎస్పీ

చిత్తూరు టౌన్: నగరపాలక సంస్థ పరిధిలోని ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను తప్పక పాటించాలని డీఎస్పీ కేశప్ప హెచ్చరించారు. బుధవారం వన్ టౌన్ స్టేషన్ లో ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల నగర పరిధిలో రోడ్డు ప్రమాదాలు పెరిగాయని చెప్పారు. ఇందులో ఆటోల్లో డ్రైవర్ పక్కన కూర్చున్న స్కూలు పిల్లలు, ఇతరులు మృతిచెందడం, తీవ్రగాయాలకు గురి అవడం జరిగిందన్నారు. దీంతో డ్రైవర్ పక్కన కూర్చోనకుండా ఇనుప కమ్మీలను ఏర్పాటు చేయిస్తున్న విషయం గుర్తుచేశారు. తనిఖీల సమయంలో ప్రయాణికులు లేదా స్కూలు పిల్లలు ముందు కూర్చున్నట్లు గుర్తిస్తే ఆటోలను సీజ్ చేస్తామని చెప్పారు. సంబంధిత యజమాని, డ్రైవర్లపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలను నియంత్రించడంలో భాగంగా ఎస్పీ ఆదేశాల మేరకు కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇందుకు ఆటోల యజమానులు, డ్రైవర్లు పోలీసులకు సహకరించాలని కోరారు. నగరంలో వన్‌వే అమలవుతోందనీ, దీనిని ఎవరూ ఉల్లంఘించరాదని సూచించారు. ఎక్కడపడితే అక్కడ రోడ్డుపై వాహనాలు నిలిపితే ఇబ్బందులు తప్పవని చెప్పారు. కార్యక్రమంలో సీఐ వేణుగోపాల్, ఎస్ఐలు మనోహర్, నాగభూషణం, కానిస్టేబుళ్లు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

అదృశ్యమైన మహిళ గుర్తింపు

చిత్తూరు టౌన్: రెండునెలల కిందట అదృశ్యమైన ఓ మహిళను ఎట్టకేలకు టూటౌన్ పోలీసులు గుర్తించారు. బుధవారం ఆమెను కుటుంబ సభ్యులకు అప్పగించారు. టూటౌన్ సీఐ వెంకటప్ప వివరాల మేరకు... నగరంలోని సంతపేట ఇంద్రానగర్‌కు చెందిన కుమార్ భార్య భారతి(25) మానసిక అనారోగ్యంతో బాధపడుతోంది. రెండునెలల కిందట కుమార్ మేస్త్రీ పనులు చేసేందుకు సమీప గ్రామానికి వెళ్లాడు. అదే రోజు భారతి ఇంటి నుంచి బస్టాండు వైపు వెళ్లి అదృశ్యమైంది. సాయంత్రం ఇంటికి వచ్చిన ఆయన భార్య కన్పించక పోవడంతో సమీప ప్రాంతాల్లో గాలించిన ప్రయోజనం లేకపోయింది. దీంతో భార్య ఆచూకీ కోసం కుమార్ టూటౌన్ పోలీసులను ఆశ్రయించారు. సీఐ వెంకటప్ప కేసు నమోదు చేసి ఆమె ఫోటోను నగరంతోపాటు, తమిళనాడు, కర్నాటక రాష్ట్రంలోని పోలీసులకు పంపారు. ఈ నేపథ్యంలో తమిళనాడు రాష్ట్రం మేల్‌మరువత్తూరు ఓంశక్తి ఆలయం వద్ద భారతి ఉన్నట్లు అక్కడి పోలీసులు గుర్తించారు. బుధవారం టూటౌన్ పోలీసులు భారతిని నగరానికి తీసుకు వచ్చి ఆమె భర్త కుమార్‌కు అప్పగించారు.

గంగినేని పార్కులో పిచ్చిమొక్కల తొలగింపు



చిత్తూరు రూరల్: గంగినేని పార్కులో పిచ్చి మొక్కలను తొలగించే పనులు బుధవారం ప్రారంభమయ్యాయి. స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా నగరపాలక సంస్థ పారిశుధ్య కార్మికులు పార్కులో పరిశుభ్రత పనులు చేపట్టారు. కాగా, ప్రతినెలా ఒక్కో ప్రాంతం ఎంపిక చేసుకుని అధికారులు పారిశుధ్య పనులు చేపడుతున్న విషయం విదితమే. ప్రస్తుతం నగరంలోని పార్కులను శుభ్రం చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

ఇలాగైతే రోగాలే..!

చిత్తూరు రూరల్: నగరంలోని పలు పరిశ్రమల యజమానులు వ్యర్థాలను ఇష్టారాజ్యంగా బయటికి వదులుతున్నారు. నగర పరిధిలోని రెడ్డిగుంట ప్రాంతంలోని మ్యాంగో జ్యూస్ ఫ్యాక్టరీలు ఇదే బాటన పట్టాయి. వ్యర్థపు నీటిని ఫిల్టర్ చేసి వదలాల్సినా ఎవరూ పట్టించుకోవడం లేదు. సాయంత్రం సమయంలో ట్యాంకర్లలో నింపి జాతీయ రహదారి పక్కన పడేస్తున్నారు. రసాయనాలు కలిపిన వ్యర్థాలు కావడంతో ఆ ప్రాంతమంతా దుర్గంధం వ్యాపిస్తోంది. స్థానికులు ఇబ్బంది పడుతున్నా చర్యలు విషయంలో అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.


గోపాలపురం రోడ్డు పక్కనే ఇలా..

టీడీపీలో పలువురి చేరిక

చిత్తూరు అర్బన్: కేవీపల్లె మండలం మహల్ క్రాస్, ఎగువరాజపల్లె, హిస్సాపల్లె, పిల్లవంకకు చెందిన 23 మంది జైసమైక్యాంధ్ర పార్టీ కార్యకర్తలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం జిల్లా టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్సీ దొరబాబు, జిల్లా టీడీపీ అధ్యక్షుడు పులివర్తి నాని, సమన్వయ కార్యదర్శి సురేంద్రకుమార్ సమక్షంలో పచ్చకండువా వేసుకున్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు చేస్తున్న కృషిని గుర్తించి టీడీపీలో చేరినట్లు వారు వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీపీ కుసుమ, నాయకులు శ్రీనివాసులు, త్రివిక్రమ్ రెడ్డి, ఎం.భాస్కర్‌రెడ్డి, ఈశ్వరయ్య, రామమూర్తి, రమణ, శంకర, నాగయ్య, కృష్ణయ్య, అన్నయ్య, తిరుమలేశు తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఆమెకు విముక్తి

- సౌదీ చెర నుంచి బయటపడిన చిత్తూరు మహిళ
- జీవితకాలం నిషేధం విధించిన యుఏఈ

తిరుపతి (భవానీనగర్): దళారుల దుర్మార్గానికి బలై దుబాయ్ జైలులో బిక్కుబిక్కుమంటున్న చిత్తూరు మహిళకు ఎట్టకేలకు విముక్తి లభించింది. బుధవారం దుబాయ్ నుంచి స్వగ్రామానికి బయలుదేరింది. దుబాయ్‌లో మంచి ఉద్యోగం ఉందని దళారులు ఆమెను గత ఏడాది టూరిస్ట్ వీసాపై పంపారు. దీంతో ఆమెను అక్కడి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చిత్తూరు జిల్లా యువతి దుబాయ్ పోలీస్ చెరలో ఉందని తెలుసుకున్న 'ఆంధ్రజ్యోతి' ఆమె దైన్యాన్ని ఈనెల 19వ తేది 'దళారుల దుర్మార్గం' పేరిట ప్రత్యేక కథనం వెలువరించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో దుబాయ్ ఏపీఎన్ఆర్టీ ప్రతినిధులు, అడ్వకేట్లు, భారతీయ ఎంబసీ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారు. ఎట్టకేలకు ఇండియాకు పంపే ఏర్పాట్లు చేశారు. దీంతో ఆమె స్వదేశం వచ్చేందుకు బుధవారం దుబాయ్‌లో బయలుదేరింది. ఈమె వచ్చేందుకు ముఖ్యంగా తిరుపతికి చెందిన దుబాయ్ ఏపీఎన్ఆర్టీ కో-ఆర్డినేటర్ డాక్టర్ ముక్కు తులసీకుమార్ ఎంతో చొరవ తీసుకున్నారు. అయితే ఆమెపై యుఏఈ ప్రభుత్వం జీవితకాల నిషేధం విధించింది. ఇక ఎప్పుడూ యుఏఈ దేశాలకు ఆమెకు అనుమతిలేకుండా చేసింది. దళారుల దగాకు ఇలాంటి మహిళలెందరో బలైపోతున్నారు.

వీరిని సంప్రదించండి

గల్ఫ్ దేశాల్లో చట్టాలు కఠినంగా ఉంటాయి. నిరుద్యోగులు గల్ఫ్‌కు వెళ్లేముందు తప్పనిసరిగా ఆయా పోలీస్‌స్టేషన్‌లో నమోదు చేసుకోవాలి. ట్రావెల్స్ ద్వారా వెళ్లే కార్మికులు విధిగా ట్రావెల్స్ వివరాలను పోలీసులకు ఇవ్వాలి. దుబాయ్‌లో విజిటింగ్ వీసా మీద వెళ్లి ఉద్యోగం చేయడం నేరం. మహిళలు ముఖ్యంగా ఇంటిపని కోసం వెళ్లడం మానుకోవాలి. ఉపాధికోసం గల్ఫ్‌కు వెళ్లాలనుకునేవారు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏపీఎన్ఆర్టీ కో-ఆర్డినేటర్లను సంప్రదిస్తే తగిన సలహాలు అందిస్తారు.

- అడుసుమల్లి ఉదయ ప్రకాష్ నాయుడు (కువైట్)- 0096555524888
- రాధాకృష్ణమూర్తి రవి (సౌదీ అరేబియా)- 00966506869279
- డాక్టర్ ముక్కు తులసీకుమార్ (యూఏఈ)- 00971552386541

వేరుశనగపై ఎర్రగొంగళి దాడి !

- పీలేరు మండలంలో వంద హెక్టార్ల పంట నష్టం
- లబోదిబోమంటున్న రైతులు

పీలేరు: ఈ ఏడాది కాస్త ఆలస్యమైనా అదునులో పదునుల కొద్దీ వర్షాలు కురవడంతో రైతులకు ఖరీఫ్ వేరుశనగపై ఆశలు చిగురించాయి. నెల క్రితం వేసవిని తలపించిన ఎండల ధాటికి ఎండుముఖం పట్టిన పంటకు ఇటీవల కురిసిన వర్షాలు జీవం పోశాయి. దీంతో వేరుశనగ మొక్కలు కూడా ఏపుగా పెరిగి చేలు పచ్చదనాన్ని సంతరించుకున్నాయి. ఈ ఏడాది శనగ పంట తమ ఆశలను పండించనుందని రైతులు ఊరట చెందుతున్నారు. కాగా ఇదే సమయంలో పలు గ్రామాల్లో వేరుశనగ పంటపై ఎర్రగొంగళి పురుగు స్వైరవిహారం చేసి పంటను పూర్తిగా దెబ్బతీశాయి. గొంగళి పురుగు దెబ్బకు పీలేరు మండలంలోని దొడ్డిపల్లె, అగ్రహారం, వేపులబైలు గ్రామాల్లోని దాదాపు వంద హెక్టార్లలో మొక్కలన్నీ ఒక్క ఆకు లేకుండా నాశనయ్యాయి. ఏళ్ల తరువాత వేరుశనగ పంట చేతికి అందుతుందన్న ఆశలు పెట్టుకున్న తరుణంలో గొంగళి దాడికి దెబ్బతినడంతో రైతులు లబోదిబోమంటున్నారు. పీలేరు మండలం దొడ్డిపల్లె పంచాయతీ బలిజపల్లెలో దాదాపు 20హెక్టార్ల విస్తీర్ణంలో వేరుశనగ పంట గొంగళి పురుగుల తాకిడికి గురైంది. మొక్క అడుగు ఎత్తున ఏపుగా పెరిగి పంట బాగా వస్తుందని రైతులు ఎన్నో ఆశలు పెట్టుకున్న తరుణంలో గొంగళి పురుగులు దాడి చేయడంతో దిగాలు చెందుతున్నారు. ఎకరాకు రూ. 10వేల నుంచి రూ. 15వేల వరకు ఖర్చు పెట్టి సాగు చేసిన పంట కళ్ల ముందే ఎర్రగొంగళి దెబ్బకు నాశనం కావడం రైతులను తీవ్రంగా కలచివేస్తున్నది. గొంగళి పురుగుల దాడిపై వ్యవసాయశాఖ అధికారులకు పలుమార్లు విన్నవించుకున్నా కనీసం చేలు చూసేందుకు కూడా రాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే దొడ్డిపల్లె, అగ్రహారం, వేపులబైలు గ్రామాల్లో వంద హెక్టార్ల విస్తీర్ణంలో వేరుశనగ పంట గొంగళి పురుగుల బారిన పడి నాశనమైందని రైతులు తెలిపారు. జిల్లాలో ఈ ఏడాది ఎర్రగొంగళి బెడద పీలేరు మండలంలోనే తొలిసారిగా కనపడింది. అధికార యంత్రాంగం ఇప్పటి నుంచే రక్షణ చర్యల గురించి రైతుల్ని అప్రమత్తం చేసేందుకు చర్యలు చేపడితే ఎక్కువ విస్తీర్ణంలో పంట దెబ్బతినకుండా కాపాడుకునేందుకు వీలుంటుందని అంటున్నారు.



పీలేరు మండలం దొడ్డిపల్లె పంచాయతీ బలిజపల్లెలో గొంగళి పురుగుల దాడితో దెబ్బతిన్న వేరుశనగ పంట

వేరుశనగ ఆశలపై గొంగళి నీళ్లుచల్లింది



వర్షాలు కురిసి పంట జీవం పోసుకున్న సమయంలో ఎర్రగొంగళి పురుగులు దాడి చేసి మా ఆశలపై నీళ్ల చల్లాయి. నాలుగు ఎకరాలలో వేరుశనగ పంట సాగు చేశా. ఇందుకు రూ. 40వేల వరకు ఖర్చు పెట్టాను. ఈ సారైనా పంట పండుతుందని ఎంతో ఆశపడ్డా. అయితే గొంగళి పురుగులు మొత్తం పంటను తినేశాయి.

- రైతు వెంకట్రామయ్య , బలిజపల్లె

అధికారులు పట్టించుకోలేదు



గ్రామంలోని పలువురి చేలలో ఎర్రగొంగళి పురుగులు పడి పంటను పూర్తిగా దెబ్బతీశాయి. చెట్టులో ఒక్క ఆకు కూడా మిగల్చకుండా ఎకరాల పంటను పురుగులు తినేశాయి. మూడన్నర ఎకరాలలో నేను సాగు చేసిన పంట గొంగళి పురుగుల బారిన నాశనమైంది. అయితే వ్యవసాయశాఖాధికారులు ఏ ఒక్కరూ మా బాధలు , కష్టాలు పట్టించుకోలేదు.

- రాధ , మహిళా రైతు

గాజులమండ్యం పెరుమాళ్ ఆలయాభివృద్ధికి టీటీడీ నిధులు

చిత్తూరు, ఆంధ్రజ్యోతి: రేణిగుంట మండలం గాజులమండ్యంలో వెలసిన శ్రీమలయన్న పెరుమాళ్‌స్వామి ఆలయాభివృద్ధికి టీటీడీ నిధు లను వినియోగించేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. పెరుమాళ్ స్వామి ఆలయ రాజగోపురం, లోపల ఫ్లోరింగ్, ప్రహరీ నిర్మాణానికి రూ.46.35 లక్షల నిధులు మంజూరు చేయాలంటూ ఇటీవల స్థానికు లు టీటీడీకి విన్నవించారు. ఈ విషయమై సానుకూలంగా స్పందిస్తూ ఈ ఏడాది ఏప్రిల్ 25న జరిగిన పాలకమండలి సమావేశంలో బోర్డు తీర్మానం చేసింది. అనంతరం అనుమతి కోరుతూ టీటీడీ ఈవో ప్రభుత్వానికి లేఖ రాశారు. ఈ నేపథ్యంలో స్థానికుల వాటి కింద పది లేదా 25 శాతం నిధులను సమీకరించి, మిగిలిన నిధులను టీటీడీ భరించాలంటూ మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

12,500 హెక్టార్లలో ఆయిల్‌పామ్ సాగుకు చర్యలు

- నాలుగు తూర్పు మండలాల ఎంపిక
- గోద్రెజ్ ఆగ్రోవెట్‌కు బాధ్యతలు

చిత్తూరు సిటీ: జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు, ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 2016-17 సంవత్సరానికిగాను నేషనల్ మిషన్ ఆన్ ఆయిల్‌సీడ్స్ అండ్ ఆయిల్‌పామ్(ఎన్ఎంఓఓపీ)లో భాగంగా మినీమిషన్-2 కింద 12,500 హెక్టార్లలో సాగుకు రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు తూర్పు మండలాలైన శ్రీకాళహస్తి, నగరి, విజయపురం, కేవీబీపురాన్ని ఎంపిక చేసింది. దీనికి సంబంధించి ఈ ఏడాది ఏప్రిల్ 31న పలు కంపెనీల నుంచి దరఖాస్తులను కూడా ఆహ్వానించింది.

దీంతో గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ కంపెనీ మాత్రమే ముందుకు వచ్చింది. దీనిని పరిశీలించిన ప్రభుత్వం ఆయిల్‌పామ్ మొక్కల పెంపకం బాధ్యతను ఆ కంపెనీకి అప్పగిస్తూ మంగళవారం జీవో నెం.70ని జారీ చేసింది.

నివేదిక మేరకే మండలాల ఎంపిక..

ఆయిల్‌పామ్ సాగుకు సంబంధించి ఈ ఏడాది ఏప్రిల్‌లో తూర్పు గోదావరి జిల్లా పెదవేగికి చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్‌పామ్ రీసెర్చ్(ఐఐఓపీఆర్) టెక్నికల్ టీం జిల్లాలో పర్యటించింది. ఈ మేరకు జిల్లాశ్రీకాళహస్తి, నగరి, విజయపురం, కేవీబీపురం మండలాలు తోటల సాగుకు అనుకూలంగా ఉన్నట్లు అదేనెల 13న ఈ బృందం ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. మైక్రో ఇరిగేషన్ ద్వారానే తోటల పెంపకం చేపట్టాలనీ, భూగర్భజలాలు సమృద్ధిగా ఉండే ప్రాంతాలను ఎంపిక చేయాలనీ, నీటి ఎద్దడి లేని ప్రాంతాల్లో సాగు చేపట్టాల్సి ఉందని సాంకేతిక నిపుణులు సూచించారు. ఇందుకు అనుగుణంగా నాలుగు తూర్పు మండలాలు ఉన్నట్లు పేర్కొంది. దీంతో ఆయా మండలాల్లో ఆయిల్‌పామ్ సాగుకు ప్రభుత్వం ఎక్స్‌ట్రార్డినరీ గెజిట్ పబ్లికేషన్ విడుదల చేసింది.



15న లాటరీ ద్వారా దామినేడులో ఇళ్ల కేటాయింపు

తిరుపతి నగరం: ఇంటిగ్రేటెడ్ హౌసింగ్ స్లమ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఐహెచ్ఎస్‌డీపీ) కింద దామినేడులో చేపట్టిన ప్రభుత్వ గృహ సముదాయ నిర్మాణ పనులు ఓ కొలిక్కి వస్తున్నాయి. దామినేడు గృహాల్లో ఇటీవలే 528 గృహాలను లాటరీ విధానంలో ఎంపిక చేసి, లబ్ధిదారుల పేరిట యంత్రాంగం రిజిస్ట్రేషన్లు చేయగా... తాజాగా మరో విడత 1,176 గృహాలను సెప్టెంబర్ 15వ తేదిన లాటరీ విధానంలో లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు రంగం సిద్ధమైంది. ఈ క్రమంలో తిరుపతి నగరపాలక సంస్థ ప్రాంగణంలో బుధవారం లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమం జరిగింది. నగరపాలక సంస్థ ఉప కమిషనర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వచ్చేనెల 4వ తేదీ నుంచి 12 తేదీ లోపు లబ్ధిదారులు తమ వాటా సొమ్ము చెల్లించాలని తెలిపారు.

నగదు చెల్లించేందుకు వీలుగా నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ఉన్న నెహ్రూ లలిత కళా ప్రాంగణంలో ఏడు కౌంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో వచ్చేనెల 15వ తేదిన లాటరీ విధానంలో లబ్ధిదారులకు గృహాలను కేటాయిస్తామని వెల్లడించారు.

రూ.20 కోట్లతో గండ్రాజుపల్లెలో విషా గార్మెంట్స్ ఏర్పాటు

(ఆంధ్రజ్యోతి - చిత్తూరు)

గంగవరం మండలం గండ్రాజుపల్లె వద్ద ఉన్న ఏపీఐఐసీ పారిశ్రామిక వాడలో రూ.20.10 కోట్లతో మెస్సర్స్ విషా గార్మెంట్స్ నూతన యూనిట్ నెలకొల్పనుంది. బెంగుళూరుకు చెందిన పారిశ్రామికవేత్త సారథ్యంలో ఏర్పాటు కానున్న యూనిట్ ద్వారా రెండు దశల్లో 2 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. కాగా, ఈ సంస్థకు పలు రాయితీలను ప్రకటిస్తూ బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కర్నాటక సరిహద్దుల్లోని గండ్రాజుపల్లె పారిశ్రామికవాడలో రూ.20.10 కోట్ల పెట్టుబడితో దుస్తుల తయారీ యూనిట్ ఏర్పాటు చేస్తామంటూ ఈ ఏడాది మేలో విషా గార్మెంట్స్ ముందుకొచ్చింది. ఇందుకు అవసరమైన భూమిని, రాయితీలను కేటాయిస్తే ఇందుకు సిద్ధమని పేర్కొంది. దీంతో ఆ సంస్థకు అనుకూలంగా రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక కమిటీ, బోర్డు సిఫారసు మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గండ్రాజుపల్లె పారిశ్రామిక వాడలో ఎకరా ధర రూ.17 లక్షలున్నా, 50 శాతం రాయితీతో భూమిని కేటాయించాలని ఏపీఐఐసీని ఆదేశించింది. 2 వేల మంది జిల్లావాసులకు ఉపాధి లభిస్తుందన్న కారణంతో, ఇందుకు అవసరమైన శిక్షణ కోసం వర్కర్‌కు రూ.10 వేల వంతున రూ.2కోట్ల నిధులను చెల్లించేందుకు అంగీకరించింది. 2015-20 పారిశ్రామిక విధానం, టెక్స్‌టైల్స్ అండ్ అప్పారెల్ పాలసీ మేరకు.. ప్రకటించిన అన్ని రాయితీలనూ ఇచ్చేందుకు అనుమతించింది. ఇప్పటికే కుప్పంలో షాహీ గార్మెంట్స్ పెద్దఎత్తున యూనిట్ ఏర్పాటు చేయగా, ప్రస్తుతం పలమనేరు సమీపంలో విషా గార్మెంట్స్ ఏర్పాటు కానుంది. దీంతో పశ్చిమాన దుస్తుల తయారీ పరిశ్రమలు కేంద్రీకృతమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఎంత నిర్లక్ష్యం!

● అంగన్ వాడీలకు కాలపరిమితి ముగిసిన పాలు సరఫరా
● ఐసీడీసీ నిర్లక్ష్యంతో కార్యకర్తల పాట్లు

చిత్తూరు రూరల్ : పేద చిన్నారులు, బాలింతలు, గర్భిణుల ఆరోగ్య సంరక్షణ లక్ష్యంగా ప్రభుత్వం అంగన్ వాడీ కేంద్రాలకు పౌష్టికాహారం సరఫరా చేస్తోంది. ఇందులో భాగంగానే కొంతకాలంగా పాల ప్యాకెట్లనూ అందజేస్తున్నారు. అయితే ఐసీడీఎస్ యంత్రాంగం నిర్లక్ష్యంగా కాలపరిమితి ముగిసిన పాలు సరఫరా కావడంపై చిన్నారుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆరోగ్యవంత సమాజ నిర్మాణం లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అధికారుల తీరుతో విఫలమవుతున్నాయని మండిపడుతున్నారు.

జిల్లా స్త్రీశిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో 21 ప్రాజెక్టుల పరిధిలోని 4768 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. వీటిలో 3640 మెయిన్, 1128 మినీ కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఆయా కేంద్రాల్లో ఆరునెలల వయసున్న చిన్నారులు 26,959 మంది, 6 నెలల నుంచి ఏడాది వయసున్న వారు 31,575 మంది, మూడేళ్ల నుంచి ఆరేళ్ళలోపున్న పిల్లలు 1,02,652 మంది, గర్భిణులు 28,076, బాలింతలు 26,682 మంది ఉన్నారు. కాగా, ఇందులో తక్కువ బరువున్న పిల్లలు, బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారంతోపాటు పాలను ఇస్తున్నారు. ఈ మేరకు గర్భిణులు, బాలింతలకు రోజుకు 200 గ్రాములు, చిన్నారులకు వంద గ్రాముల పాలు అందజేస్తున్నారు. ఈ లెక్కన జిల్లాలో రోజుకు సరాసరి 10,500 లీటర్ల పాలను అంగన్ వాడీ కేంద్రాలకు సరఫరా అవుతున్నాయి.

కాలం చెల్లినా పట్టించుకోరు..

గతంలో మండలాలు, పంచాయతీ పరిధిలో ఉండే పాల కేంద్రాల ద్వారా అంగన్ వాడీ కేంద్రాలకు పాలు సరఫరా అయ్యేవి. అయితే బిల్లుల మంజూరులో అక్రమాలు జరగడంపై ప్రభుత్వం స్పందించింది. దీంతో ఆ బాధ్యతను తొలుత టెట్రా మిల్క్ డెయిరీ అప్పగించినా, ప్రస్తుతం ఏపీ డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కు రాష్ట్రవ్యాప్త కాంట్రాక్టు అప్పగించింది. ఈ సంస్థ ద్వారా జిల్లాలో ఐదారుమంది సబ్ కాంట్రాక్టు తీసుకుని నెలకు సరిపడే పాలప్యాకెట్లను ఒకేమారు సరఫరా చేస్తున్నారు. వీటి తయారీ రోజు నుంచి మూడునెలల కాలపరిమితితో తేదీలను ముద్రించారు. అంగన్ వాడీల్లో ఫ్రిజ్‌లు లేకపోవడంతో కార్యకర్తలు అట్టపెట్టెల్లోనే ఉంచుతున్నారు. కాగా, పంపిణీలో జాప్యంతో కాలంచెల్లిన పాల ప్యాకెట్లు అధికశాతం కేంద్రాలకు సరఫరా అవుతున్నాయి. ఇటీవల చిత్తూరు, గంగాధరనెల్లూరు ప్రాజెక్టు కార్యాలయానికి గతనెల 17వతేదీతో గడువు ముగిసిన పాలప్యాకెట్లు చేరాయి. వీటిని తీసుకున్న చిన్నారుల తల్లిదండ్రులు పాలు కంపు కొడుతూ ఉండడంతో కార్యకర్తలకు ఫిర్యాదు చేశారు. ప్యాకెట్లను పరిశీలించగా కాలం చెల్లినవిగా సరఫరా చేసినట్లు తెలుసుకుని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.



గుడిపాల మండలం బసవాపల్లెలో పాడైన పాలప్యాకెట్లను పడేసిన దృశ్యం

పలు కేంద్రాల్లోనూ ఇదే పరిస్థితి..

గుడిపాల మండలం బసవాపల్లె, కోలావూరు, నంగమంగళం, మండల కేంద్రంలోని అంగన్ వాడీలకు సరఫరా అయిన పాలు చెడిపోయాయి. యాదమరి మండలం తురకవూరు, కాశిరాళ్ళ, చిన్నిరెడ్డిపల్లె, చిత్తూరు నగర, రూరల్ మండలంలోని పలు కేంద్రాలకూ కాలం చెల్లిన పాలు సరఫరా అయ్యాయి. వీటిని తిరిగి ఇస్తే కొత్త ప్యాకెట్లను ఇస్తామని అధికారులు చెబుతున్నా దూరప్రాంతాల నుంచి వచ్చి వెళ్లేందుకు వర్కర్లు ఇబ్బంది పడుతున్నారు. కొన్నిచోట్ల కొత్త పాల ప్యాకెట్ల సొమ్ము స్వాహా చేశారంటూ వర్కర్లపై లబ్ధిదారులు వాగ్వాదానికి దిగుతున్నారు. పాల ప్యాకెట్లు చెడిపోతున్నాయని అంగన్‌వాడీ వర్కర్లు ఫిర్యాదు చేస్తున్నా సీడీపీవోలు, సూపర్‌వైజర్లు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడంలో ఐసీడీఎస్ యంత్రాంగం విఫలమవుతోందన్న విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వ లక్ష్యాలకు గండిపడుతున్నా అధికారులు నిద్రమత్తు వీడడం లేదని చిన్నారుల తల్లిదండ్రులు వాపోతున్నారు.

వరసిద్ధుడి అన్నదాన కార్యక్రమానికి రూ.5 లక్షల విరాళం




విరాళం అందిస్తున్న దాతలు

ఐరాల(కాణిపాకం): కాణిపాకం ఆలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరసిద్ధుడి అన్నదాన కార్యక్రమానికి బుధవారం శేషమాంబ ఫౌండేషన్ ప్రతినిధులు రూ.5 లక్షల విరాళం అందజేశారు. విరాళ దాతలకు ఆలయ మర్యాదలతో స్వామి దర్శనం కల్పించినట్లు ఇన్‌స్పెక్టర్ రమేష్ తెలిపారు. చారు. అనంతరం ఆలయ మూషిక మండపంలో దాతలను వేదపండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామి శేషవస్త్రాలు, తీర్థప్రపాదాలను అందజేశారు. మరో దాత సీహెచ్‌ప్రసాద్ వరసిద్ధుడి అన్నదాన కార్యక్రమానికి రూ.లక్ష విరాళంగా ఇచ్చారు.

భేష్.. బాగా చేశారు!

పాకాల సర్పంచ్ కు కలెక్టర్ అభినందన ● సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్ కేంద్రాన్ని సందర్శించిన ప్రద్యుమ్న





చెత్త తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్, సర్పంచ్‌కు ప్రద్యుమ్న అభినందన

పాకాల: 'చెత్త నుంచి సంపద తయారీ కేంద్ర నిర్వహణ బాగుందనీ, మిగిలిన పంచాయతీలకు పాకాల ఆదర్శంగా ఉండాలంటూ కలెక్టర్ ప్రద్యుమ్న పేర్కొన్నారు. బుధవారం ఆయన మండలకేంద్రంలోని సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్ కేంద్రాన్ని సందర్శించారు. చెత్త సేకరణ, వేరు చేయడం, సేంద్రియ ఎరువు తయారీ తదితర అంశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర నిర్వహణతో పారిశుధ్యం మెరుగుపడి, పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చని సూచించారు. పంచాయతీకి అదనపు ఆదాయం తేవడంపై దృష్టి సారించిన సర్పంచ్ కస్తూరిని అభినందించారు.

ఇదే స్ఫూర్తిని కొనసాగించండి

చెత్త నుంచి సంపద తయారీ కేంద్ర ఆవరణను పచ్చదనంతో నిండిన పార్కులా అభివృద్ధి చేయడంపై కలెక్టర్ ప్రత్యేకంగా సర్పంచ్‌ను అభినందించారు. అనంతరం పాకాల పంచాయతీలో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్(బృందావనం) కార్యక్రమం బాగా చేశారంటూ ఆయన ఓ పేపర్‌లో రాసి సంతకం చేసి ఇచ్చారు. ఇందులో.. కార్యక్రమం అమలులో పాకాల మిగిలిన పంచాయతీలకు ఆదర్శంగా ఉండాలని కోరారు. ఈ విషయమై పంచాయతీ సర్పంచ్, సిబ్బంది, గ్రామ ప్రజలను అభినందిస్తున్నానని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో రవికుమార్ నాయుడు, డీపీవో ప్రభాకరరావు, జడ్పీటీసీ సురేష్ చౌదరి, ఇన్‌చార్జి ఎంపీడీవో నటరాజ, డీఆర్పీ షణ్ముగరాం, ఏపీవో దీప, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సత్యంరెడ్డి, ఎంపీటీసీ నాని, పంచాయతీ కార్యదర్శి వీరభద్రుడు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో సెల్‌కాన్ ఎండీ

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరుడిని బుధవారం సెల్‌కాన్ కంపెనీ ఎండీ గురునాయుడు దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణా మూర్తి సన్నిధిలో పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. కాసరం రమేష్, కంద్రిగ ఉమ, గుర్రప్పశెట్టి, జయగోపాల్, లోకనాధంనాయుడు, నారాయణయాదవ్ పాల్గొన్నారు.



మీకు తెలుసా?
వేడి నీటికన్నా చల్లటి నీరు బరువుగా ఉంటుంది.



ఔనా!
మనుషుల్లో లాగానే..పిల్లులు, శునకాల్లోనూ ఎడమ చేతివాటం, కుడి చేతివాటం ఉంటాయి.

సూక్తి
అస్తమించిన సూర్యుడు తిరిగి ఉదయించినట్లే. పోరాడి ఓడినవాడు తిరిగి గెలుస్తాడు.

ప్రపంచం నిదురోయింది ఇలా..

తుంపరలు తుంపరలుగా వర్షం పడుతున్న వేళ.. మెత్తని పరుపుపై... నులివెచ్చని దుప్పటి కప్పుకుని పడుకుంటే... ఆ సుఖమే వేరు కదూ! చరిత్రలోకి తొంగి చూస్తే.. మంచాలు ఉండవు, పరుపులు కానరావు. 'గచ్చు' కూడా కనిపించదు. కటిక నేలపైనే కంటి నిండా నిద్రపోయేవారు. ఆనాటి ఆదిమ మానవుడి నుంచి.. ఈనాటి ఆధునిక మానవుడి వరకు ఎలా నిద్రించారో ఓ సారి చూద్దామా!

ప్రారంభం

క్రీ.పూ. 10000



ఈ కాలంలో ఎక్కువ శాతం గుహల్లో నివసించేవాళ్లు. నేల పైన జంతువుల చర్మం వేసుకుని నిద్రించేవారు

క్రీ.పూ. 3600



ఈజిప్షియన్లు కర్రతో చేసిన మంచాలపై పడుకునేవారు.

క్రీ.పూ. 3400



పర్షియన్లు 'వాటర్ బెడ్స్'ను ఉపయోగించేవారు. వీటిని గొర్రె చర్మంతో తయారు చేసేవారు.

క్రీ.పూ. 27



ఈ కాలంలో ఉన్ని లేదా పక్షుల ఈకలతో రూపొందించిన విలాసవంతమైన బెడ్స్ వచ్చాయి. రోమన్లు వీటిపైనే నిద్రించేవారు.

క్రీ.శ. 1300
మొదటిసారిగా 'మాట్రస్' అనే పదం ఈ కాలంలోనే వాడారు. 'మాత్రహ్' అనే అరబిక్ పదం నుంచి 'మాట్రస్' వచ్చింది.

యూరోపియన్లు గడ్డితో తయారుచేసిన 'ఫ్యాబ్రిక్ పరుపు'లపై కునుకు తీసేవారు.

1500
(పునరుజ్జీవన కాలం)



18వ శతాబ్దం



ఇదే కాలంలో కాటన్ పరుపులు వచ్చాయి. ప్రజలు వాటిని ఉపయోగించడం అలవాటు చేసుకున్నారు. అమెరికాలో కాటన్ ఉత్పత్తి పెరిగింది ఈ సమయంలోనే.

1865



'కాయిల్ స్ప్రింగ్ మాట్రస్' ప్రజలకు అందుబాటులోకి వచ్చింది ఈ కాలంలోనే. 'సామ్యూల్ పీ కిటిల్' ఈమాట్రస్‌పై పేటెంట్ హక్కులు పొందాడు.

1879
థామస్ అల్వా ఎడిసన్ ప్రపంచానికి 'బల్బు'ను పరిచయం చేసిన సంవత్సరం. ఈ ఆవిష్కరణతో అమెరికా సగటు పౌరుని నిద్ర దాదాపు మూడు గంటలు తగ్గింది.

1950



విలాసవంతమైన పరుపులు వచ్చిన కాలం. కన్స్యూమర్ మార్కెట్‌లోకి ఇవి విరివిగా రావడంతో అందరినీ ఆకట్టుకున్నాయి

1960



మోడ్రన్ వాటర్ బెడ్స్ వాడటం మొదలైంది.

1970
స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం తొలిసారిగా 'స్లీప్ రీసెర్చ్ సెంటర్'ను ప్రారంభించింది.

1990



నాసా 'విస్కో ఎలాస్టిక్ ఫోమ్' పరుపుల స్ఫూర్తితో, 'మెమొరీ ఫోమ్ మాట్రస్'లు రూపొందాయి.

ప్రస్తుతం

2012



ఎక్కువ లేయర్లతో సాఫ్ట్ కుషన్‌తో, ఎంతో సౌకర్యంగా ఉండే విలాసవంతమైన పరుపులు అందుబాటులోకి వచ్చాయి.


పదాలు కనుక్కోండి

L	E	A	F	Y	E	Y	P	N
Y	O	A	Y	E	K	L	E	C
C	R	U	E	K	A	D	N	R
E	A	T	L	R	R	L	W	I
I	N	U	L	U	T	O	O	S
P	G	M	O	T	F	C	R	P
C	E	N	W	R	E	D	B	W
E	L	P	P	A	P	M	A	J
B	C	H	A	N	G	E	Q	K

YELLOW PIE BROWN RAKE ORANGE	COLD CRISP AUTUMN RED	LEAF CHANGE APPLE TURKEY

చెప్పగలరా?
ఉడతలో ఉన్నా కానీ మిడతలో లేను
వాద్యంలో ఉన్నా కానీ వాదంలో లేను
మంచిలో ఉన్నా కానీ కంచిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు
చెప్పగలరా?: ఉద్యమం
జంతర్‌మంతర్: 1. ఉమ్మడి 2. శ్రీకారం 3. సారూప్యం 4. మెరుపు



టంగ్ ట్విస్టర్స్
1. Excited executioner exercising his excising powers exces-sively.
2. Pail of ale aiding ailing Al's travails.
3. Double bubble gum, bubbles double.
4. Salty broccoli, salty broccoli, salty broccoli

జంతర్‌మంతర్
ఈ కింది పదాలను సరిచేయండి
1. మ్మఉడి ▸ ....
2. శ్రీరంకా ▸ ....
3. రూసాప్యం ▸ ....
4. రుపుమె ▸ ....



శ్రీపద్మావతి పాలిటెక్నిక్ కాలేజీ విద్యార్థుల ప్రదర్శన



గుంటూరు జిల్లా రూరల్ టూరిజం ఇన్ అండ్ అరౌండ్ అమరావతి



శ్రీకాళహస్తికి చెందిన విద్యార్థి తయారు చేసిన త్రీడీ ప్రింటింగ్ మెషీన్



ఎస్వీ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీ విద్యార్థుల ప్రదర్శన



పెట్రోల్ ఇంజిన్ విత్ టర్బో కార్గో

సాంకేతిక సంబరం

తిరుపతిలో పాలి ఫెస్ట్-2017 ప్రారంభం



సత్యవేడుకు చెందిన పాలిటెక్నిక్ విద్యార్థి ప్రదర్శిస్తున్న ఫ్రీ ఎనర్జీ లైట్‌బాల్

తిరుపతి (టీటీడీ): ఫ్రీ ఎనర్జీ లైట్‌బాల్, తక్కువ ఖర్చుతో త్రీడీ ప్రింటర్, డబ్ల్యు-16 ఇంజిన్ బ్రీత్ టైర్, పెట్రోల్ ఇంజిన్ విత్ టర్బో కార్గో, ఫ్యాబ్రికేషన్ ఆఫ్ ఆటోమేటిక్ ఫెస్టిసైడ్ స్ప్రేయింగ్ మెషీన్... ఈ ఆధునిక సాంకేతిక పరికరాలన్నీ వీక్షకులను ఆశ్చర్యానికి గురి చేశాయి. ఇవన్నీ తిరుపతి శ్రీవేంకటేశ్వర ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో కొలువుదీరాయి. బుధవారం ఇక్కడ 2017 పాలి ఫెస్ట్ ఏర్పాటు చేశారు. ఈ సాంకేతిక ఉత్సవాన్ని రాయలసీమ రీజినల్ జాయింట్ డైరెక్టర్ బి.సుబ్బరాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమలో నిగూఢమైన విజ్ఞానాన్ని వారి ప్రదర్శనల ద్వారా నిరూపించారని, వీరి ప్రయోగాత్మక సాంకేతిక ప్రదర్శనలు చూస్తుంటే మేక్ ఇండియా టెక్నికల్ ఇండియా కాగలదనడంలో సందేహం లేదని అన్నారు.



జిల్లాస్థాయి పాలిటెక్నిక్ ఫెస్ట్-2017ను ప్రారంభిస్తున్న ఆర్జేడీ బి.సుబ్బరాయుడు, చిత్రంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరామిరెడ్డి

జిల్లాలోని 16 పాలిటెక్నిక్ కళాశాలలకు చెందిన 140 మంది విద్యార్థులు వివిధ విజ్ఞాన ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. వీరందరికీ తిరుపతి పాలిటెక్నిక్ కళాశాల యాజమాన్యం వసతి, భోజనంతో పాటు విద్యార్థులకు రానుపోను ప్రయాణ ఖర్చులు కూడా ఇస్తోందని కళాశాల ప్రిన్సిపాల్ కె.వెంకటరామిరెడ్డి అన్నారు. ఈ ప్రదర్శన గురువారం కూడా ఉంటుందన్నారు. ఈ ప్రదర్శన జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్నామని, నవంబరు 30 నుంచి మూడు రోజులపాటు విశాఖపట్నంలో రాష్ట్ర స్థాయి ప్రదర్శన ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనలను ముఖ్య అతిథులు, అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



స్కిట్ విద్యార్థి రూపొందించిన పరికరం



పుత్తూరు ఎస్వీపీ సెట్ విద్యార్థి తయారు చేసిన ఫ్యాబ్రికేషన్ ఆఫ్ ఆటోమేటిక్ ఫెస్టిసైడ్ స్ప్రేయింగ్ మెషీన్



కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థి రూపొందించిన డబ్ల్యు-16 ఇంజిన్ బ్రీత్ టైర్

పేద విద్యార్థులకు బాలయ్య అభిమానుల చేయూత



జైన్ జువెలరీ దుకాణంలో ఆర్థికసాయం అందజేస్తున్న హీరో బాలకృష్ణ అభిమానులు

తిరుపతి (జీవకోన): పేద విద్యార్థులకు నందమూరి బాలకృష్ణ అభిమానులు ఆర్థిక సాయం చేశారు. పైసా వసూల్ చిత్రం సెప్టెంబరు 1వ తేది విడుదల కానున్న సందర్భంగా రూ.20 వేలు ఆర్థికసాయాన్ని బుధవారం అందజేశారు. బాలకృష్ణ అభిమానులు మోహన్‌రెడ్డి, కేపీ చౌదరి ఆధ్వర్యంలో బజారువీధిలోని జైన్ జువెలర్స్ అధినేత ప్రకాష్‌చంద్ గోకర్ణ చేతుల మీదుగా ఎన్టీఆర్ వీరాభిమానులు చెంగయ్య మనువరాలు శ్రీలక్ష్మి, సుధాకర్ కుమారుడు మధులకు రూ.10 వేలు చొప్పున అందజేశారు. బాలకృష్ణ అభిమానులు రవితేజ, లోకేష్, షఫీ, శీను తదితరులు పాల్గొన్నారు.

ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

అమ్మవారిని ప్రార్థించానన్న గవర్నర్ నరసింహన్

తిరుపతి (టీటీడీ): రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖశాంతులతో వెలుగొందాలని పద్మావతి అమ్మవారిని ప్రార్థించినట్లు గవర్నర్ నరసింహన్ తెలిపారు. తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని బుధవారం సాయంత్రం ఆయన దర్శించుకున్నారు. ఆలయం వద్ద గవర్నర్‌కు టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, జేఈవో భాస్కర్, ఆలయ ప్రత్యేక శ్రేణి డిప్యూటీ ఈవో మునిరత్నంరెడ్డి, అర్చకులు ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనానంతరం శేష వస్త్రం, తీర్థప్రసాదాలను అందజేశారు.

ఈ సందర్భంగా గవర్నర్ నరసింహన్ మీడియాతో మాట్లాడుతూ.. అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో సంతోషదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీవీఎస్‌వో రవికృష్ణ, జిల్లా కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న, దేవస్థానం అదనపు సీవీఎస్వో శివకుమార్‌రెడ్డి, పార్థసారధిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం తిరుమల చేరుకున్న ఆయన శ్రీ వేంకటేశ్వరస్వామి సేవలోనూ పాల్గొన్నారు.



పద్మావతి అమ్మవారి ఆలయ హుండీలో కానుకలు సమర్పిస్తున్న గవర్నర్ నరసింహన్ దంపతులు




గవర్నర్ దంపతులకు ప్రసాదాలు అందజేస్తున్న జేఈవో భాస్కర్



తిరుమల శ్రీవారి ఆలయం వెలుపల గవర్నర్ నరసింహన్ దంపతులతో టీటీడీ ఈవో ఏకే సింఘాల్, జేఈవో శ్రీనివాసరాజు తదితరులు

'మిస్ ట్రాన్స్‌క్వీన్-2017' విజేత ఎవరు?



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. 'ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017'కి ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) మాడ్రిడ్(స్పెయిన్)
బి) కౌలాలంపూర్(మలేషియా)
సి) గ్లాస్గో(బ్రిటన్) డి) రోమ్(ఇటలీ)
2. చైనా ఆటగాడు లిన్‌డాన్‌ను ఓడించి ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017 పురుషుల సింగిల్స్ విజేతగా నిలిచిందీ?
ఎ) చెన్ లాంగ్(చైనా) బి) లీ చోంగ్ వి(మలేషియా)
సి) కిడాంబి శ్రీకాంత్ (ఇండియా)
డి) విక్టర్ అక్సెల్‌సన్ (డెన్మార్క్)
3. పి.వి.సింధుని ఓడించి ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017 మహిళల సింగిల్స్ విజేతగా నిలిచింది?
ఎ) సైనా నెహ్వాల్(ఇండియా)
బి) నోజోమి ఒకుహర(జపాన్)
సి) ఇంతియాన్ రచనోక్(థాయ్‌లాండ్)
డి) కోలినా మారిన్(స్పెయిన్)
4. ప్రపంచ బాక్సింగ్ చరిత్రలోనే 50 మ్యాచ్‌లను అజేయంగా గెలిచిన ఏకైక ఆటగాడు?
ఎ) ఫ్లాయిడ్ మెవెదర్(అమెరికా)
బి) ఏకియోవ్(ఫిలిప్పీన్స్)
సి) కానర్ మెక్‌గ్రెగర్(ఐర్లాండ్)
డి) రాకీ మార్సియానో(అమెరికా)
5. ఇటీవల అమెరికాలోని టెక్సాస్, హూస్టన్ నగరాల్లో వరదలకి కారణమైన హరికేన్?
ఎ) హార్వే బి) చార్లీ సి) కోర్సస్ డి) కార్లా
6. భారత సుప్రీంకోర్టు 45వ ప్రధాన న్యాయ మూర్తిగా ఎవరు ప్రమాణస్వీకారం చేశారు?
ఎ) జస్టిస్ అబ్దుల్ నజీర్ బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ ఉదయ్ లలిత్ డి) జస్టిస్ నారిమన్
7. ఈశాన్య రాష్ట్రాల చరిత్రలోనే తొలిసారి 100 శాతం కంప్యూటర్ అక్షరాస్యత సాధించిన 'సంగ్‌తాంగ్ తంపక్' గ్రామం ఏ రాష్ట్రంలోనిది?
ఎ) మేఘాలయ బి) అరుణాచల్‌ప్రదేశ్
సి) అస్సాం డి) మణిపూర్
8. తొలి ఎకో పార్కును జమ్మూకశ్మీర్ ప్రభుత్వం ఏ జిల్లాలో ఏర్పాటు చేయాలని నిర్ణయించింది?
ఎ) కుప్వారా బి) కథువా సి) కార్గిల్ డి) రాజోరి
9. అండర్-17 దక్షిణాసియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ (SAFF) చాంపియన్‌షిప్-2017 విజేత?
ఎ) ఇండియా బి) నేపాల్
సి) ఆఫ్ఘనిస్థాన్ డి) బంగ్లాదేశ్




10. రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ ఇటీవల రచించిన పుస్తకం?
ఎ) షై మెమోరీస్
బి) ఐ డూ వాట్ ఐ డూ
సి) హాఫ్ లయన్ డి) ఎమర్జింగ్ ఇండియా

11. జాతీయ క్రీడా దినోత్సవం?
ఎ) ఆగస్టు 28 బి) ఆగస్టు 29
సి) సెప్టెంబరు 1 డి) ఆగస్టు 30
12. ఇటీవల మరణించిన టోని డిబ్రమ్‌కి సంబంధించి సరైనది?
ఎ) మార్షల్ ఐలాండ్స్‌కి చెందిన వ్యక్తి
బి) 2015లో రైట్ లైవ్లీ హుడ్ అవార్డు గ్రహీత
సి) పారిస్ పర్యావరణ ఒప్పందానికి మూలపురుషుడు
డి) పైవన్నీ
13. 101 ఏళ్ల వయసులో ఇటీవల మరణించిన రామనందసేన్ గుప్తా ఎవరు?
ఎ) సాహితీవేత్త బి) సినిమాటోగ్రాఫర్
సి) మాజీ హాకీ క్రీడాకారుడు డి) టీవీ వ్యాఖ్యాత
14. ఇటీవల భారత్‌లో పర్యటించిన నేపాల్ ప్రధాని?
ఎ) ఖడ్గప్రసాద్ శర్మ ఓలి బి) పుష్పకుమార్ దహాల్
సి) షేర్ బహదూర్ దేవ్‌బా డి) రాంభరణ్ యాదవ్
15. ఫోర్బ్స్ పత్రిక-2017కి గాను ప్రకటించిన ఆసియాలో అత్యంత ధనవంతుల జాబితాలో తొలిస్థానం పొందిందెవరు?
ఎ) ముకేశ్ అంబానీ బి) జాక్ మా
సి) తదాషి యనాయ్ డి) అల్ వలీద్ బిన్ తలాల్
16. దేశ చరిత్రలోనే తొలిసారి నేషనల్ స్పోర్ట్స్ మ్యూజియాన్ని ఇటీవల ఏ నగరంలో స్థాపించారు?
ఎ) ముంబై బి) న్యూఢిల్లీ
సి) బెంగళూరు డి) చెన్నై
17. ఇన్ఫోసిస్ నూతన చైర్మన్?
ఎ) విశాల్ సిక్కా బి) సంజయ్ బంగర్
సి) నందన్ నీలేకని డి) ఇంద్రానూయి
18. 'గోప్యత పరిమితులతో కూడిన ప్రాథమిక హక్కు'గా తొమ్మిది మంది న్యాయమూర్తులున్న సుప్రీంకోర్టు ధర్మాసనం ఏకగ్రీవంగా తీర్పునిచ్చింది. ఈ ధర్మాసనంలో లేనివారు?
ఎ) జగదీష్‌సింగ్ ఖేహర్, ఎస్.ఎ.బాబ్డే, ఆర్.కె.అగర్వాల్
బి) నారిమన్, ఎ.ఎం.సప్రే, డి.వై.చంద్రచూడ్
సి) మదన్ బి.లోకూర్, ఎన్.వి.రమణ, రణ్‌బీర్‌సింగ్
డి) ఎస్.కె.కౌల్, అబ్దుల్ నజీర్, చలమేశ్వర్

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

19. ఇటీవల ఏ ఇండియన్ కోస్ట్‌గార్డ్ నౌకను విధుల నుంచి తొలగించారు?
ఎ) ఐసిజిఎస్ వరుణ బి) ఐసిజిఎస్ రాజధాని
సి) ఐసిజిఎస్ సామ్రాట్ డి) ఐసిజిఎస్ జిజాబాయి
20. దేశంలో అంతర్గత రవాణా కోసం భారతీయ ఎయిర్‌లైనర్ 'విస్తారా'తో అవగాహన ఒప్పందం కుదుర్చుకొన్న అంతర్జాతీయ ఎయిర్‌లైన్స్?
ఎ) ఖతార్ ఎయిర్‌లైన్స్(ఖతార్)
బి) కొరెండన్ డచ్ ఎయిర్‌లైన్స్(నెదర్లాండ్)
సి) బ్లూబర్డ్ ఎయిర్‌వేస్(గ్రీస్)
డి) ఎయిర్ కోర్సికా(ఫ్రాన్స్)
21. రైల్వే బోర్డు నూతన చైర్మన్?
ఎ) సుధా మిశ్రా బి) అతులేష్ జిందాల్
సి) స్తుతి నారాయణ్ కాకరే డి) అశ్వని లోహని
22. ఒడిశా ప్రభుత్వం అందించే 'బిజూపట్నాయక్ అవార్డు ఫర్ సైంటిఫిక్ ఎక్సలెన్స్'ని 2016కి గాను పొందింది?
ఎ) ప్రొఫెసర్ సి.ఎన్.ఆర్.రావు
బి) ప్రొఫెసర్ దిగంబర్ బెహెరా
సి) ప్రొఫెసర్ మన్నెల్లి లక్ష్మీకాంతం
డి) డాక్టర్ ఎ.మోహన్ రావు
23. తమిళనాడు నూతన ఉపముఖ్యమంత్రి?
ఎ) టీవీ.దినకరన్ బి) ఒ.పన్నీర్ సెల్వం
సి) జయరామన్ డి) ముత్తుస్వామి
24. కేంద్రీయ విద్యాలయ సంఘటన్ విద్యార్థుల కోసం ఉద్దేశించిన 'స్వస్థ్ బచ్చే స్వస్థ్ భారత్'ని కేంద్రమంత్రి ప్రకాశ్ జవదేకర్ ఎక్కడ ప్రారంభించాడు?
ఎ) కొచ్చి(కేరళ) బి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
సి) పట్నా(బీహార్) డి) మజోలి(అస్సాం)
25. ధర్మేంద్ర కుమార్ ఏ సంస్థకు డైరెక్టర్ జనరల్‌గా ఎంపికయ్యారు?
ఎ) బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్(బిఎస్ఎఫ్)
బి) రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్(ఆర్‌పిఎఫ్)
సి)సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్ఎఫ్)
డి) ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్(ఐటిబిపి)
26. ఇటీవల సైన్యంలో చేరిన LR-SAM క్షిపణి ప్రత్యేకతలు?
ఎ) భారత్ - ఇజ్రాయెల్ సంయుక్త క్షిపణి
బి) ఉపరితలం నుంచి గగనతలం ప్రయోగిస్తారు
సి) 2017 ఆగస్టులో నేవీలో ప్రవేశపెట్టారు
డి) పైవన్నీ
27. ఎలక్ట్రానిక్ వ్యర్థాలను(e-waste) పాఠశాలల నుంచి తొలగించడానికి ప్రత్యేక కార్యాచరణను ప్రకటించిన రాష్ట్రం?
ఎ) కర్ణాటక బి) కేరళ సి) మధ్యప్రదేశ్ డి) గుజరాత్
28. జన్యు పరివర్తన పంటలపై ఇటీవల సూచనలు చేసిన పార్లమెంటరీ కమిటీకి నేతృత్వం వహించింది?
ఎ) రేణుకా చౌదరి బి) శంతను కుమార్
సి) ముకుల్ ముద్గుల్
డి) టీవీ.ఎస్.ఎన్ ప్రసాద్
29. లింగ సమానత్వం కోసం 'జండర్' ప్రస్తావన లేకుండా పాస్‌పోర్టులు జారీ చేయాలని నిర్ణయించిన దేశం?
ఎ) మెక్సికో బి) నెదర్లాండ్స్
సి) పోర్చుగల్ డి) కెనడా
30. భారత విదేశీ వ్యవహారాల మంత్రి సుష్మాస్వరాజ్ తొలి 'విదేశీభవన్'ను ఏ నగరంలో ప్రారంభించారు?
ఎ) ముంబై బి) అహ్మదాబాద్
సి) చెన్నై డి) బెంగళూరు
31. ఆర్మీ నియామకాల్లో స్వలింగ సంపర్కులకు నిషేధం విధిస్తూ ఆగస్టు 25న ఉత్తర్వులు జారీ చేసిన దేశం?
ఎ) ఐర్లాండ్ బి) నైజీరియా సి) ఫ్రాన్స్ డి) అమెరికా



32. స్వలింగ సంపర్కుల కోసం తొలిసారిగా గురుగ్రాం (హర్యానా)లో నిర్వహించిన 'మిస్ ట్రాన్స్‌క్వీన్-2017' విజేత?
ఎ) నటాషా బి) తొలాయ్
సి) రవీణ డి) లటిసియా

33. ఐక్యరాజ్య సమితి ప్రపంచ పర్యాటక సంస్థ 2016 గణాంకాల ప్రకారం అతి తక్కువ పర్యాటకులు సందర్శించిన దేశం?
ఎ) ఫిజి బి) నేరు సి) ఆఫ్ఘనిస్థాన్ డి) తువాలు
34. 2017 ఆగస్టు 31న నిర్వహించనున్న హిందూ మహాసముద్ర దేశాల సమావేశానికి ఆతిథ్యం ఇస్తున్న నగరం?
ఎ) సింగపూర్ సిటీ బి) కొలంబో
సి) బ్యాంకాక్ డి) న్యూఢిల్లీ
35. నేపాల్ - భారత్ మధ్య ఏ నదిపై వంతెన నిర్మాణానికి భారత్ ఆమోదం తెలిపింది?
ఎ) మోచి నది బి) తమూర్ నది
సి) అరుణ్ నది డి) కనకయ్ నది
36. షాంఘై కేంద్రంగా బ్రిక్స్ దేశాలు ఏర్పాటు చేసిన న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ తన తొలి ప్రాంతీయ కార్యాలయాన్ని ఎక్కడ ఏర్పాటు చేసింది?
ఎ) ఫోర్టలెజా(బ్రెజిల్) బి) సోచి(రష్యా)
సి) హంగ్జౌ(చైనా)
డి) జోహన్నెస్‌బర్గ్(దక్షిణాఫ్రికా)
37. 2017 ఆగస్టు 26న కేంద్రం ఏ దేశం నుంచి బంగారం, వెండి దిగుమతులను పూర్తిగా నిషేధించింది?
ఎ) జపాన్ బి) దక్షిణాఫ్రికా
సి) దక్షిణ కొరియా డి) కజకిస్థాన్
38. బెల్జియం గ్రాండ్‌ప్రి-2017 ఫార్ములావన్ విజేత?
ఎ) సెబాస్టియన్ వెటెల్ బి) లూయిస్ హామిల్టన్
సి) డేనియల్ రికార్డో డి) నికో రోజ్‌బర్గ్
39. 'జాట్'లను ఒబిసి జాబితాలో చేర్చి ఇటీవల ప్రత్యేక రిజర్వేషన్ కల్పించిన రాష్ట్రం?
ఎ) మహారాష్ట్ర బి) మధ్యప్రదేశ్
సి) గుజరాత్ డి) రాజస్థాన్
40. 2017 అక్టోబరులో భారత్-అమెరికా సంయుక్తంగా నిర్వహించనున్న సైనిక విన్యాసాలు?
ఎ) సూర్యకిరణ్ బి) యుద్ధ అభ్యాస్
సి) ఏకువీరన్ డి) వజ్ర

సమాధానాలు

1) సి	7) డి	13) బి	20) ఎ	27) బి	34) బి
2) డి	8) డి	14) సి	21) డి	28) ఎ	35) ఎ
3) బి	9) ఎ	15) బి	22) బి	29) డి	36) డి
4) ఎ	10) బి	16) బి	23) బి	30) ఎ	37) సి
5) ఎ	11) బి	17) సి	24) ఎ	31) డి	38) బి
6) బి	12) డి	18) సి	25) బి	32) ఎ	39) డి
		19) ఎ	26) డి	33) బి	40) బి

JOBS ఉద్యోగాలు

ఎఎస్ఆర్‌బి

అగ్రికల్చరల్ సైంటిస్ట్స్ రిక్రూట్‌మెంట్ బోర్డ్(ఎఎస్ఆర్‌బి)- ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ సహకారంతో **స్టెనోగ్రాఫర్ గ్రేడ్ 3, లోయర్ డివిజన్ క్లర్క్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టుల వారీ ఖాళీలు: స్టెనోగ్రాఫర్ 95, క్లర్క్ 78
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణత + స్టెనోగ్రఫీ పరిజ్ఞానం + టైపింగ్ నాలెడ్జ్ ఉండాలి.
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. స్టెనో అభ్యర్థులకు ప్రొఫెషనల్ ఎఫిషియెన్సీ టెస్ట్ కింద నిమిషానికి 80 పదాల వేగంతో 10 నిమిషాల డిక్టేషన్ టెస్ట్ ఉంటుంది. అభ్యర్థులు ఇంగ్లీష్ మేటర్‌ను 50 నిమిషాల్లో, హిందీ మేటర్‌ను 65 నిమిషాల్లో కంప్యూటర్‌మీద ట్రాన్‌స్క్రైబ్ చేయాలి. క్లర్క్ పోస్టుకు కంప్యూటర్ మీద నిముషానికి 35 ఇంగ్లీష్ పదాలు/ 30 హిందీ పదాల టైపింగ్ వేగం ఉండాలి.
అడ్మిషన్ సర్టిఫికెట్ డౌన్‌లోడింగ్: అక్టోబరు 14
సిబిటి నిర్వహించే తేదీ: అక్టోబరు 29
దరఖాస్తు ఫీజు: రూ.200(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులు/ ఎక్స్ సర్వీస్‌మన్ / మహిళలకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
వెబ్‌సైట్: www.asrb.org.in, www.icar.org.in

ఐఐఐటి

చిత్తూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటి)- కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఆఫీసర్ - ఫెసిలిటీస్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణత + 10 నుంచి 12 ఏళ్ల అనుభవం ఉండాలి. ఎక్స్ సర్వీస్‌మన్ కు ప్రాధాన్యం ఉంటుంది.
గర్ల్స్ & బోయ్స్ హాస్టల్ - కేర్ టేకర్స్ & సూపర్‌వైజర్స్
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణత + తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ప్రావీణ్యం + కనీసం రెండు నుంచి మూడేళ్ల అనుభవం ఉండాలి
ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్ట్రక్టర్ ఫర్ గర్ల్స్
అర్హత: ఫిజికల్ ఎడ్యుకేషన్ సర్టిఫికెట్ + బాలికలకు స్పోర్ట్స్ & ఫిజికల్ యాక్టివిటీస్ నిర్వహించడంలో కనీసం 5 నుంచి 7 ఏళ్ల అనుభవం ఉండాలి.
ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తును ఇమెయిల్‌కు పంపుకోవాలి
ఇమెయిల్: recruitment@iiits.in
వెబ్‌సైట్: www.iiits.ac.in

ఎన్‌టిపిసి

ఎన్‌టిపిసి లిమిటెడ్ ఆధ్వర్యంలోని రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ - **మెడికల్ కన్సల్టెంట్స్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
ఖాళీలు: 5
పోస్టులు: జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్ 2, స్పెషలిస్ట్స్ (సర్జరీ 1, ఇ.ఎన్.టి 1, ఆర్థోపెడిక్స్ 1)
కాంట్రాక్ట్ వ్యవధి: ఆరు నెలలు
అర్హత - వేతనం: సంబంధిత విభాగంలో ఎండి/ ఎంఎస్ పూర్తిచేసినవారికి నెలకు రూ.75,000; ఎంబిబిఎస్ + సంబంధిత విభాగంలో పీజీ డిప్లొమా పూర్తి చేసినవారికి నెలకు రూ.63,000; ఎంబిబిఎస్ (జిడిఎంఒ) ఉత్తీర్ణులైనవారికి నెలకు రూ.53,000 చెల్లిస్తారు.
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 13న
వేదిక: Dhanwantari Hospital, NTPC Ltd, Jyothinagar(PO), Railway Station: Ramagundam, Bus Station: Godavarikhani, Dt. Peddapalli
ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తును ఇమెయిల్‌కు పంపుకోవాలి.
ఇ-మెయిల్: adhocrstps@ntpc.co.in

నీలి మందును ఏ పరిశ్రమలో ఉపయోగిస్తారు?

ద్రవ పదార్థాలు

1. ద్రవ ప్రియ కొల్లాయిడ్‌కు ఉదాహరణ?
ఎ) పాలు బి) బంక సి) పొగమంచు డి) రక్తం

2. జెల్ తయారీలో ఉపయోగించే సూత్రం?
ఎ) సస్పెన్షన్ బి) సినరెసిస్
సి) స్లైనోసిస్ డి) అస్మోసిస్

3. కొల్లాయిడ్ సోల్ అంటే?
ఎ) నిజ ద్రావణం బి) అవలంబన ద్రావణం
సి) విజాతి సోల్ డి) సజాతి సోల్

4. పొగమంచు కొల్లాయిడ్ విధానం?
ఎ) గాలిలో విస్తరించిన ద్రావణం
బి) గాలిలో విస్తరించిన గాలి
సి) గాలిలో విస్తరించిన ఘనం
డి) ద్రావణంలో విస్తరించిన ఘనం

5. ఫొటో కెమికల్ స్మాగ్ దేని ఉత్పత్తి?
ఎ) పెరాక్సైడ్ నైట్రేట్ బి) కార్బన్ మోనాక్సైడ్
సి) కార్బన్ డై ఆక్సైడ్ డి) ఓజోన్

6. నీలి మందును ఏ పరిశ్రమలో ఉపయోగిస్తారు?
ఎ) ఆహార తయారీ
బి) సుగంధలేపన సి) రంగు తయారీలో
డి) ఫార్మాస్యూటికల్

7. వర్షం నీటి కన్నా నదీ జలాలు కఠినంగా ఎందుకుంటాయి?
ఎ) నది ఎల్లప్పుడూ ప్రవహిస్తుంది
బి) నది సోడియం క్లోరైడ్‌ను కలిగి ఉంటుంది
సి) నది కాల్షియం, మెగ్నీషియం లవణాలను కలిగి ఉంటుంది డి) పైవన్నీ

8. పేపర్ మీద వేలిముద్రలను కనగొనడానికి ఉపయోగించే ద్రవం?
ఎ) సిల్వర్ నైట్రేట్ బి) నిన్‌హైడ్రిన్
సి) యూనివర్సల్ గ్రేపౌడర్ డి) ఏదీకాదు

9. ఇంజక్షన్‌ను స్టెరిలైజేషన్ చేయడానికి ఉపయోగించే పద్ధతి?
ఎ) ఆల్కహాల్‌లో కొద్దిసేపు నిల్వ ఉంచాలి
బి) నీటిలో వేడి చేయాలి
సి) ప్రెషర్ కుక్కర్‌లో వేడి చేయాలి డి) ఏదీకాదు

10. కింది వాటిలో నీటి శుద్ధ స్థితి ఏది?
ఎ) వర్షం నీరు బి) బావి నీరు
సి) కుళాయి నీరు డి) స్వేదన జలం

11. నీటిలోని ఆక్సిజన్ ఎన్ని Mg/liter కన్నా తక్కువ ఉండరాదు?
ఎ) 4 బి) 2 సి) 5 డి) 2

12. నూనె కలిపిన కాస్టిక్ సోడా ద్రావణాన్ని వేడి చేయగా వచ్చే పదార్థాన్ని దేని తయారీలో ఉపయోగిస్తారు?
ఎ) ఇంధనం బి) ఎరువులు
సి) సబ్బులు డి) ప్లాస్టిక్

13. ప్రభుత్వం సరఫరా చేసే నీటిని సాధారణంగా శుద్ధి చేసే పద్ధతి?
ఎ) క్లోరినేషన్ బి) అంశిక స్వేదనం
సి) వడపోత డి) డికాంటేషన్

14. చక్కెర కిణ్వన ప్రక్రియలో ఏర్పడే ప్రధాన ద్రవం?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఇథైల్ ఆల్కహాల్
సి) మిథేన్ డి) బ్యూటేన్

15. రాకెట్ ఇంధనాన్ని మండించడానికి ఉపయోగించే ద్రవం?
ఎ) లెడ్ పెరాక్సైడ్ బి) మెగ్నీషియం ఆక్సైడ్
సి) అమ్మోనియం పర్‌క్లోరేట్
డి) పొటాషియం క్లోరేట్

16. మంచు ముక్కలు గాలిలో కన్నా నీటిలో త్వరగా కరగడానికి కారణం?
ఎ) నీరు గాలి కన్నా ఎక్కువ బరువైనది
బి) ఉష్ణశక్తి గాలిలో కన్నా నీటిలో తక్కువ
సి) నీరు, మంచు సంఘటనం సమానం
డి) ఉష్ణశక్తి గాలిలో కన్నా నీటిలో ఎక్కువ

17. ఆర్ద్రతను కొలిచే పరికరం?
ఎ) థర్మామీటర్ బి) హైడ్రోమీటర్
సి) హైగ్రోమీటర్ డి) బారోమీటర్

18. చల్లని నీటిలో పూర్తిగా రూపాంతరం చెందనిది?
ఎ) బెంజోయికామ్లం బి) చక్కెర
సి) వంటసోడా డి) కాస్టిక్‌సోడా

19. పెట్రోల్ వల్ల కలిగే మంటలను ఆర్పేందుకు నీటిని ఉపయోగించరు ఎందుకు?
ఎ) నీటి చల్లదనం కన్నా మంటలు అధికంగా ఉంటాయి
బి) నీరు, పెట్రోల్ రసాయనికంగా చర్య జరుగుతుంది
సి) నీరు, పెట్రోల్ ఒకదానితో ఒకటి కలిసిపోయి పై పొరలోని పెట్రోల్ మండుతుంది
డి) ఏదీకాదు

20. నీరు మరిగే స్థానం?
ఎ) ఎల్లప్పుడూ 100°C
బి) వాతావరణ పీడనంపై ఆధారపడి ఉంటుంది
సి) సాపేక్ష ఆర్ద్రతపై ఆధారపడుతుంది
డి) సాంద్రతపై ఆధారపడుతుంది

21. వాతావరణం కలిగి ఉండే నీటిఆవిరి పరిమాణం కింది వాటిలో దేనిపై ఆధారపడుతుంది?
ఎ) ఉష్ణోగ్రత పెరిగితే నీటి పరిమాణం పెరుగుతూ ఉంటుంది
బి) ఉష్ణోగ్రత తగ్గితే ఆవిరి పరిమాణం తగ్గుతుంది
సి) ఉష్ణోగ్రతపై ఆధారపడదు డి) ఏదీకాదు

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

22. శరీరంపై మరుగుతున్న నీరు పడినపుడు కంటే వేడి నీటి ఆవిరి వల్ల ఎక్కువ బొబ్బలు ఎందుకు వస్తాయి?
ఎ) నీటి ఆవిరి శరీరంలోకి తొందరగా చొచ్చుకొని పోతుంది
బి) నీటి ఆవిరి అధిక ఉష్ణోగ్రతలను కలిగి ఉంటుంది
సి) నీటి ఆవిరికి వేడి నీటి కంటే శక్తి అధికం
డి) నీటి ఆవిరి అధిక పీడనాన్ని కలిగి ఉంటుంది

23. అరచేతిలో 'ఈథర్' ద్రావణం పోసినపుడు చల్లగా ఉండటానికి కారణం?
ఎ) ఈథర్ చల్లని ద్రావణం కనుక
బి) బాష్పీభవనం చెందుతుంది
సి) స్వేద రంధ్రాలను చేరుతుంది
డి) అరచేతిలో కందెనగా మారడం వల్ల

24. ఒక వ్యక్తి సముద్రపు నీటిలోకి ప్రవేశించగానే చల్లదనం పొందిన భావనకు గురవుతాడు. ఎందుకు?
ఎ) ఉష్ణ సంవహన ప్రవాహాలు
బి) శరీరంలో ఉష్ణ లవణాలు పేరుకుపోవడం
సి) దేహంపై నీరు బాష్పీభవనం వల్ల
డి) భూమికి, సముద్ర నీటికి మధ్య ఉష్ణోగ్రతల భేదం

25. థర్మో ఫ్లాస్క్‌లో చల్లని లేదా వేడి ద్రవాలు చాలాసేపటి వరకు అలాగే ఉండటానికి కారణం?
ఎ) థర్మో ఫ్లాస్క్‌లో రెండుగోడల నిర్మాణాలు అధమ ఉష్ణ వాహకంగా పనిచేస్తాయి
బి) ఈ రెండు గోడల నిర్మాణాలకు లోపలి భాగం సిల్వర్ పూత ఉంటుంది
సి) రెండు గోడల నిర్మాణాల మధ్య శూన్య ప్రదేశం ఉంటుంది డి) బి, సి

26. ఒక నదిలో ప్రయాణిస్తున్న నౌక సముద్రానికి చేరిన వెంటనే...
ఎ) కొద్దిగా పైకి లేస్తుంది
బి) కొద్దిగా మునుగుతుంది
సి) అదేవిధంగా కొనసాగుతుంది డి) ఏదీకాదు

27. సముద్రపు సాంద్రత దేనిలో పెరుగుతుంది?
ఎ) సముద్రపు లోతు, లవణీయత తగ్గుతూ ఉంటే
బి) సముద్రపు లోతు, లవణీయత పెరుగుతూ ఉంటే
సి) సముద్రపు లోతు పెరిగి లవణీయత తగ్గుతూ ఉంటే
డి) లవణీయత, సముద్రపు లోతు పెరుగుతూ ఉంటే

28. కింది ద్రవాల్లో ఉత్తమ ఉష్ణవాహకం ఏది?
ఎ) నీరు బి) పాదరసం సి) ఈథర్ డి) ఆల్కహాల్

29. ఘనీభవించిన సరస్సుల్లో చేపలు జీవించి ఉండటానికి కారణం?
ఎ) చేపల రక్తం వేడిగా ఉంటుంది
బి) మంచు కింది భాగంలోని నీరు ఘనీభవనం చెందదు
సి) మంచు ఒక మంచి ఉష్ణవాహకం
డి) ఏదీకాదు


వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

30. రెండు పాదరస బిందువులను కలపగా ఒక పెద్ద బిందువుగా మారడానికి కారణం?
ఎ) కనిష్ఠ ఘనపరిమాణం
బి) గరిష్ఠ తలతన్యత
సి) కనిష్ఠ తలతన్యత వైశాల్యం
డి) గరిష్ఠ ఘనపరిమాణం

31. ఘనీభవించిన సరస్సు పైభాగంలో -15°C ఉష్ణోగ్రత ఉంటే కింది పొరల్లో ఉండే ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 0°C బి) 4°C సి) -15°C డి) -7.5°C

32. శీతల ప్రదేశాల్లో ఉపయోగించే థర్మామీటర్‌లో పాదరసం కన్నా ఆల్కహాల్ ద్రావణాన్ని తీసుకోవడానికి కారణం?
ఎ) ఆల్కహాల్ ఉత్తమ ఉష్ణవాహనం
బి) ఆల్కహాల్ ఘనీభవన స్థానం తక్కువ
సి) ఆల్కహాల్ ఘనీభవన స్థానం ఎక్కువ
డి) ఏదీకాదు

33. 97% సముద్రపు నీరు, 3% శుద్ధమైన నీరు ఉండే లవణం?
ఎ) జలావరణం బి) స్ట్రాటో ఆవరణం
సి) శిలావరణం డి) వాతావరణం

34. నీరు అనేది ఒక?
ఎ) ఒక మూలకం బి) ఒక ద్రవం
సి) ఒక మిశ్రమం డి) ఒక సంయోగ పదార్థం

35. నీటిలో ఆక్సిజన్ ఎంత శాతం ఉంటుంది?
ఎ) 86% బి) 96% సి) 21% డి) 100%

36. చెమట ఎక్కువగా పట్టేస్థితి?
ఎ) వేడి అధికంగా ఉండి, గాలిలో తేమ ఉండటం
బి) వేడి అధికంగా ఉండి గాలి పొడిగా ఉండటం
సి) వేడి తక్కువగా ఉండి గాలిలో తేమ ఉండటం
డి) వేడి తక్కువగా ఉండి గాలి పొడిగా ఉండటం

37. వార్షిక గ్లోబల్ ఇన్నోవేషన్ బారోమీటర్‌లో ఇండియా స్థానం?
ఎ) 3 బి) 4 సి) 5 డి) 6

38. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం?
ఎ) ఏప్రిల్ 7 బి) మే 7
సి) ఆగస్టు 7 డి) సెప్టెంబరు 6

39. ఇండియాలో చమురు శుద్ధి కర్మాగారాల సంఖ్య?
ఎ) 19 బి) 18 సి) 17 డి) 16

40. వాటర్ గ్యాస్ అంటే?
ఎ) కార్బన్ మోనాక్సైడ్ హైడ్రోజన్
బి) కార్బన్ మోనాక్సైడ్ నైట్రోజన్
సి) అల్యూమినియం హైడ్రేట్ డి) ఏదీకాదు

41. అనిమోమీటర్ ద్వారా దేన్ని లెక్కించవచ్చు?
ఎ) సముద్ర స్థాయిపైన ఎత్తుని బి) గాలి తేమను
సి) సముద్రపు లోతు డి) గాలి వేగాన్ని

42. వెంచురీ మీటర్ ద్వారా దేన్ని లెక్కిస్తారు?
ఎ) ప్రవాహిరేటు బి) గాలివేగం
సి) సాంద్రత డి) ఆర్ద్రత

43. మేఘాలు ఏర్పడటానికి కింది వాటిలో ఏది అవసరం లేదు?
ఎ) వాతావరణంలోని దుమ్ము కణాలు
బి) నీరు ఆవిరి కావడం సి) నీరు గడ్డకట్టడం
డి) గాలి

44. ద్రవ నైట్రోజన్‌లో దీర్ఘ అపరిశుద్ధమైనది?
ఎ) ద్రవ హీలియం బి) ద్రవ ఆక్సిజన్
సి) ఘన కార్బన్ డై ఆక్సైడ్ డి) ద్రవ హైడ్రోజన్

45. వేసవి ద్రవంగా పిలిచే పదార్థం?
ఎ) పాదరసం బి) నీరు సి) గాలియం డి) రేడియం

సమాధానాలు						
		15) సి	23) బి	31) ఎ	39) ఎ
1) బి	8) బి	16) డి	24) సి	32) సి	40) ఎ
2) బి	9) ఎ	17) సి	25) డి	33) ఎ	41) డి
3) సి	10) ఎ	18) ఎ	26) ఎ	34) డి	42) ఎ
4) ఎ	11) ఎ	19) సి	27) డి	35) ఎ	43) సి
5) డి	12) సి	20) బి	28) బి	36) ఎ	44) డి
6) సి	13) ఎ	21) ఎ	29) బి	37) డి	45) సి
7) సి	14) బి	22) సి	30) సి	38) ఎ	

స్కాలర్‌షిప్

నేషనల్ ఒలింపియాడ్ ప్రోగ్రామ్

ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (ఐఏపీటీ), హోమీ బాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్ (హెచ్‌బీసీఎస్‌ఇ) ఉమ్మడిగా నిర్వహిస్తున్న నేషనల్ ఒలింపియాడ్ ప్రోగ్రామ్‌కు ప్రతిభావంతులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నారు.
విభాగాలు: ఆస్ట్రానమీ, బయాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్
అర్హత: నవంబరు 30 నాటికి ఇంటర్ లోపు చదువుతున్న విద్యార్థులందరూ దరఖాస్తు చేసుకోవచ్చు
వయసు: 1998 జూలై 1 నుంచి 2003 జూన్ 30 మధ్య జన్మించి ఉండాలి
విభాగం: జూనియర్ సైన్స్
అర్హత: నవంబరు 30 నాటికి పదోతరగతి లోపు చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
వయసు: 2003 జనవరి 1 నుంచి 2004 డిసెంబరు 31 లోపు జన్మించి ఉండాలి.
ఈ ప్రోగ్రామ్‌లో అయిదు స్టేజీలు ఉంటాయి. మొదటి స్టేజ్‌ని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (ఐఏపీటీ) నిర్వహిస్తుంది. మిగిలినవాటిని హోమీ బాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్ (హెచ్‌బీసీఎస్‌ఇ) నిర్వహిస్తుంది.
స్టేజ్ 1 - ఫస్ట్ స్టెప్ టు ఇంటర్నేషనల్ ఒలింపియాడ్స్ 2018 ఎగ్జామ్స్: నేషనల్ స్టాండర్డ్ ఎగ్జామినేషన్ ఇన్ ఆస్ట్రానమీ (ఎన్‌ఎస్‌ఈఏ), బయాలజీ (ఎన్‌ఎస్‌ఈబీ), కెమిస్ట్రీ(ఎన్‌ఎస్‌ఈసీ), జూనియర్ సైన్స్ (ఎన్‌ఎస్‌ఈజేఎస్), ఫిజిక్స్(ఎన్‌ఎస్‌ఈపీ)
పరీక్ష తేదీలు: ఎన్‌ఎస్‌ఈజేఎస్ ఎగ్జామ్ నవంబరు 19న, మిగతావన్నీ నవంబరు 26న
ఎన్‌రోల్‌మెంట్‌నకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
ప్రతి సబ్జెక్టులో అర్హత పొందిన మొదటి 300 మందిని స్టేజ్ 2కు అనుమతిస్తారు.
స్టేజ్ 2 ఎగ్జామ్స్: ఇండియన్ నేషనల్ ఒలింపియాడ్స్ ఇన్ ఆస్ట్రానమీ, బయాలజీ, కెమిస్ట్రీ, జూనియర్ సైన్స్, ఫిజిక్స్(ఐఎన్ఏఓ, ఐఎన్‌బీఓ, ఐఎన్‌సీహెచ్‌ఓ, ఐఎన్‌జేఎస్‌ఓ, ఐఎన్‌పీహెచ్‌ఓ)
స్టేజ్ 3: ప్రతి సబ్జెక్టులో ఓరియంటేషన్ కం సెలెక్షన్ క్యాంప్ నిర్వహిస్తారు. ఇందులో అర్హత పొందినవారిని స్టేజ్ 4 కింద ప్రి డిపార్చ్యూర్ ట్రైనింగ్‌కు పంపుతారు. తదుపరి స్టేజ్ 5 ఉంటుంది.
పూర్తి సమాచారం కోసం వెబ్‌సైట్ చూడవచ్చు
వెబ్‌సైట్: www.iapt.org.in
olympiads.hbcse.tifr.res.in

అడ్మిషన్స్

ఎన్‌ఐఇఎల్ఐటి

కాలికట్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్‌ఐఇఎల్ఐటి)- కింది పేర్కొన్న కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
- **పీజీ డిప్లొమా**

విభాగాలు: క్లౌడ్ కంప్యూటింగ్/ ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ
కాలవ్యవధి: 24 వారాలు
కోర్సులు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
విభాగం: ఇండస్ట్రియల్ ఆటోమేషన్ సిస్టం డిజైన్
కోర్సు వ్యవధి: 24 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 25 నుంచి

జాబ్ ఓరియంటెడ్ అడ్వాన్స్‌డ్ డిప్లొమా కోర్సులు
- **బిగ్ డేటా అనలిటిక్స్**

కోర్సు కాలవ్యవధి: 16 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
- **ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ లెవెల్ 1, ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్, జావా ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్**

కోర్సుల కాల వ్యవధి: 12 వారాలు
కోర్సులు ప్రారంభం: సెప్టెంబరు 11 నుంచి
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

2న స్వచ్ఛంద రక్తదాన శిబిరం

బైరెడ్డిపల్లె/పలమనేరు రూరల్ : జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 2వ తేదీ పలమనేరు లయన్స్ సేవా కేంద్రంలో నిర్వహించే స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని జనసేన నాయకులు దిలీప్, సల్మాన్ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమం, కేక్ కట్ చేసి, బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ శిబిరంలో స్వచ్ఛందంగా రక్తదానం చేసి సహకారమందించాలని వారు కోరారు.

ఆలయాల హుండీల లెక్కింపు



పలమనేరు రూరల్ : స్థానిక కాశీవిశ్వేశ్వరస్వామి, సత్య గంగమ్మ ఆలయాల్లో బుధవారం హుండీల లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ రెండు దేవాలయాల్లో కలిపి రూ.72,660 ఆదాయం వచ్చినట్లు ఈవో రమణ తెలిపారు. కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో హుండీ లెక్కింపు ద్వారా రూ.42,120 ఆదాయం రాగా పాతపేటలోని సత్య గంగమ్మ ఆలయంలో హుండీ లెక్కింపు ద్వారా రూ.30,540 ఆదాయం లభించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాశీవిశ్వేశ్వరస్వామి ధర్మకర్తల సభ్యులు ఆర్‌బీసీ మురళీ, సిబ్బంది భాస్కర్, పలువురు భక్తులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం



బైరెడ్డిపల్లె : ఉద్యోగ విరమణ పొందిన మండలంలోని కుప్పనపల్లె, ఎం.కొత్తూరు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు నాగభూషణం, జ్ఞానశేఖర్‌లను బుధవారం బైరెడ్డిపల్లె ప్రాథమిక పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఎంఈవో సాయిలీల ఘనంగా సన్మానించారు. పలువురు ఉపాధ్యాయులు, గ్రామస్థులు శాలువలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజగోపాలరావు, ఉపాధ్యా సంఘాల నాయకులు ప్రకాష్, జనార్దన్ గుప్త, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

తెలుగు భాష ప్రాముఖ్యతను విస్తరింపజేయాలి



బైరెడ్డిపల్లె : తెలుగు భాష గొప్పదనాన్ని నలుదిశలా విస్తరింపజేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంఈవో సాయిలీల అన్నారు. స్థానిక బాలికోన్నత పాఠశాలలో బుధవారం జరిగిన తెలుగు భాష దినోత్సవ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తెలుగు భాషను గౌరవించి తెలుగుకు అధిక ప్రాధాన్య ఇవ్వాలని సూచించారు. విద్యార్థినులు తయారు చేసిన అక్షర వృక్షం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థినులు తెలుగు భాష ప్రాముఖ్యతపై ఆలపించిన గేయాలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. హెచ్ ఎం భరత్ భూషణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఆదర్శవంతమైనది



పెద్దపంజాణి : ఉపాధ్యాయ వృత్తి సమాజంలో ఆదర్శవంతమైనదని ఎంఈవో హేమలత అన్నారు. బుధవారం పెద్దపంజాణి ప్రాథమిక పాఠశాలలో ఎనిమిది సంవత్సరాలుగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న ఖాదర్‌బాషాను ఘనంగా సన్మానించారు. అంకిత భావంతో పనిచేసి అందరి అభిమానాన్ని చూరగొన్న ఖాదర్‌బాషా సన్మాన కార్యక్రమంలో మండల పరిధిలోని ఉపాధ్యాయులందరూ పాల్గొన్నారు.

నత్తనడకన రహదారి విస్తరణ పనులు

బాధిత రైతులకు
రెవెన్యూ సిబ్బంది వేధింపులు

బంగారుపాళ్యం : రెవెన్యూ సిబ్బంది నిర్వాకంతో జాతీయ రహదారి విస్తరణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. మండలంలో నూనెగుండ్లపల్లె నుంచి మొగిలి వరకు 18 గ్రామాల పరిధిలో వందలాది రైతులు భూములు కోల్పోతున్నారు. బాధిత రైతులకు నష్టపరిహారం పంపిణీ చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. బాధిత రైతులకు చెందిన భూములను కూడా సంబంధిత శాఖ గుర్తించి మార్కింగ్ కూడా ఇచ్చారు. కొందరు రైతుల వద్ద నుంచి అంగీకార పత్రాలను కూడా తీసుకున్నారు. చాలా మంది రైతులకు భూమి యాజమాన్య హక్కు, పట్టాదారు పాసు పుస్తకాలు, టెన్ వన్ అడంగల్, క్రయ విక్రయ పత్రాలు అన్ని ఉన్నప్పటికీ బీఫారం, పట్టా కాగితాలు తప్పకుండా ఇవ్వాలని కింది స్థాయి రెవెన్యూ సిబ్బంది రైతులను వేధింపులకు గురి చేస్తున్నారు. ఎప్పుడో 40 సంవత్సరాల క్రితం ఇచ్చిన పట్టా కాగితాలు బీఫారం లేకపోవడంతో నష్టపరిహారం నమోదుకు నోచుకోకుండా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించి బాధిత రైతులకు న్యాయం చేయాలని పలువురు రైతుల కోరుతున్నారు.

నష్ట పరిహారం కోసం ఎదురు చూస్తున్నాం



జాతీయ రహదారి విస్తరణలో ఏడాదికి రెండు పంటలు పండే భూములను కోల్పోతున్నాం. రికార్డుల పేరుతో రెవెన్యూ సిబ్బంది వేధిస్తున్నారు. ఇప్పటికే భూ యాజమాన్య హక్కు, పట్టాదారు పాసు పుస్తకం, టెన్ వన్ అడంగల్, 1బి, బ్యాంకు ఖాతా, ఆధార్ కార్డు నకలు సమర్పించినా మరిన్ని రికార్డులు కావాలని కోరుతున్నారు. దీంతో నష్టపరిహారం అందుతుందో లేదోనని అనుమానంగా ఉంది. జిల్లా అధికారులు జోక్యం చేసుకొని నష్టపరిహారాన్ని అందించాలని కోరుతున్నాం. **- తంగవడివేలు శెట్టి, రైతు**

అన్ని రికార్డులు సక్రమంగా ఉన్నా...



జాతీయ రహదారి విస్తరణలో సాగు భూమిని కోల్పోతున్నాం. ఉమ్మడి ఆస్తిని భాగపరిష్కారాల ద్వారా పంచుకున్నాం. అన్ని రికార్డులు సక్రమంగా అందించి నప్పటికీ నష్టపరిహారం పంపిణీ జాబితాలో పేర్ల నమోదు కోసం ఇబ్బందులు పడుతున్నాం. జిల్లా అధికారులు జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాం.
- చంద్రశేఖర్, బాధిత రైతు

ప్రమాదాల నివారణకు కృషి చేయండి





పెట్రోలు బంకుల యజమానులతో సమావేశమైన ఎస్ఐ, విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

బంగారుపాళ్యం : ప్రమాదాల నివారణ సామాజిక బాధ్యతగా భావించి కృషి చేద్దామని ఎస్ఐ నెట్టికంఠయ్య కోరారు. ఎస్పీ రాజశేఖరబాబు సూచనల మేరకు బుధవారం పెట్రోలు బంకుల యజమానులు, డిగ్రీ కళాశాల విద్యార్థులతో వేర్వేరుగా ప్రమాదాల నివారణపై సమీక్షా సమావేశాలు నిర్వహించారు. పెట్రోలు బంకుల యజమానులు సహకరించాలని కోరారు. విద్యార్థులు స్వచ్ఛందంగా ప్రమాదాల నివారణ కోసం పెట్రోలు బంకుల వద్ద వాహన దారులకు రోడ్డు భద్రత, రవాణా నిబంధనలను గురించి తెలియజేసి వారిలో చైతన్యం తీసుకురావాలని కోరారు. జిల్లాలోని పైలెట్ ప్రాజెక్టుగా బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్ పరిధిలో అమలు చేస్తున్న ఈ కార్యక్రమం విజయవంతమైతే రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసే ప్రతిపాదనలు ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పెట్రోలు బంకుల యజమానులు, సిబ్బంది, విద్యార్థులు, పోలీసు సిబ్బంది, సీపీవోలు పాల్గొన్నారు.

పశువైద్యాధికారికి ఘన సన్మానం



గంగవరం : మండలంలోని గండ్రాజుపల్లె వెటర్నరీలో జూనియర్ వెటర్నరీ ఆఫీసర్‌గా పని చేస్తూ పదవీ విరమణ పొందిన నేతాజీ బాబును పశుసంవర్ధక శాఖ సిబ్బంది ఘనంగా సన్మానించారు. బుధవారం వెటర్నరీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో గంగవరం వెటర్నరీ డాక్టర్ మదన్ నేతాజీ బాబు దంపతులకు శాలువ కప్పి, పూల మాల వేసి సన్మానించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కుప్పస్వామి, వరలక్ష్మీ, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయంపై అవగాహన



మాట్లాడుతున్న ఆత్మ ఇన్ చార్జ్ బషీర్‌అహ్మద్

పలమనేరు రూరల్ : పట్టణంలోని ఆత్మ కార్యాలయంలో సేంద్రియ వ్యవసాయంపై ఆత్మ ఇన్ చార్జ్ బషీర్ అహ్మద్ ఆత్మ సభ్యులకు బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మ తరఫున సేంద్రియ వ్యవసాయంపై శిక్షణా కార్యక్రమాలు, ప్రదర్శన క్షేత్రాలు నిర్వహిస్తామని, ఇందుకు రైతులు సహకరించాలని కోరారు. ఆత్మ ఛైర్మన్ మల్లీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ, అనుబంధ శాఖల లో ఉన్న పథకాలను ఆత్మ సభ్యులకు తెలియజేశారు. ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాసులు రెడ్డి ఉద్యానవన పథకాలను గురించి తెలిపారు.

స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీకి టీడీపీ నేతల అభినందన



పలమనేరు రూరల్ : అంతర్జాతీయ టెన్నిస్ క్రీడా పోటీల్లో పాల్గొని అమెరికాలో బంగారు పతకాన్ని సాధించిన చిత్తూరు స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ రామ్‌కుమార్‌ను బుధవారం పట్టణ టీడీపీ నాయకులు సన్మానించారు. పట్టణ టీడీపీ అధ్యక్షుడు సుధీర్, అమ్ములు, బీఆర్‌సీ కుమార్ తదితరులు డీఎస్పీని కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందించి అభినందించారు.

విద్యార్థినులకు నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ



శిక్షణలో పాల్గొన్న విద్యార్థినులు

గంగవరం : రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు నైపుణ్యాభివృద్ధిపై శిక్షణా తరగతులు నిర్వహించారు. విద్యార్థినులకు సాఫ్ట్‌వేర్, బ్యాంకింగ్, ఇతర ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించి నైపుణ్యాభివృద్ధి పెంచనున్నారు. ఈ శిక్షణను ట్రైనర్ మౌనిక నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ లోకనాథం, కరస్పాండెంట్ బాలసుందరం రెడ్డి, ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

మిలీనియం మార్చ్‌ను విజయవంతం చేయండి

కుప్పం : పాత పెన్షనX విధానం పునరుద్ధరణ కోసం విజయవాడలో సెప్టెంబర్ 1వ తేదీన జరిగే మిలీనియం మార్చ్‌ను విజయవంతం చేయాలని ఏపీసీపీఎస్‌ఈఏ నాయకులు పిలుపునిచ్చారు. ఎన్జీఓ హోంలో బుధవారం వారు సమావేశ మైయ్యారు. వారు మాట్లాడుతూ పాత పెన్షనX విధానాన్ని సాధించుకోవడానికి ఐక్య పోరాటమే శరణ్యమని పిలుపు నిచ్చారు ఏపీసీపీఎస్‌ఈఏ మండలాధ్యక్షుడు వెంకటరమణ, కార్యదర్శి పురుషోత్తం, ఉపాధ్యక్షులు రెడ్డిపూర్ణ, సూర్యప్రకాశX , జిలాణి, మహిళా విభాగం అధ్యక్షులు త్రివేణి, సుబ్రమణ్యం, సతీష్ నాయక్, కృష్ణమోహనX , సురేష్ పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుడికి సన్మానం



శాంతిపురం : రాళ్ళబూదుగూరు ఉన్నతపాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసి బదిలీపై వెళ్ళిన సుందరేష్‌ను బుధవారం స్థానిక ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. పాఠశాల కమిటీ చైర్మనX చలపతి, టీడీపీ పంచాయతీ అధ్యక్షుడు బసవరాజు ఆయనకు దుశ్శాలువ కప్పి గజమాల వేసి సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో నాణ్యమైన దిగుబడి



రామకుప్పం : రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని అలవర్చుకోవాలని, దీంతో అధిక దిగుబడి సాధ్యమని పలమనేరు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు బషీర్‌అహ్మద్ కోరారు. బుధవారం ఉన్సిగానిపల్లెలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంతో వాతావరణం కలుషితం కాకుండా ఉంటుందని, నాణ్యమైన, అధికమైన దిగుబడులు సాధ్యమన్నారు. అదేవిధంగా వ్యవసాయ శాఖ రైతులకు అందిస్తున్న ప్రోత్సాహకాలను వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి షణ్ముగం, విస్తరణాధికారి శివశంకర్, ఏంసీఈవోలు పాల్గొన్నారు.

వెంకటరత్నానికి శ్రీకృష్ణదేవరాయుల జాతీయ పురస్కారం



రామకుప్పం : తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా చిత్తూరు లలిత కళాసాగర్ సాంస్కృతిక సంస్థ రామకుప్పం మండలం చెల్దిగానిపల్లె ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు కోఠారి వెంకటరత్నంకు శ్రీకృష్ణ దేవరా యుల జాతీయ పురస్కారాన్ని అందించింది. అంతర్జాతీయ తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా చిత్తూరులో జరిగిన కార్యక్రమంలో మద్రాసు విశ్వవిద్యాలయం, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, ద్రావిడ విశ్వవిద్యాలయం ఆచార్యులు మాడభూషి సంపద్, బాలసుబ్రమణ్యం, అరుణాచాలం, సంస్థ ప్రతినిధి మద్రిపూడి దేవేంద్రరావు చేతుల మీదుగా వెంకటరత్నం ఈ పురస్కారాన్ని అందుకున్నారు. వెంకటరత్నంను ప్రధానోపాధ్యాయుడు నందగోపాల్‌రెడ్డి, సహచర ఉపాధ్యాయులు అభినందించారు.

ఉపాధ్యాయులకు ఘన సన్మానం



వి.కోట : పాముగానిపల్లె ఉన్నత పాఠశాలలో పని చేస్తూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయురాలు సుమలత, ఉపాధ్యాయులు అమృతవేణి, నాదముని, నూరుల్లా, మణిలు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సభ్యులు దామోదరనాయుడు, పాఠశాల కమిటీ సభ్యులు బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. పాఠశాల అభివృద్ధికి వారు చేసిన కృషి మరువలేనిదన్నారు.

హెల్మెట్ వాడి ఆదర్శంగా నిలవాలి

శాంతిపురం : అధికారులు, ప్రజాప్రతినిధులు ద్విచక్ర వాహనంలో వెళ్ళేటప్పుడు హెల్మెట్ వాడి పది మందికి ఆదర్శంగా నిలవాలని రాళ్ళబూదుగూరు ఎస్ఐ వెంకటశివ అన్నారు. బుధవారం రాళ్ళబూదుగూరు పంచాయతీ కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనంలో వెళ్ళేటప్పుడు చాలా మంది అధికారులు, ప్రజాప్రతినిధులు హెల్మెట్ వాడడం లేదని, అదే మార్గాన్ని పిల్లలు, ఇతరులు కూడా అవలంభిస్తున్నారన్నారు. అలా కాకుండా పది మందికి సేవలు చేసే అధికారులు, ప్రజాప్రతినిధులు హెల్మెట్ వాడాలని సూచించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచX చెంగారెడ్డి, బసవరాజు, మురళి, కార్యదర్శి వనితారెడ్డి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చదునవుతున్న చెరువు..!





పలార్లపల్లి సమీపంలో కుంటను చదును చేయడానికి వేసిన మట్టికుప్పలు, కుంటలోని నీటిని సైతం కప్పేస్తూ ట్రాక్టర్ ద్వారా కుమ్మరిస్తున్న మట్టి

కుప్పం : వానలు పడలేదని వగచిపోయారు. భూగర్భ జలాలు అట్టడుగుకు జారిపోతున్నాయంటూ గగ్గోలు పెట్టారు. చేలు బీడుపెట్టి, అప్పులు చేసి పెట్టిన కొద్దిపాటి పంట కూడా నిలువునా ఎండిపోతుంటే చూసి కన్నీళ్లు కార్చారు. ఇప్పుడేం చేస్తున్నారు? కొద్దిపాటి వానలు కురిసి, అంతో ఇంతో నీరు నిండిన చెరువులను పూడ్చేస్తున్నారు. అక్రమార్కులు కొందరు మట్టికుప్పలు తెచ్చి పోస్తూ, చదును చేసి కబ్జాలకు పాల్పడుతున్నారు. నిరోధించాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారు.

కుప్పం నియోజకవర్గంలో ఈమధ్య కురిసన వానలకు చెరువులు, కుంటలు నిండాయి. భూగర్భ జలాలు కాస్తంత పెరిగి, ఎండిపోతున్న బోర్లు కొన్ని జల కళ సంతరించుకున్నాయి. తాగడానికి గుక్కెడు నీళ్ల, సాగుకు ఒకట్రెండు తడులు అక్కరకొస్తున్నాయి. కాసింత స్థలం కనిపిస్తే కర్చీఫ్ వేసేసే కొందరు అక్రమార్కులు చెలరేగిపోతున్నారు. చెరువులు, కుంటలను కబ్జా చేసేస్తున్నారు. ఏకంగా చెరువుల్లో ఉన్న నీళ్లపైనే మట్టి కుప్పలు పోస్తూ ఆక్రమించేస్తున్నారు. ఇదేమని ప్రశ్నించే సాహసం అధికారులు చేయడం లేదు. కుప్పం మండలం పలార్లపల్లి మీపంలోని ఓ కుంట ఇలాగే అక్రమార్కుల పాలబడి కబ్జాకు గురవుతోంది. కుప్పం-పరమసముద్రం మార్గంలో నిర్మాణంలో ఉన్న చంద్రన్న కాలనీ దాటిన తర్వాత పలార్లపల్లి సమీపంలో ఈ కుంట ఉంది. నిజానికి ఒకప్పుడిది ఒక పెద్ద చెరువు. అక్రమార్కులు ఆక్రమణ చేసుకుంటూ పోగా, ప్రస్తుతం కుంట స్థాయికి కుంచించుకు పోయింది. ఈ కుంటలో ఇటీవల కురిసిన వర్షాలకు కొంత నీరు చేరింది. ఇప్పుడీ కుంటమీద కబ్జాదారుల కన్ను పడింది. రెండుమూడు రోజులుగా కుంటను చదును చేసి అక్రమించే ప్రయత్నాలు జోరుగా సాగుతున్నాయి. సమీప ప్రాంతాల నుంచి ట్రాక్టర్లతో మన్ను తెచ్చి రోడ్డుకు సమీపంలో ఉన్న కుంటలో వేస్తున్నారు. రోడ్డుకు ఆనుకుని ఉన్న కుంటను ఆవైపు నుంచే ఆక్రమిస్తూ వస్తున్నారు. ట్రాక్టర్ల కొద్దీ మన్ను తెచ్చి కొద్దికొద్దిగా కుంటలో వేస్తూ చదును చేసుకుంటూ పోతున్నారు. చివరకు నీళ్లె నిలిచిన ప్రాంతంలో సైతం మట్టికుప్పలు అధికంగా డంప్ చేస్తూ కుంట మొత్తాన్నీ కబ్జా చేస్తున్నారు. ఈ కుంట కుప్పానికి కూతవేటు దూరంలో అంటే ప్రసిద్ధమైన బేటరాయస్వామి కొండ మార్గంలో రోడ్డుకు ఆనుకునే ఉంది. దీనికి అత్యంత సమీపంలో చంద్రన్న కాలనీ పేరుతో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద పక్కాగృహాల నిర్మాణం వేగంగా సాగుతోంది. తహసీల్దారు మొదలు, వీఆర్వోల దాకా ఈ మార్గంలో తరచూ రాకపోకలు సాగిస్తుంటారు. మరి వారికి ఒక కుంట కబ్జాకు గురవుతుంటే ఎందుకు పట్టలేదో తెలియదు. ఇక నీటిపారుదల శాఖ అధికారులు నిద్ర పోతున్నారు. నీరు-మీరు, చెట్టు-ప్రగతి, పంట సంజీవిని పనులు అంటూ జల సంరక్షణ పనులు ప్రభుత్వం ఓ పక్క జోరమీద సాగిస్తోంది. జల సంరక్షణ కోసం లక్షలు, కాదంటే కోట్లు వ్యయం చేస్తోంది. ఇటువంటి సమయంలో ఏకంగా నీళ్ల నిలిచిన ఓ కుంట అక్రమార్కుల పాలవుతుంటే, నీటిపారుదల శాఖ అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం పలు ఆరోపణలకు తావిస్తోంది. ఇకనైనా కుంట పరిరక్షణకు అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

నీళ్లుండగానే పూడ్చేస్తున్న అక్రమార్కులు

న్యాయం చేసే వరకూ నిరసన



మోకాళ్ళపై నిరసన వ్యక్తం చేస్తున్న బోధనేతర సిబ్బంది

గుడుపల్లె : తమకు న్యాయం జరిగే వరకు నిరసన కొనసాగుతుందని ద్రావిడ యూనివర్సిటీ బోధనేతర సిబ్బంది పేర్కొన్నారు. బుధవారం బోధనేతర సిబ్బంది మెయినX గేట్ ఎదుట మోకాళ్ళపై నిలబడి నినాదాలతో హోరెత్తించారు. బోధనేతర సిబ్బందిపై అధికారులు చిన్నచూపు చూస్తున్నారని వాపోయారు. అక్రమార్గంలో 34 మంది ఉద్యోగాలు పొంది పెద్దపెద్ద జీతాలు తీసుకుంటున్నారన్నారు. చాలీచాలని జీతాలతో తాము పనిచేస్తున్నా అధికారులు తమ సమస్యలను పరిష్కరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు నిరసన తెలుపుతామన్నారు. కార్యక్రమంలో బోధనేతర సిబ్బంది శ్రీనివాసులు, మదినవళ్ళి, లక్ష్మీనారాయణ, శ్రీరాములు, త్యాగరాజులు, చంద్రశేఖర్, మణి, జానుబాషా, సుధాకర్, రమేష్ పాల్గొన్నారు.

సిద్ధేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

బైరెడ్డిపల్లె : మండలంలోని రామనపల్లెలో సిద్ధేశ్వర స్వామి ఆలయ కుంభాభిషేక ఉత్సవాల్లో భాగంగా బుధవారం గంగపూజ, గోపూజ, గణపతి పూజ, రక్షాబంధనం, కలశ స్థాపన, అగ్ని ప్రతిష్ఠ, ప్రధాన హోమం నిర్వహించారు. గురువారం రుద్రాభిషేకం, కుంభాభిషేకం, భక్తుల తలపై టెంకాయలు కొట్టే కార్యక్రమం జరుగుతుందని ఆలయ ధర్మకర్త బలరామ్ తెలిపారు.

బ్రహ్మయ్యకు డాక్టరేట్ ప్రదానం



గుడుపల్లె : ద్రావిడ విశ్వవిద్యాలయం దూర విద్యా విభాగంలో బ్రహ్మయ్య "ఎఫెక్టివ్ నెస్ ఆఫ్ మాథమ్యాటికల్ ఎబిలిటీ అండ్ రీజనింగ్ ఆనX మాథమ్యాటిక్స్ అచీవ్‌మెంట్ ఆఫ్ సెంకడరీ స్కూల్ స్టూడెంట్స్" అనే అంశంపై పరిశోధనకుగాను వర్శిటీ డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ నాగేశ్వరావు తెలిపారు. డాక్టరేట్ పొందిన బ్రహ్మయ్యను అధ్యాపకులు, పరిశోధకులు అభినందించారు.

పేదలకు ఇంటి స్థలాలు పంపిణీ చేయండి

రామకుప్పం : మండల పరిధిలోని ముద్దనపల్లెలో నిరుపేదలకు ఇళ్ళ స్థలాలు పంపిణీ చేయాలని సర్పంచX ధనలక్ష్మి కోరారు. గ్రామంలో 150 కుటుంబాల వారు ఇళ్ళ స్థలాలు లేకుండా ఏళ్ళుగా ఇబ్బందులకు గురవుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో ఉన్న మేత బీడు భూమిని సర్వే చేయించి, ఆ భూముల్లో పేదలకు ఇళ్ళ స్థలాలివ్వాలని ఆమె కోరుతున్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 4



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. పెద్దల ఆరోగ్యం కొంత కలవరపెడుతుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బోధన, రవాణా రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సాంకేతిక కోర్సుల్లో చేరేందుకు చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కీలక సమాచారం అందుకుంటారు.



మిథునరాశి: (మే21-జూన్21): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఇంటికి అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్యం కలవరపెడుతుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు, సంభాషణలు ఉల్లాసం కలిగిస్తాయి. భాగస్వామ్యాలు లాభిస్తాయి. విలువైన డాక్యుమెంట్లు కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, సేవల రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశాలున్నాయి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఎంతో కాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. ఇంట్లో వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబ వ్యవహారాల కారణంగా అ శాంతికి గురవుతారు



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): విద్యార్థులకు శుభప్రదం. విలువైన పత్రాలు అందుకుంటారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. రవాణా, బోధన రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. అదనపు ఆదాయం సమకూర్చుకుంటారు. బ్యాంకులు, చిట్‌ఫండ్‌ల రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. కొత్త వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయగలుగుతారు. కళలు, సాహిత్యం, బోధన రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పైచదువులు, విదేశీ ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రుణాలు మంజూరవుతాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. గతం గుర్తు చేసుకుంటారు. ఆరోగ్యం మందగించే అవకాశం ఉంది.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. వేడుకల్లో బంధుమిత్రులను కలుసుకుంటారు. షాపింగ్‌కు అనుకూలం. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

నేడు, రేపు జాబ్‌మేళా

చిత్తూరు కలెక్టరేట్: ఎస్వీయూ మెయిన్‌గేట్ వద్దనున్న తమ సంస్థ కార్యాలయంలో గురు, శుక్రవారాల్లో జాబ్‌మేళా నిర్వహిస్తామని ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు మేనేజరు ఆర్.లోకనాథం బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఐటీఐ మెకానికల్ లేదా ఎలక్ట్రికల్ ట్రేడ్‌లో ఉత్తీర్ణులై, 18-24 ఏళ్లున్న యువతులు అర్హులన్నారు. ఎంపికైన వారికి శ్రీసిటీలో ఉద్యోగవకాశాలు కల్పిస్తామన్నారు. వివరాలకు నెం.950502 3016, 9676165850లను సంప్రదించాలని ఆయన కోరారు.

నేడు ఏర్పేడులో..

ఏర్పేడు: ఏర్పేడు మండల పరిషత్X కార్యాలయంలో గురువారం జాబ్‌మేళా నిర్వహించనున్నట్టు ఏపీఎం గంగయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీసిటీ, సత్యవేడులోని స్మార్ట్ మొబైల్ కంపెనీలలో మహిళలకు 300 ఉద్యోగాలు ఉన్నాయన్నారు. వీటికి 18-27 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళలు అర్హులన్నారు. పదో తరగతి ఉత్తీర్ణత, లేదా ఇంటర్, డిగ్రీ ఉత్తీర్ణత, లేదా తప్పిన వారు హాజరు కావచ్చని తెలిపారు. ఎంపికైన వారికి రూ.9 వేల జీతంతో పాటు గ్రాట్యుటీ, పీఎఫ్, బోనస్, ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తారని తెలిపారు. విద్యార్హత, ఆధార్‌కార్డు, రేషనX కార్డు, పాస్ పోర్టుసైజు ఫొటో తీసుకురావాలని ఆయన సూచించారు.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.2.8 కోట్లు

ఆంధ్రజ్యోతి, తిరుమల: తిరుమలేశుడికి హుండీ ద్వారా రూ.2.8 కోట్ల ఆదాయం లభించింది. మంగళవారం వచ్చిన కానుకలను బుధవారం లెక్కించగా ఈ మేరకు ఆదాయం సమకూరిందని టీటీడీ అధికారులు ప్రకటించారు. ఇక, టీటీడీ ఆధ్వర్యంలో అమలవుతున్న వివిధ పథకాలకు బుధవారం పలువురు దాతలు రూ. 27 లక్షలు వితరణ చేశారు. నిత్యాన్న ప్రసాదానికి రూ. 12.22 లక్షలు, గోసంరక్షణకు రూ.11.69 లక్షలు, బర్డుకు రూ.2 లక్షలు, ప్రాణదానానికి రూ.1.12 లక్షలు, విద్యాదానానికి రూ.లక్ష చొప్పున అందజేశారు.

మార్కెట్ ధరలు

తిరుపతి బులియన్

24 క్యారెట్ల అపరంజి	**బంగారు**
10గ్రాముల ధర	రూ.30,610
22 క్యారెట్ల ఆర్నమెంటు	**బంగారు**
గ్రాము ధర	రూ.2,824
రిటైల్ వెండి గ్రాము ధర	రూ.43.00

మదనపల్లెలో

పట్టుగూళ్ల ధరలు

కనిష్ఠం	350.10
గరిష్ఠం	428.30
సగటు	397.30

టమోటా ధరలు

మొదటి రకం	
కనిష్ఠం	12.00
గరిష్ఠం	20.80
రెండో రకం	
కనిష్ఠం	5.00
గరిష్ఠం	11.00



కోడిగుడ్లు (నెక్)

రైతు గేటు ధర-చిత్తూరు (వందగుడ్లు)	365.00
చెన్నై	: 372.00

కరాటే మాస్టర్లు అంకితభావంతో పనిచేయాలి

ఇన్‌చార్జి డీఈవో శామ్యూల్



కరాటే మాస్టర్లకు నియామక ఉత్తర్వులను అందజేస్తున్న ఇన్‌చార్జి డీఈవో శామ్యూల్

చిత్తూరు సిటీ: కరాటే మాస్టర్లు అంకితభావంతో పనిచేయాలని ఇన్‌చార్జి డీఈవో శామ్యూల్ కోరారు. జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో బాలికల ఆత్మరక్షణ కోసం కరాటే శిక్షణను ప్రారంభిస్తున్న విషయం విదితమే. ఇందులో భాగంగా ఎంపికైన కరాటే మాస్టర్లకు బుధవారం ఇన్‌చార్జి డీఈవో శామ్యూల్ నియామక ఉత్తర్వులను అందజేశారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 600 హైస్కూళ్లలో కరాటే శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందుకు గాను తొలివిడత 82 మంది మాస్టర్లను ఎంపిక చేశామని పేర్కొన్నారు. రోజుకు రెండు గంటల వంతున వారానికి 12 గంటల పాటు మాస్టర్లు కరాటే నేర్పించాల్సి ఉందన్నారు. దీనికి సంబంధించి ఒక్కో మాస్టర్‌కు నెలకు రూ.10వేల జీతం, రూ.2వేల రవాణా భత్యాన్ని అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఎఫ్ఏవో అమృతవల్లి, ఏఎంవో లోకనాథం, శివ తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు డీవైఈవోగా విజయేందరరావు



డీవైఈవోకు పలుసంఘాల నాయకుల అభినందన

చిత్తూరు సిటీ: చిత్తూరు డీవైఈవోగా సి.విజయేందరరావు బుధవారం బాధ్యతలను స్వీకరించారు. కృష్ణా జిల్లా విద్యాశాఖ కార్యాలయ ఏడీగా పనిచేస్తున్న ఆయన్ను ప్రభుత్వం జిల్లాకు బదిలీ చేసింది. ఈ సందర్భంగా పీఆర్‌టీయూ, స్కూల్‌అసిస్టెంట్స్, హెడ్మాస్టర్స్ అసోసియేషన్ తదితర సంఘాల నేతలు డీవైఈవోను కలసి అభినందించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ప్రకాష్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గిరిప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ విజయభాస్కర్‌రెడ్డి, నాయకులు ఫయాజ్ అహ్మద్, సోము, మోహన్‌సింగ్, స్కూల్ అసిస్టెంట్స్, హెచ్ఎంల అసోసియేషన్ల నేతలు నరోత్తమరెడ్డి, త్యాగరాజులు నాయుడు, ప్రసాద్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఆరుగురు సహకార శాఖ

ఇన్‌స్పెక్టర్లకు పదోన్నతులు

చిత్తూరు కలెక్టరేట్: సహకార శాఖలో జోనX -4 పరిధిలో పనిచేస్తున్న ఆరుగురు కో-ఆపరేటివ్ జూనియర్ ఇన్‌స్పెక్టర్లకు సీనియర్ ఇన్‌స్పెక్టర్లుగా పదోన్నతి లభించింది. ఈ మేరకు బుధవారం రాష్ట్ర సహకార శాఖ కమిషనర్ జె.మురళి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు.. వైఎస్ఆర్ కడప జిల్లాలో పనిచేస్తున్న పి.విశ్వనాథం చిత్తూరు డివిజన్ కార్యాలయం, ఇదే జిల్లాకు చెందిన సీవీఆర్ శంకరన్ చిత్తూరు సబ్‌డివిజనల్ కార్యాలయం, కర్నూలులో పనిచేస్తున్న బి.రామేశ్వరి అదే జిల్లా డివిజనల్ కార్యాలయం, చిత్తూరులో పనిచేస్తున్న డి.ఆనందకుమార్, ఎన్.వి.హరికృష్ణ స్థానిక సబ్‌డివిజనల్ కార్యాలయం, అనంతపురంలో పనిచేస్తున్న ఎం.పృథ్వీకృష్ణ అదే జిల్లా సహకార శాఖాధికారి కార్యాలయానికి బదిలీ అయ్యారు. కాగా, వీరందరికీ తాత్కాలిక పద్ధతిన పదోన్నతి కల్పించి ఖాళీ పోస్టులో నియమిస్తున్నట్లు సహకార శాఖ కమిషనర్ పేర్కొన్నారు.

శాస్త్రీయ పద్ధతుల్లో పశువుల పెంపకం లాభదాయకం



శిక్షణ ఇస్తున్న సురేష్‌బాబు

తిరుపతి (రూరల్): శాస్త్రీయ పద్ధతుల్లో గొర్రెలు, మేకలులాంటి పశువుల పెంపకం ద్వారా రైతులకు లాభదాయకమని శ్రీవేంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయం లైవ్‌స్టాక్ ప్రొడక్షన్ మేనేజ్‌మెంట్ ఆచార్యులు డాక్టర్ జె.సురేష్, పశువైద్య విజ్ఞాన శిక్షణా కేంద్రం కో-ఆర్డినేటర్ డాక్టర్ టి.శోభామణి సూచించారు. 'వ్యాపార సరళిలో గొర్రెలు - మేకలు పెంపకం' అనే అంశంపై రైతులకు ఎస్వీ వెటర్నరీ వర్శిటీ నిరంతర పశువైద్య విజ్ఞాన శిక్షణ కేంద్రం బుధవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించింది. పశుగ్రాసాలు, పోషణ, దాణా తయారీ, గర్భకోశ వ్యాధులు, పరాన్న జీవులు, సూక్ష్మజీవుల వల్ల కలిగే వ్యాధులు, నియంత్రణ పద్ధతులపై రైతులకు పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ తరగతులకు అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాల నుంచి రైతులు హాజరయ్యారు. వర్శిటీ ఆచార్యులు డాక్టర్ టి.దేవసేన, డాక్టర్ వీరబ్రహ్మయ్య, డాక్టర్ ఆర్.వేణు, డాక్టర్ టి.రంగమ్మ, డాక్టర్ డి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రేపు ఎస్వీ వేద విజ్ఞానపీఠం 125వ స్నాతకోత్సవం

తిరుమల: తిరుమలలోని ధర్మగిరి శ్రీవేంకటేశ్వర వేద విజ్ఞానపీఠం 125వ స్నాతకోత్సవం శుక్రవారం ఘనంగా జరుగనుంది. వేదాలు, ఆగమాలు, స్మార్థం, దివ్య ప్రబంధ విభాగాలకు చెందిన మొత్తం 76 మంది విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేయనున్నారు. ఉదయం 9.30 గంటలకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించేలా అధికారులు ప్రణాళికలు రూపొందించుకున్నారు. టీటీడీ పెద్దజీయర్, ఇతర ఉన్నతాధికారులు, ఎస్వీ వేద విజ్ఞాన పీఠం ప్రిన్స్‌పాల్ కేఎస్ఎస్ అవధాని ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి.

పారామెడికల్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

చిత్తూరు టౌన్: జిల్లాలోని గుర్తింపు పొందిన కళాశాలల్లో పారా మెడికల్ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డీఎంఅండ్‌హెచ్‌వో విజయగౌరి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2017-18 విద్యా సంవత్సరానికి సంబంధించి డీఎంపీహెచ్ఏ(పు), డీఎంఎల్‌టీ, డీవోఏ, డయాలసిస్, డీఆర్ఈఎస్‌టీ, డీఎంఎస్‌టీ, డీఆర్‌జీఏ, డీడీఆర్ఏ, డీసీఏఆర్, డీఐవో, డీసీఏటీహెచ్, డీఈసీజీ, డీఏఎన్ఎస్, డీఏఎం, డీఎఫ్ఎంసీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన, ముఖ్యంగా బైపీసీ విద్యార్థులకు ప్రాధాన్యత ఉంటుందని వివరించారు. ఈ ఏడాది జూలై 1వతేదీ నాటికి 16 ఏళ్లు నిండిన విద్యార్థులు సెప్టెంబర్ 5లోపు డీఎంహెచ్‌వో కార్యాలయానికి దరఖాస్తులు పంపాలని కోరారు. www.appmb.org.in, http://dme.ap.nic.in, www.appmb.co.in నుంచి దరఖాస్తులు పొందవచ్చని సూచించారు.

కళాశాలల వివరాలివీ..

- అనూ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పారామెడికల్ సైన్స్, తిరుపతి.
- పీఈఎస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్, కుప్పం.
- సెంట్రల్ మెడికల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెథాలజీ, పలమనేరు.
- ఛార్లెస్‌పాల్ స్కూల్ ఆఫ్ పారామెడికల్ టెక్నాలజీ, పలమనేరు.
- పద్మావతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎంఎల్‌టీ, పలమనేరు.
- శ్రీవాణి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎంపీహెచ్‌డబ్ల్యు(మెనX), పలమనేరు.

రాష్ట్రపతి పర్యటన ఖరారు

అధికారులు పారదర్శకంగా విధులు నిర్వర్తించాలి ● కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న



ఏర్పాట్లపై అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ ప్రద్యుమ్న

తిరుపతి (జీవకోన): రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ తిరుమల తిరుపతి పర్యటన అధికారికంగా ఖరారైందని కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న తెలిపారు. పర్యటన ఏర్పాట్లపై తిరుపతి సబ్‌కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబరు 1, 2 తేదీల్లో రాష్ట్రపతి పర్యటించనున్నారని, అధికారులు ఎటువంటి పొరపాట్లు జరగకుండా విధులు నిర్వహించాలని చెప్పారు. రాష్ట్రపతితో పాటు గవర్నర్, ముఖ్యమంత్రి సైతం హాజరవుతారన్నారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, తుడా ఆధ్వర్యంలో విమానాశ్రయం సుందరీకరణ పనులు చేపట్టాలని అన్నారు. అంబులెన్స్, ఫైర్ వాహనాలను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. తిరుమలలో రాష్ట్రపతి బస సమయంలో లైజాన్ ఆఫీసర్లుగా సంబంధిత తహసీల్దార్లు ఉండాలన్నారు. పార్కింగ్‌కు సంబంధించి పోలీసుల ఆధ్వర్యంలో అనుమతిస్తామని తెలిపారు. అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ప్రత్యేక శ్రద్ధతో రాష్ట్రపతి పర్యటనను పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలో టీటీడీ జేఈవో పోలా భాస్కర్, అర్బన్ ఎస్పీ అభిషేక్ మహంతి, జిల్లా సంయుక్త కలెక్టర్ శ్రీగిరీషా, జేసీ-2 చంద్రమౌళి, సబ్‌కలెక్టర్ నిషాంత్‌కుమార్, ట్రైనీ కలెక్టర్ కీర్తి, డీఆర్‌వో రజియాబేగం, చిత్తూరు ఆర్డీవో కోదండరామిరెడ్డి, డీఆర్‌డీఏ పీడీ రవిప్రకాష్‌రెడ్డి, డ్వామా పీడీ కూర్మానంద్, పరిశ్రమలశాఖ జీఎం అనిల్‌కుమార్ రెడ్డి, డీసీహెచ్ సరళ, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రపతి పర్యటన ఇలా..

రాష్ట్రపతి 1వ తేదీ మధ్యాహ్నం 3:15 గంటలకు తిరుపతి విమానాశ్రయం చేరుకుని 3:35 గంటల నుంచి సాయంత్రం 4వరకు తిరుచానూరు పద్మావతీ అమ్మవారిని దర్శించుకుంటారని కలెక్టర్ తెలిపారు. 4:20 గంటల నుంచి 4:40 వరకు స్విమ్స్ ఆస్పత్రి ఆవరణలో శ్రీపద్మావతీ మహిళా మెడికల్ కళాశాల ఆస్పత్రి భవనాన్ని ప్రారంభిస్తారు. అనంతరం 4:50 నుంచి 6వరకు శ్రీవేంకటేశ్వరా ఆర్ట్స్ కళాశాలలో రాష్ట్రపతికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున పౌరసన్మానం జరుగుతుంది. ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో కొత్తపాళెం వద్ద రూ.25 కోట్లతో ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ నైపుణ్యాభివృద్ధి శిక్షణ సంస్థకు రాష్ట్రపతి శంకుస్థాపన చేస్తారు. భూ కొనుగోలు పథకం ద్వారా తంబళ్లపల్లి, వాయల్పాడుకు చెందిన ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు 120 ఎకరాలు అందజేస్తారు. స్టాండప్ ఇండియా కార్యక్రమం ద్వారా ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు రాష్ట్రపతి చేతులమీదుగా వివిధ యూనిట్ల పంపిణీ జరుగుతుంది. అనంతరం శిల్పారామం వద్ద సీఎం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న విందులో రాష్ట్రపతి, జిల్లా ప్రముఖులు పాల్గొంటారు. విందు అనంతరం రాష్ట్రపతి తిరుమల వెళతారు. 2వ తేదీ ఉదయం స్వామిని దర్శించుకుని 10 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని న్యూఢిల్లీ బయలుదేరి వెళతారని కలెక్టర్ తెలిపారు.

ముంబైలో వర్షం ఎఫెక్ట్

పలు రైళ్ల రద్దు..

- తిరుపతి, రేణిగుంట రైల్వే జంక్షన్లలో ప్రయాణికుల ఇక్కట్లు
- అన్నప్రసాదాలు పంపిణీ చేసిన రైల్వే ఉద్యోగులు



రేణిగుంట రైల్వేస్టేషన్‌లో టికెట్లు రద్ద చేసుకోవడానికి నిరీక్షిస్తున్న ప్రయాణికులు

తిరుపతి (ఆటోనగర్): మహారాష్ట్రలో భారీ వర్షం కారణంగా ముంబై రైల్వేస్టేషన్ లోకి నీరు చేరడంతో కేరళ-తమిళనాడు నుంచి ముంబైకి వెళ్లే పలు ఎక్స్‌ప్రెస్, సూపర్‌ఫాస్ట్ రైళ్లను అధికారులు రద్దు చేశారు. దీంతో తిరుపతి, రేణిగుంట రైల్వే జంక్షన్లలో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. రేణిగుంట, తిరుపతి, చిత్తూరు, కాట్పాడిల మీదుగా కన్యాకుమారి వరకు వెళ్లే జయంతి జనతా ఎక్స్‌ప్రెస్(16381) రద్దు చేసినట్లు సమాచారం. బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు తిరుపతికి చేరుకోవాల్సిన ఈ ఎక్స్‌ప్రెస్ రాత్రి 12 గంటల వరకు రాలేదని అధికారవర్గాలు తెలిపాయి. ముంబై-చెన్నైల మధ్య నడుస్తున్న ఎక్స్‌ప్రెస్, సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లను అధికారులు రద్దు చేశారు. దీంతో మంగళవారం ముంబై నుంచి చెన్నైకి బయలుదేరాల్సిన 12163 సూపర్‌ఫాస్ట్, 11041 ఎక్స్‌ప్రెస్, రాత్రి బయలుదేరాల్సిన ముంబై మెయిల్ నిర్ణీత సమయానికి రాలేదని రేణిగుంట రైల్వే అధికారులు తెలిపారు. బుధవారం నాగర్‌కోయిల్ నుంచి ముంబైకి వెళ్లు బాలాజీ ఎక్స్‌ప్రెస్, చెన్నై సెంట్రల్ నుంచి ముంబైకి బయలుదేరాల్సిన 11042 ముంబై మెయిల్ నిర్ణీత సమయానికి రేణిగుంట రైల్వే జంక్షన్ కు చేరుకోలేదని అధికారులు తెలిపారు. తిరుమలకు వచ్చిన భక్తులు బుధవారం తిరిగి ముంబైకి వెళ్లడానికి రైళ్లు రాకపోవడంతో వారు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. భక్తుల ఆందోళన గుర్తించి తిరుపతి రైల్వేస్టేషన్ లైజాన్ అధికారి కుప్పాల సత్యనారాయణ, టీటీడీ జేఈవో పోలా భాస్కర్‌తో చర్చించి తిరుపతి, రేణిగుంట రైల్వేస్టేషన్లలోని ప్రయాణికులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. ముంబై రైల్వేస్టేషన్‌లో రైలు పట్టాలపై నీటిమట్టం తగ్గిన అనంతరం రైళ్ల రాకపోకలను పునరుద్ధరిస్తారని అధికారులు తెలిపారు. గురువారం ఈ మార్గంలో రైళ్లు ఆలస్యంగా నడుస్తాయన్నారు. టికెట్లు రద్దు చేసుకున్న ప్రయాణికులకు టికెట్ మొత్తాన్ని చెల్లించారు. స్టేషన్ మేనేజరు సుబోధ్‌మిత్ర, సీసీఐ వెంకటేశ్వర్లు, కమర్షియల్ అధికారి నాగేశ్వరరెడ్డి, ఉద్యోగులు చైతన్య, టీవీరావు, విశ్వేశ్వరరెడ్డి, రాజు తదితరులు రైల్వే ప్రయాణికులకు అవసరమైన సేవలందించి పర్యవేక్షించారు.

కాగడా వెలుగే ఆర్టీసీ కార్మికులకు అండ

ఎన్ఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు



ఎన్ఎంయూ సమావేశంలో ఐక్యత అభివాదం చేస్తున్న నాయకులు

తిరుపతి (యశోదనగర్): నేషనల్ మజ్దూర్ యూనియన్ కాగడా వెలుగుతోనే కార్మికుల సంక్షేమం, హక్కుల సాధన సాధ్యమయ్యాయని ఎన్ఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం స్థానిక యూత్ హాస్టల్‌లో ఎన్ఎంయూ రీజనల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన శ్రీనివాసరావు మాట్లాడుతూ దివంగత నేత రామ్మోహన్‌రావు 1967లో కార్మికుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ఎన్ఎంయూ స్థాపించారన్నారు. అప్పటి నుంచి ఆర్టీసీ కార్మికుల సంక్షేమం కోసం తమ సంఘం అలుపెరగని పోరాటం చేస్తోందన్నారు. ఎస్ఆర్‌బీఎస్, సీసీఎస్, ఎస్‌బీటీ వంటి పలు సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిన ఘనత ఎన్ఎంయూకే దక్కుతుందన్నారు. ఎన్ఎంయూ సిద్ధాంతాలు, క్రమశిక్షణకు ఆకర్షితులై ఎంప్లాయీస్ యూనియన్ నుంచి సుమారు 200 మంది చేరడం సంతోషకరమన్నారు. రాష్ట్రం విడిపోయాక విజయవాడలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మించి కార్మికులకు మెరుగైన వైద్యం అందించడంలో కీలకపాత్ర తమదేనని చెప్పారు. జిల్లాలో ఎన్ఎంయూ సభ్యత్వం పెరిగిందని, ఇందుకు కృషి చేసిన ప్రతి కార్మికుడికి కృతజ్ఞతలు తెలియచేశారు. కార్యదర్శి బీఎస్‌బాబు మాట్లాడుతూ ఎన్ఎంయూ స్వర్ణోత్సవ వేడుకల్లో తాము భాగస్వామ్యం కావడం గర్వకారణంగా ఉందన్నారు. సమావేశంలో అర్జున్, ఎన్ఎంయూ అధ్యక్షుడు చల్లా చంద్రయ్య, నాయకులు వెంకటేశ్వర్లు, శ్రీకర్‌రెడ్డి, రమణరావు, జీవీ మణి, ఎంకే రావు, అల్లయ్య, ఎల్‌వీ కుమార్, జ్యోతియాదవ్, సురేంద్ర, 14 డిపోల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

పర్యావరణ సమస్యలతో జీవజాతుల మనుగడ ప్రశ్నార్థకం

ఎస్వీయూ మాజీ వీసీ ప్రొఫెసర్ రాజేంద్ర



సదస్సులో మాట్లాడుతున్న ఎస్వీయూ మాజీ వీసీ రాజేంద్ర

తిరుపతి (విశ్వవిద్యాలయాలు): పర్యావరణ సమస్యలతో మన దేశంలో జీవజాతుల మనుగడే ప్రశ్నార్థకంగా మారుతోందని ఎస్వీయూనివర్సిటీ మాజీ వీసీ ప్రొఫెసర్ రాజేంద్ర పేర్కొన్నారు. జీవవైవిధ్య పరిరక్షణ - పర్యావరణ సమస్యలు అనే అంశంపై వర్సిటీ జువాలజీ విభాగం బుధవారం సెనేట్ హాల్‌లో నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సులో ఆయన మాట్లాడారు. పర్యావరణం అనేది ప్రమాదపు అంచుల్లో ఉందని అభిప్రాయపడ్డారు. మన దేశంలో పర్యావరణంపై ప్రజలందరిలో నిర్లక్ష్యం కన్పిస్తోందన్నారు. అనేక చోట్ల చెట్లు, అనేక జీవజాతులు తమ ఉనికిని కోల్పోతున్నాయన్నారు. గాలి, నీరు, ఆహారంతో పాటు సంస్కృతీ, సంప్రదాయాలు కూడా కనుమరుగవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వర్సిటీ రెక్టార్ భాస్కర్ మాట్లాడుతూ.. మన దేశంలో మత్స్య సంపద అధికంగా ఉందన్నారు. మరింతగా ఈ రంగం అభివృద్ధి చెందడానికి అనేక అవకాశాలున్నాయన్నారు. రిజిస్ట్రార్ దేవరాజులు మాట్లాడుతూ.. ఆక్వా రంగానికి సంబంధించి పెద్దఎత్తున పెట్టుబడులు రాష్ట్రానికి రానున్నాయన్నారు. ప్రిన్సిపాల్ అబ్బయ్య అధ్యక్షతన జరిగిన ఈ సభలో విభాగాధిపతి ఉషారాణి, వీఎస్‌యూ మాజీ వీసీ రాజారామిరెడ్డి, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. కాగా పదవీ విరమణ పొందిన విభాగ అధ్యాపకుడు శ్రీనివాసులు రెడ్డిని సన్మానించారు.



సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ సీఎల్ వెంకట్రావ్

విద్యావంతుల కృషితో రైతాంగ ఆత్మహత్యల నివారణ

స్వచ్ఛాంధ్ర మిషన్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ సీఎల్ వెంకట్రావ్

తిరుపతి (విశ్వవిద్యాలయాలు): విద్యావంతుల సమష్టి కృషితో రైతుల ఆత్మహత్యలను నివారించవచ్చని స్వచ్ఛాంధ్ర మిషన్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ డాక్టర్ సీఎల్ వెంకట్రావ్ అన్నారు. రెండు రోజులుగా ఎస్వీయూ సోషియాలజీ విభాగంలో 'రైతాంగ ఆత్మహత్యలు - పరిష్కార మార్గాలు' అనే అంశంపై నిర్వహించిన జాతీయ సదస్సులో భాగంగా బుధవారం ఆయన మాట్లాడారు. శాస్త్రవేత్తలు, విద్యార్థులు, మనోవైజ్ఞానికవేత్తలు, మేధావులంతా రైతుల ఆత్మహత్యలకు గల కారణాలను విశ్లేషించాలన్నారు. రైతుల్లో మనో నిబ్బరాన్ని నింపాల్సిన బాధ్యత కూడా అందరిమీదా ఉందన్నారు. సమాజంలో రైతు ప్రాముఖ్యాన్ని అందరూ గుర్తించాలన్నారు. రైతులను చైతన్యం చేసి ఆత్మహత్యల నుంచీ బయటకు తీసుకురావాలన్నారు. మన రాష్ట్రంలో రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. నదుల అనుసంధానం, రెయిన్ గన్స్, పంట కుంటల తవ్వకం వంటి కార్యక్రమాలు ఎంతో గొప్ప లక్ష్యంతో కూడుకున్నవని అన్నారు. రెక్టార్ భాస్కర్ మాట్లాడుతూ శాస్త్రీయ పద్ధతుల్లో వ్యవసాయ యాజమాన్య విధానాన్ని అనుసరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నేడు గజ వాహన సేవ

బ్రహోత్సవాలలో భాగంగా గురువారం వినాయకుడికి గజవాహన సేవను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి కాణిపాకంకు చెందిన వన్నియనాయకర్ వంశస్థులు ఉభయదారులుగా వ్యవహరించనున్నారు.

వృషభ వాహన విహారి కాణిపాక గణపతి

నేత్రపర్వంగా వినాయక బ్రహ్మోత్సవాలు ● రేపు రథోత్సవం



సాంస్కృతిక కార్యక్రమాలలో నృత్య ప్రదర్శన

ఐరాల(కాణిపాకం): స్వయంభు కాణిపాక వరసిద్ధి వినాయకస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో బుధవారం వినాయకుడు వృషభ వాహనంపై విహరించారు. కాణిపాకానికి చెందిన ఆర్యవైశ్యులు ఉభయదారులుగా వ్యవహరించి మూలవిరాట్టుకు అభిషేకం నిర్వహించారు. ఉదయం స్వామివారి ఉత్సవ విగ్రహాలను కాణిపాకం పురవీధులలో ఘనంగా ఊరేగించారు. రాత్రి స్వామివారికి వృషభ వాహన సేవ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కాణిపాకం, సంతపల్లె, మారేడుపల్లె, ముదిగోళం, చిత్తూరుకు చెందిన శాలివాహన వంశస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు. రాత్రి ఉభయదారులు ఉభయ వరస తీసుకురావడంతో ఆలయ మూషిక మండపంలో ఉత్సవమూర్తులకు విశేష పూజలు నిర్వహించారు. వృషభ వాహనాన్ని శోభాయమానంగా అలంకరించి సిద్ధి,బుద్ధి సమేత వరసిద్ధుని వాహనంపై ఆసీనులను చేశారు. అనంతరం భాజాభజంత్రీల మధ్య స్వామిని ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో పూర్ణచంద్రరావు, ఏసీ వెంకటేష్, ఏఈవోలు కేశవరావు, రవీంద్రబాబు, సూపరింటెండెంట్లు స్వాములు, ప్రసాద్, ఇన్‌స్పెక్టర్ రమేష్, ఉభయదారులు పాల్గొన్నారు.



రథంపై కలశాన్ని సారథిని ప్రతిష్టిస్తున్న సిబ్బంది

ఘనంగా రథ కలశ పూజ

వరసిద్ధుని బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం నిర్వహించనున్న రథోత్సవానికి సంబంధించి ఆలయం వద్ద బుధవారం రథ కలశ, రథ సారధి పూజను ఘనంగా నిర్వహించారు. రథ కలశాన్ని కాణిపాకం పుర వీధులలో వైభవంగా ఊరేగించారు. అనంతరం వేదమంత్రాల నడుమ రథ శిఖరంపై కలశాన్ని, ముందు భాగంలో రథ సారథిని అంగరంగ వైభవంగా ప్రతిష్ఠించారు. రథ కలశ పూజను వీక్షించడానికి భారీగా భక్తులు కాణిపాకం విచ్చేశారు.

ఆకట్టుకున్న శ్రీకృష్ణాంజనేయ యుద్ధం

బ్రహ్మోత్సవాలలో జరుగుతున్న సాంస్కృతిక కార్యక్రమాలలో బుధవారం వెంకటగిరికి చెందిన శ్రీనటరాజ నాట్యమండలి బృందం ప్రదర్శించిన శ్రీకృష్ణాంజనేయ యుద్ధం పౌరాణిక నాటకం ప్రేక్షకులను ఆకట్టుకుంది. సాయంత్రం శ్రీకాళహస్తికి చెందిన నవవాణి, తిరుపతికి చెందిన దివ్యశ్రీ భరతనాట్య నృత్య ప్రదర్శన, తెనాలికి చెందిన తేజస్విప్రఖ్య కూచిపూడి, శ్రీవేంకటేశ్వర నాట్య కళామండలి బృందం వారి పౌరాణిక నాటక ప్రదర్శన అలరించాయి.



ఉదయం నిర్వహించిన గ్రామోత్సవం



నృత్యం చేస్తున్న కళాకారుల బృందం



శ్రీరామాంజనేయ యుద్ధంలో ఓ సన్నివేశం



అలరించిన సీతారాఘవీయం

తిరుమల వేంకటేశ్వరుని ఆలయం ముంగిట నాదనీరాజనం వేదికపై బుధవారం సాయంత్రం ప్రదర్శించిన సీతారాఘవీయం నృత్యరూపకం ఆద్యంతం అలరించింది. విశాఖపట్టణానికి చెందిన పీ సుగుణరాణి బృందం ఈ నృత్యరూపకాన్ని భరతనాట్యంతో ప్రదర్శించారు. అనంతరం కళాకారులకు నాదనీరాజనం అధికారులు లడ్డూప్రసాదాలు అందజేశారు.

\- ఆంధ్రజ్యోతి, తిరుమల



ఆంధ్రజ్యోతి
చిత్తూరు
పుత్తూరు జోన్
గురువారం 31 ఆగస్టు 2017
పుత్తూరు • వడమాలపేట • వెదురుకుప్పం • కార్వేటినగరం
• శ్రీరంగరాజపురం • నారాయణవనం



విశేష అలంకరణలో గంగమ్మ

వడమాలపేట: వడమాలపేట గ్రామదేవత గంగమ్మ ఆలయ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారికి అభిషేకం నిర్వహించి పూలమాలలు, అభిషేకాలతో అలంకరింపచేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమం నిర్వాహకులు రాజారెడ్డి, సత్యనారాయణ, తదితరుల ఆధ్వర్యంలో జరిగింది.

రాయితీ పథకాలను రైతుల దరి చేర్చండి

పుత్తూరు: ప్రభుత్వం రైతు పక్షపాతి అని, వచ్చే ఏడాది వారికి సంబంధించి మిగతా రుణం మాఫీ చేస్తారని ఎమ్మెల్సీ ముద్దు కృష్ణమ చెప్పారు. బుధవారం పుత్తూరులో జరిగిన నగరి నియోజకవర్గ వ్యవసాయ అధికారుల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రైతుల కోసం మంజూరు చేస్తున్న రైతు రథం, ఇన్‌పుట్ సబ్సిడీలను అర్హులైన వారందరికీ వర్తింపచేయాలని అధికారులను ఆదేశించారు. రైతుల కోసం సీఎం చంద్రబాబు అమలు చేస్తున్న పథకా లన్నీ వారికి సక్రమంగా అందడం లేదని చెప్పారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతు రథం పథకం గురించి వివరించి దరఖాస్తులను తీసుకోవాలన్నారు. ప్రకృతి బీభత్సాలకు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, అలాంటి వారికి ఇన్‌పుట్ సబ్సిడీ ఇప్పించాలని ఆదేశించారు. ప్రస్తుతం సాగు ఖర్చులు అధికం కావడంతో రైతులు వ్యవ సాయం పట్ల మొగ్గు చూపడం లేదన్నారు. కావున వారికి తక్కువ ఖర్చుతో అధిక దిగు బడులు వచ్చే విధంగా, సేంద్రియ ఎరువుల వాడకం, బిందుసేద్యంపై అవగాహన కల్పించి ప్రోత్సహించాలన్నారు. తక్కువ ఖర్చుతో యంత్రాల ద్వారా సాగు పద్ధతులకు రైతులకు అలవాటు చేయాలన్నారు. ప్రభుత్వం రాయితీతో యంత్రాలు, వ్యవసాయ పనిముట్లను అందజేస్తుందన్నారు. ఈ విషయాలన్నీ రైతులకు తెలియజేయాలన్నారు. అలాగే రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రభుత్వమే ధాన్యాన్ని మిల్లర్లకు విక్రయిస్తుందన్నారు. సమా వేశంలో పుత్తూరు మున్సిపల్ చైర్మన్ యుగం ధర్, వైస్‌చైర్మన్ రత్నంభాస్కర్, పుత్తూరు, నగరి ఎంపీపీలు మాధవయ్య, మీర, పుత్తూరు మున్సిపల్ కౌన్సిలర్లు రాజశేఖర్ వర్మ, ఆనంద్, గోపి ఆచారి, ప్రసాద్ నాయుడు, కోఆప్షన్ సభ్యులు హరి, శ్రీని వాసులు, వ్యవసాయశాఖ పుత్తూరు, నగరి ఏడీలు భాగ్యలక్ష్మి, రమేష్‌రాజు, ఏవోలు శ్రీలక్ష్మి, యామిని, టీడీపీ నాయకులు గణేష్, కరుణ, బి.డి.భాస్కర్, వాసు, దశరథవాసు, ధనంజయులు నాయుడు,సదాశివరెడ్డి, బాబు రెడ్డి, రవినాయుడు పాల్గొన్నారు.



వ్యవసాయ అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న ముద్దుకృష్ణమ

ఎన్టీఆర్ గృహ మంజూరు పత్రాల పంపిణీ



పత్రాల పంపిణీలో ఎంపీపీ, ఏఈ

కార్వేటినగరం: మండలంలోని కొల్లాగుంట, కార్వేటినగరం పంచాయతీల లబ్ధిదారులకు ఎన్టీఆర్ గృహ మంజూరు పత్రాలను బుధవారం కార్వేటినగరం పంచాయతీ కార్యాలయం వద్ద ఎంపీపీ జనార్దనరాజు, హౌసింగ్ ఏఈ లీలా మనోహర్‌నాయుడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పక్కా గృహాలను మూడు నెలల లోపు పూర్తి చేయాలని కోరారు. పునాదులు వేసిన వెంటనే మొదటి బిల్లు లబ్ధిదారుడి అకౌంట్‌లో జమ అవుతుందన్నారు. అలాగే కార్వేటినగరం పంచాయతీ కార్యాలయంలో కూడా ఈవో నాగరత్నమ్మ, సర్పంచ్ అమరావతి గృహ మంజూరు పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పుష్ప, ఎంపీటీసీ కాంతమ్మ, కేశవులుశెట్టి, మూర్తి, జయచంద్ర పాల్గొన్నారు.

పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించండి

పుత్తూరు రూరల్: పాడి పశువులకు టీకాలు వేయించుకుని వ్యాధుల బారిన పడకుండా కాపాడుకోవాలని పశు సంవర్థక శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఉమామహేశ్వరి చెప్పారు. బుధవారం మండలంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల శిబిరాల్ని ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పాడి రైతులతో మాట్లాడుతూ అధిక పాల దిగుబడి కలిగిన సంకరజాతి ఆవులను ఆధునిక పద్ధతుల్లో పోషించాలని, అలాగే వ్యాధి నిరోధక టీకాలను ఎప్పటికప్పుడు వేయించుకుని వ్యాధి బారిన పడనీయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. రామకృష్ణాపురం, తొరూరు గ్రామాల్లో సాగు చేసిన పశుగ్రాస క్షేత్రాలను పరిశీలించారు. మండల పశు వైద్యాధికారి శివమూర్తి ఆమె వెంట ఉన్నారు.

దాణా మంజూరు

పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో సునందని పథకం కింద పుత్తూరు డివిజన్ పరిధిలోని ఎస్సీ పాడి రైతులకు చెందిన సంకరజాతి పేయదూడలకు దాణాతోపాటూ బీమా సౌకర్యం కల్పిస్తున్నట్టు చేస్తున్నట్టు ఉమామహేశ్వరి తెలిపారు. సంకరజాతి పేయదూడ కలిగిన ఎస్సీ పాడి రైతులు తమ రేషన్, ఆధార్‌కార్డులు, బ్యాంకు పాసుపుస్తకం జిరాక్సు కాపీలతోపాటూ రెండు పాస్‌పోర్టు ఫొటోలు మండల పశు వైద్యాధికారులకు అందజేయాలని కోరారు.

4నుంచి కల్యాణ వెంకన్న ఆలయంలో పవిత్రోత్సవాలు

నారాయణవనం: నారాయణవనం మండల కేంద్రంలో ఉన్న టీటీడీ ఆలయం పద్మావతీ సమేత కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో సెప్టెంబర్ 4 నుంచి రెండు రోజుల పాటు పవిత్రోత్సవాలు జరగనున్నా యని ఆలయాధికారి నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 4వ తేదీ ఉత్సవాలకు అంకురారోపణ జరగనుం డగా 5న విశేష పూజలు నిర్వహిస్తారు.

నిరుపేద భక్తుల కోసమే దివ్యదర్శనం: ముద్దుకృష్ణమ



యాత్రను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ

వడమాలపేట: తీర్థ యాత్రల ఖర్చుకు నోచుకోని నిరుపేద భక్తుల కోసం దివ్య దర్శనం అనే ధార్మిక యాత్రను రాష్ట్రంలోనే ప్రారంభించామని ఎమ్మెల్సీ ముద్దుకృష్ణమ చెప్పారు. వడమాలపేటలో బుధవారం దివ్యదర్శనం బస్సుయాత్రను ఆయన ప్రారంభించారు. సుమారు 250 మంది భక్తులు ఐదు రోజుల పాటు తిరుపతి నుంచి విజయవాడ చుట్టపక్కల ఉన్న ప్రముఖ ఆలయాలను దర్శించుకోనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రా మాల్లో ప్రజల్లో ఆధ్యాత్మికతను పెంపొందించడమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు రాష్ట్రంలో దివ్యదర్శన యాత్రను ప్రారంభించి నిరుపేదలకు ముఖ్య ఆలయాల్లో దర్శనభాగ్యం కల్పిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ వ్యయంతో దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ఉచితంగా భక్తులకు దైవదర్శనం కల్పించడం పేదలకు వరం లాంటిదన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు ధనంజయులు నాయుడు, బీజేపీ మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యంరాజు, సదాశివకోన దేవస్థానం చైర్మన్ శేషాద్రి యాదవ్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు ఏజెన్సీలకిస్తే ఉద్యమిస్తాం

శ్రీరంగరాజపురం: మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగిస్తే ఉద్యమిస్తామని ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులరెడ్డి హెచ్చరించారు. బుధవారం ఎస్ఆర్‌పురం మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ రాష్ట్రంలో గుంటూరు ఇతర ప్రాంతాల్లో ఇస్కాన్, ప్రైవేటు ఏజెన్సీల ద్వారా మధ్యాహ్న భోజనాన్ని బహిష్కరించడమైందన్నారు. ఇలా ప్రైవేటు ఏజెన్సీలను ప్రోత్సహిస్తే వేల మంది మధ్యాహ్న భోజన కార్మికులు రోడ్డుపాలవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 19,704 పాఠశాలలు ఉన్నాయని, వీటిలో 15,41,172 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని చెప్పారు. వారిలో పేదలు బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు ఉన్నారని వీరంతా ఏమి కావాలని ప్రశ్నించారు. అలాగే కోడిగుడ్లు ప్రైవేటు ఏజెన్సీలకు ఇవ్వడం ద్వారా వారు కుళ్లిపోయిన వాటిని సరఫరా చేస్తున్నారని వాపోయారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటీకరణ చేయడాన్ని విరమించుకోవాలని కోరారు. అంతకుముందు ఎస్ఆర్‌పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్‌రెడ్డి పదవీ విరమణ సందర్భంగా ఆయన్ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవో అరుణాచలం, తహసీల్దార్ వెంకటలక్ష్మి, ఎస్ఐ వాసంతి, ఎంపీపీ మోహన్, జడ్పీటీసీ సభ్యుడు విజయకుమార్, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయానందరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న యండపల్లి, హెచ్ఎంకు సన్మానం

అద్దె భవనాల్లో ప్రభుత్వ కార్యాలయాలు... నత్తనడకన సొంత నిర్మాణాలు

వెదురుకుప్పం: అద్దె భవనంలో వెదురుకుప్పం తహసీల్దార్ కార్యాలయం నడుస్తోంది. తహసీల్దార్ కార్యాలయ నిర్మాణానికి స్థలం కేటాయించి నిర్మాణ బిల్లుల చెల్లింపులలో జరుగుతున్న అనిశ్చితి కారణంగా పనులు మందకొడిగా సాగుతున్నాయి. 2008లో తహసీల్దార్ కార్యాలయ నిర్మాణానికి రూ.23.5లక్షలు కేటాయించారు. 9.8.2009 నాటికి భవన నిర్మాణం పనులు పూర్తి చేయాల్సి ఉంది. సంబంధిత కాంట్రాక్టర్‌కు బిల్లుల చెల్లింపు ఆలస్యం కావడంతో నిర్మాణం పనుల్లో జాప్యం జరిగిందన్న ప్రచారం జరిగింది. దీనిపై పంచాయతీ రాజ్ ఏఈ నాగేంద్ర మాట్లాడుతూ... భవనాన్ని త్వరలో పూర్తి చేయించి, సంబంధిత అధికారులకు అప్పగిస్తామని చెప్పారు.

వసతులు లేని భవనంలో పోలీస్‌స్టేషన్

తహసీల్దార్ కార్యాలయ పరిస్థితి అలా ఉంటే పోలీస్‌స్టేషన్ పరిస్థితి అదే దారి. ప్రస్తుత అద్దె భవనంలో పోలీసు విధుల నిర్వహణకు అన్నీ సమస్యలే. ఫిర్యాదు చేసిన సందర్భాల్లో ఆరోపణలు ఎదుర్కొనే వారిని పిలిపించి విచారణ జరిపించడానికి ఇబ్బందులు కలుగుతున్నాయి. లాకప్, మరుగుదొడ్డి లేవు. ఈ క్రమంలో పోలీస్ స్టేషన్ నిర్మాణానికి ఈ ఏడాది ఏపీ స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ కింద రూ.47లక్షలు మంజూరు చేశారు. వెదురుకుప్పం-చిత్తూరు రహదారిలో స్థలం కేటాయించారు. పనులు త్వరలో పూర్తి కానున్నాయి. దీనిపై ఎస్ రామకృష్ణ మాట్లాడుతూ... త్వరలో కొత్త భవనంలోకి వెళ్తున్నామని చెప్పారు. భవనాన్ని అప్పగించిన వెంటనే అద్దె భవనం నుంచి అక్కడికి స్టేషన్ మారుస్తామని చెప్పారు.



నిర్మాణంలో ఉన్న తహసీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్

సరస్వతీ విగ్రహ శిలాఫలకం ఆవిష్కరణ

కార్వేటినగరం: కార్వేటినగరం మండల పరిధిలోని అన్నూరు ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన సరస్వతీ శిలాఫలకాన్ని ఎంఈవో విజయకుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బదిలీ అయిన ఉపాధ్యాయులు ఎనిమిదేళ్ల విద్యాభివృద్ధికి అంకిత భావంతో కృషి చేశారన్నారు. హెచ్ఎం సుజల తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలుకే

శ్రీరంగరాజపురం: మద్యం సేవించి వాహనాలను నడిపితే జైలు శిక్ష తప్పదని పుత్తూరు డీఎస్పీ నాగభూషణ రావు అన్నారు. బుధవారం ఎస్ఆర్ పురం పోలీస్‌స్టేషన్ ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలను నడిపినప్పుడు సీటు బెల్టు, హెల్మెట్ తప్పని సరిగా ధరించాలన్నారు. సాయంత్రం పూట వాహనదారులను బ్రీతింగ్‌అనలైజర్ ద్వారా తనిఖీ చేయాలన్నారు. అనంతరం కేసులు, రికార్డులను పరిశీలించారు. రాత్రి వేళలో గస్తీ నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో కార్వేటినగరం సీఐ మోహన్, ఎస్ఐ వాసంతి, కానిస్టేబుళ్లు జనార్దన్, గోపి, ఉమామహేశ్వర్, సీపీవోలు పాల్గొన్నారు.

మమేకమైతేనే పురోభివృద్ధి

కార్వేటినగరం: ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు చిన్నారులతో మమేకమైతేనే విద్యార్థుల సంఖ్య పెరగడంతో పాటు అభివృద్ధి సాధించవచ్చని ఎంపీపీ జనార్దనరాజు అన్నారు. బుధవారం కొల్లాగుంట యూపీ పాఠశాలలో బదిలీపై వెళ్లిన గోవిందయ్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకన్నా ప్రభుత్వ బడులు బలోపేతం చేయడానికి ఉపాధ్యాయులు, గ్రామస్తులు కృషి చేయాలన్నారు. ఎంఈవో విజయకుమార్, సర్పంచ్ పుష్ప, ఎంపీటీసీ సభ్యురాలు కాంతమ్మ, హెచ్ఎం లక్ష్మణరెడ్డి, స్కూల్ మానిటరింగ్ కమిటీ చైర్మన్ ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

పుత్తూరు

శాంతి	వీఐపీ2
విష్ణుమహల్	లై
శ్రీనివాస	వివేకం(తమిళం)

ఆంధ్రజ్యోతి
చిత్తూరు
మదనపల్లె జోన్
గురువారం 31 , ఆగస్టు 2017

ట్రాక్టర్ల యజమానులు..డ్రైవర్లకు సీఐ అభినందన

ములకలచెరువు: స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాలను పోలీసులు దత్తత తీసుకున్నారు. పాఠశాల ప్రాంగణంలో ఉన్న గుట్టలను తొలగించేందుకు ఎక్స్‌కవేటర్లు, ట్రాక్టర్ల యజమానులను సీఐరుషికేశవ సాయం కోరారు. దీంతో వారు నాలుగు జేసీబీలు, 50ట్రాక్టర్ల సహాయంతో గుట్టను చదును చేశారు. గుట్టలు చదును చేసేందుకు సహకరించిన జేసీబీ, ట్రాక్టర్ల యజమానులు, డ్రైవర్లను పేరుపేరున అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.


అభినందిస్తున్న సీఐ రుషికేశవ

ఈ-పాస్ ద్వారా ఎరువుల విక్రయం


సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఈ భాస్కర్‌రెడ్డి

తంబళ్లపల్లె: ఈ-పాస్ ద్వారానే ఆన్ లైన్ లో ఎరువుల క్రయవిక్రయాలు నిర్వహించాలని వ్యవసాయ ఏడీఈ భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో బుధవారం ఎరువుల దుకాణదారులతో కలసి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ-పాస్ యంత్రాలపై వారి అవగాహన కల్పించామన్నారు. ఈనెల 31లోపు అందరూ దుకాణదారులు ఈ-పాస్ యంత్రాలను అమర్చుకోవాలన్నారు. రైతులందరూ తమ ఆధార్‌కార్డులతో దుకాణదారులను ఆశ్రయించాలని ఈ పద్ధతి ద్వారా ఎరువుల అమ్మకంలో అవినీతిని అరికట్టవచ్చన్నారు. ఈకార్యక్రమంలో ఏవో లీలాకుమారి, ఎంపీఈవోలు, దుకాణదారులు, తదితరులు పాల్గొన్నారు.

గొల్లపల్లెలో దాహం..దాహం

- వ్యవసాయ బోర్లే దిక్కు
- అవస్థల్లో గ్రామస్థులు
- పరిష్కారానికి ఎంపీడీవో ఆదేశాలు

కురబలకోట: మండలంలోని ముదివేడు పంచాయతీ ఎగువగొల్లపల్లె, దిగువగొల్లపల్లెలలో తాగునీటి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నెలరోజులకుపైగా తాగునీటి సమస్య తీవ్రంగా ఉండడంతో గ్రామస్థులు చుట్టుపక్కల వ్యవసాయ బోర్లను ఆశ్రయించి నీటిని తెచ్చుకుంటున్నారు. ఎగువగొల్లపల్లె, దిగువగొల్లపల్లెలలో దాదాపు 120కుటుంబాలు జీవనం సాగిస్తున్నారు. గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం బోర్లను వేయించారు. అయితే నెలరోజుల క్రితం తాగునీటి సరఫరా చేసే బోరు మరమ్మతులకు గురైంది. ఆ బోరులో నీరు ఉన్నప్పటికీ మరమ్మతులకు నోచుకోకపోవడంతో సమస్య తలెత్తింది. అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా మరమ్మతులు చేయించక నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చుట్టుపక్కల వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లి నీళ్లను తెచ్చుకుంటున్నప్పటికీ వారు రానివ్వడం లేదని వాపోతున్నారు. తాగునీటిని సరఫరా చేసే నీటి ట్యాంకర్ మరమ్మతులకు గురై నిరుపయోగంగా ఉంది. కొళాయిలు మరమ్మతులకు గురయ్యాయి.


మరమ్మతుకు నోచుకోని మోటరు


తాగునీటి కోసం వ్యవసాయ బోర్లను ఆశ్రయించిన ప్రజలు

సమస్య పరిష్కరిస్తాం



తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు ఎంపీడీవో కృష్ణమ్మ తెలిపారు. బోరుకు మరమ్మతులు నిర్వహించాలని మరమ్మతులు చేయించాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశారు. రెండు రోజుల్లోగా మోటార్‌కు మరమ్మతులు చేయించి తాగునీటి సమస్యను పరిష్కరించనున్నట్లు తెలిపారు.

-ఎంపీడీవో కృష్ణమ్మ, కురబలకోట

ఖాతాదారులకు మెరుగైన సేవలు

సప్తగిరి గ్రామీణ బ్యాంకు మేనేజర్ వినోద్


ఖాతాదారులతో మాట్లాడుతున్న బ్యాంకు మేనేజర్

కురబలకోట: ఖాతాదారులకు మెరుగైన సేవలను అందించడమే సప్తగిరి గ్రామీణ బ్యాంకు ధ్యేయమని బ్యాంకు మేనేజర్ జె.వినోద్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని అంగళ్లు సప్తగిరి గ్రామీణ బ్యాంకులో ఖాతాదారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇతర బ్యాంకులతో పోలిస్తే సప్తగిరి గ్రామీణ సేవలు ఎంతో ముందున్నాయన్నారు. అలాగే బ్యాంకు పరిధిలో రూ.11కోట్ల డిపాజిట్లు, రూ.13కోట్ల రుణాలను ఇవ్వడం జరిగిందన్నారు. రైతుల సౌకర్యార్థం బంగారు రుణాలపై రూ.33పైసలకే బంగారు రుణాలను ఇస్తున్నామన్నారు. ఆస్తి తాకట్టు రుణాలు, గృహ రుణాలు కూడా ఇస్తున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది అరుణకుమారి, బ్రహ్మయ్య, దేవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ఉపగ్రహ రంగంలో పరిశోధనలు చేయాలి

శాస్త్రవేత్త సుబ్రహ్మణ్య రాధాకృష్ణన్

కురబలకోట: శాటిలైట్ కమ్యూనికేషన్ రంగాల్లో నూతన పరిశోధనలు చేపట్టి దేశాభివృద్ధికి పాటుపడాలని ఐటీఆర్ శాస్త్రవేత్త సుబ్రహ్మణ్యంరాధాకృష్ణన్ పేర్కొన్నారు. మండలంలోని అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో శాటిలైట్ కమ్యూనికేషన్ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న దేశాలు కేవలం కమ్యూనికేషన్ రంగాల మీదనే ఆధారపడి ఉన్నాయన్నారు. దీని ద్వారా టెక్నాలజీతో ఎంతో అభివృద్ధి చెందుతోందన్నారు. శాటిలైట్ కమ్యూనికేషన్స్ ద్వారా సంకేతాలను, తరంగాలను ఇతర ప్రదేశాలకు సులభపద్ధతి ద్వారా చేరవేయవచ్చన్నారు. మన దేశంలో అంతరిక్ష పరిశోధన సంస్థలలో అనేక కొత్త అంశాలపై పరిశోధనలు జరుగుతున్నాయన్నారు. అదేవిధంగా కమ్యూనికేషన్ రంగంలో కూడా శాటిలైట్ కమ్యూనికేషన్ ఎంతో ముఖ్యమైందన్నారు. ప్రతి ఒక్కరూ పరిశోధనల్లో రాణించి తమ ఉజ్వల భవిష్యత్తుకు పాటుపడాలన్నారు. శాటిలైట్ కమ్యూనికేషన్ రంగాల్లో ఎన్నో ఉద్యోగావకాశాలు ఉన్నాయని వీటిని సద్వినియోగంచేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, విభాగాధిపతి, రాజశేఖర్; డీన్ రాంప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త

తంబళ్లపల్లె రోడ్డు అభివృద్ధికి

రూ.2కోట్లు మంజూరు

పెద్దమండ్యం: పెద్దమండ్యం-తంబళ్లపల్లె రహదారి అభివృద్ధి పనులకు రూ.2కోట్లు నిధులు మంజూరైనట్లు ఆర్ అండ్‌బీ జేఈ రెడ్డిగోవింద్ పేర్కొన్నారు. గత నెల రోజులుగా పనులు వేగవంతమయ్యాయి. పెద్దమండ్యం రహదారిలో సీసీ రోడ్లకు శ్రీకారం చుట్టారు. గత వారం రోజులుగా నత్తనడకన పనులు సాగుతున్నాయి. ఈ పనులను వేగవంతం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

శ్రీకోదండరామస్వామి ఆలయం సమీపంలో రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. 13 కిలోమీటర్లకు రూ.2కోట్లు నిధులు మంజూరు చేయడంలో తంబళ్లపల్లె ఎమ్మెల్యే శంకర్ కృషి చేశారని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. నిర్ణీత కాలంలో రోడ్డు పనులు పూర్తిచేస్తామని జేఈ తెలిపారు.

బూర్లపల్లెలో ఆక్రమణల తొలగింపు


ఎక్స్‌కవేటర్‌తో ఆక్రమణలను తొలగిస్తున్న దృశ్యం

పెద్దతిప్పసముద్రం: రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా మండలంలోని బూర్లపల్లె బస్టాండ్‌లో రోడ్లు భవనాల శాఖకు సంబంధించిన స్థలంలో ఉన్న ఆక్రమణలను బుధవారం రెవెన్యూ అధికారులు తొలగించారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న ఆదేశానుసారం ఆక్రమణలను తొలగించామని తహసీల్దార్ హనుమంతు తెలిపారు. కట్టడాలను కూల్చేందుకు పోలీసుల సాయంతో ఎక్స్‌కవేటర్‌ను వెంటబెట్టుకుని గ్రామానికి వెళ్లిన రెవెన్యూ అధికారులకు బాధిత కుటుంబాల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురైంది. ఇళ్లను ఖాళీ చేసేందుకు వారు సమ్మతించకపోవడంతో పోలీసులు తలారుల సాయంతో ఖాళీ చేయించారు. అనంతరం కట్టడాలను కూల్చివేశారు. ఈ సందర్భంగా మహిళలు నిరసన తెలిపారు. అన్యాయంగా కూల్చివేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి


కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న నరేంద్రబాబు

పెద్దతిప్పసముద్రం: వచ్చే పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి నరేంద్రబాబు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని రంగసముద్రంలో మండల స్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికైనా మాదిగల న్యాయ పోరాటానికి మద్దతుగా నిలవకపోతే వచ్చే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోకతప్పదన్నారు. అంతకుమునుపు ఎమ్మార్పీఎస్ జెండాను నాయకులతో కలసి ఆయన ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు రామప్ప, మాజీ అధ్యక్షుడు చంద్ర, వెంకటప్ప, పీరప్ప, ఆంజనేయులు, రాయప్ప, రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

విస్‌డమ్ పాఠశాలకు రాష్ట్రీయ పురస్కారం

ములకలచెరువు: మండలంలోని బురకాయలకోట విస్‌డమ్ ప్రైవేట్ పాఠశాలకు శ్రీకృష్ణదేవరాయ రాష్ట్రీయ పురస్కారం లభించింది. చిత్తూరులో మంగళవారం తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ప్రముఖ కవి మర్రిపూడి దేవేంద్రరావు నేతృత్వంలో శ్రీకృష్ణదేవరాయల సువర్ణపాలన వైభవంపై జాతీయ సదస్సు జరిగింది. ఈసదస్సులో కుప్పం ద్రావిడ విశ్వవిద్యాలయం మాజీ వైస్‌ఛాన్సలర్ ఆచార్య అరుణాచలం చేతుల మీదుగా పాఠశాల కరస్పాండెంట్ బి.సదాశివరెడ్డి రాష్ట్ర పురస్కారాన్ని అందుకున్నారు. అదేవిధంగా రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీల్లో పాఠశాల విద్యార్థిని ఎం.సానియా మిస్బా ప్రతిభ చూపి ఉత్తమ విద్యార్థిగా ఎంపికై అవార్డు అందుకుంది. రాష్ట్రీయ పురస్కారంతో పాటు ఉత్తమ విద్యార్థి అవార్డులను కరస్పాండెంట్ సదాశివరెడ్డి, విద్యార్థిని సానియామిస్బాలు అందుకున్నారు. ఈక్రమంలో బుధవారం పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో వీరిని అభినం దించారు.


విద్యార్థిని సానియామిస్బాను అభినందిస్తున్న సిబ్బంది

రేపు అగ్రిగోల్డ్ బాధితుల సమావేశం

బి.కొత్తకోట: స్థానిక దిగువ బస్టాండ్ సమీపంలోని శివాలయంలో శుక్రవారం అగ్రిగోల్డ్ బాధితుల సమావేశం జరుగుతుందని సీపీఐ మండల కార్యదర్శి మహ్మద్‌ఖాసీం తెలిపారు. ఈసమావేశానికి బి.కొత్తకోట, పీటీఎం, ములకలచెరువు మండలాలకు చెందిన అగ్రిగోల్డ్ ఏజెంట్లు, బాధితులు సమావేశానికిహాజరు కావాలని తెలిపారు. ఈకార్యక్రమానికి సీపీఐ జిల్లా కార్యదర్శి రామానాయుడు, అగ్రిగోల్డ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శివరామకృష్ణలు హాజరవుతారన్నారు.

నేలవాలిన వరిపంట

శ్రీకాళహస్తి రూరల్: మండలంలో ఇటీవల కురిసిన గాలి వానలకు వరి పంట నేలవాలింది.పంట చేతికి వచ్చే దశలో వరిపంట పూర్తిగా నేల వాలడంతో తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు. వర్షాభావం కారణంగా మండలంలో బోర్ల సదుపాయం ఉన్నవారు సుమారు వెయ్యి ఎకరాలలో వరిసాగు చేశారు.అందులో ఇటీవల కురిసిన గాలివానలకు సుమారు వంద ఎకరాలకు పైగా పంట నేలపాలైంది. ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.


వాంపల్లె వద్ద నేలవాలిన వరిపంట

మురుగునీటితోనే సహజీవనం

కంపుకొడుతున్న కాత్రపల్లె దళితవాడ • స్పందించని అధికారులు

కేవీబీపురం: మండలంలోని కాత్రపల్లె దళితవాడ వాసులు మురుగునీటితోనే సహజీవనం చేస్తున్నారు. గ్రామంలో మురుగునీరు ఎక్కడికక్కడ పేరుకుపోయి కంపు కొడుతోందని గ్రామస్థులు వాపోతున్నారు. కాత్రపల్లె గ్రామం నుంచి దళితవాడకు వెళ్లే ప్రధాన రహదారి పక్కనే ఓ బోరు ఉంది. అక్కడి నుంచి నీళ్ళు పోయే దారిలేక ఇళ్ళ ముందు, బోరు చుట్టూ మురుగునిల్వ చేరి కంపుకొడుతోంది. దీంతో దోమలు పెరిగిపోయి రోగాలబారిన పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై అధికారులు ఎవ్వరూ పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి దళితవాడలో పారిశుధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలని వారు వేడుకుంటున్నారు.


ఇళ్ళమధ్యనే నిల్వచేరిన మురుగు

చెక్‌డ్యాం పనుల్లో నాణ్యత పాటించాలి


చెక్‌డ్యాం నిర్మాణ స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

కేవీబీపురం: చెక్‌డ్యాం నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని ఇరిగేషన్ ఈఈ నజీర్ హుస్సేన్ ఆదేశించారు. మండలంలోని రాజులకండ్రిగ వద్ద ఉన్న కాళంగి యేరులో చెక్‌డ్యాం నిర్మాణ పనులకు బుధవారం ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మొత్తం 60 మీటర్ల పొడవునా రూ.45 లక్షల అంచనాతో పనులు చేపడుతున్నట్టు తెలిపారు. నిర్మాణ పనులు 90 రోజుల్లో పూర్తి చేయాలని గుత్తేదారులకు సూచించారు. ఈ చెక్‌డ్యాం నిర్మాణం వలన సుమారు వంద ఎకరాల ఆయకట్టుకు ఉపయోగం చేకూరనుంది. ఈ కార్యక్రమంలో డీఈ రామచంద్రమూర్తి, ఏఈ బాబు, వర్క్ ఇన్‌స్పెక్టర్ బాబు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఛాయాచిత్రాల ద్వారా సులభపద్ధతిన బోధన


ఛాయాచిత్రం ద్వారా పాఠాలు వింటున్న విద్యార్థులు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని గాజులపెళ్లూరు, బుచ్చినాయుడుకండ్రిగ, పద్మావతిపురం గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలల్లో ప్రజాప్రగతి ట్రస్ట్ ద్వారా ఛాయాచిత్రాల ద్వారా విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా ప్రజాప్రగతి ట్రస్ట్ మండల కో-ఆర్డినేటర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పాఠాలను ఛాయా చిత్రాల ద్వారా బోధిస్తే విద్యార్థులకు సులభంగా అర్థమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్, నరిసింహారావు, సుమతి, ట్రస్ట్ సభ్యులు రాజారావు, రాధాకృష్ణమూర్తి, అంబేడ్కర్, తదితరులు పాల్గొన్నారు.

గణనాథుడికి ప్రత్యేక పూజలు


ప్రత్యేక అలంకరణలో స్వామివారు

ఏర్పేడు: వినాయకచవితి వేడుకల్లో భాగంగా మండలంలోని కందాడ గ్రామంలో ప్రతిష్ఠించిన భారీ వినాయకుడి ప్రతిమకు గ్రామస్థులు బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ విగ్రహాన్ని శనివారం నిమజ్జనం చేయనున్నట్లు నిర్వాహకుడు, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగరాజు, గణపయ్య, తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దాం


సన్మానం అందుకున్నవారితో తోటి ఉపాధ్యాయులు

తొట్టంబేడు: ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి అందరూ సహకరించాలని మండల టీడీపీ అధ్యక్షుడు మురళీ నాయుడు పిలుపునిచ్చారు. బుధవారం ఆయన మండలంలోని పూడి ఉన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో భారతి, సర్పంచ్ సుగణశీల, చెత్తమ నాయుడు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సంపద కేంద్రాలను త్వరగా పూర్తిచేయాలి

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలో జరుగుతున్న ఘనవ్యర్థాల సంపద కేంద్రాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో నరసింహమూర్తి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న సంపద కేంద్రాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ విజయకుమారి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నీలయ్య, ఏఈ సుదర్శనం, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సమయపాలన పాటించాలి


సమావేశంలో పాల్గొన్న లక్ష్మీపతి

కేవీబీపురం: విద్యార్థులు సమయ పాలన పాటించి పాఠశాలలకు నిర్ణీత సమయంలో రావాలని ఎంఈవో లక్ష్మీపతి సూచించారు.మండలంలోని ఓళ్లూరు ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఆయన ప్రార్థనా కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలపై శ్రద్ధ పెట్టి, బాగా చదవాలన్నారు.

నేడు ఆధార్ నమోదు కేంద్రం ప్రారంభం

ఏర్పేడు: స్థానిక ఆంధ్రాబ్యాంకులో గురువారం ఆధార్ నమోదు, సవరణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు బ్యాంకు మేనేజర్ నాగరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారత ప్రభుత్వం ఆధార్ నమోదు, సవరణ బాధ్యతను ఆంధ్రా బ్యాంకుకు అప్పగించిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

నైతిక విలువలు పెంపొందించుకోవాలి


నోటుపుస్తకాలు అందిస్తున్న బాలాజీప్రసాదరెడ్డి

ఏర్పేడు: ప్రతి విద్యార్థి నైతిక విలువలను పెంపొందించుకోవాలని బీసీ సంఘం రాష్ట్ర యువత అధ్యక్షుడు వడ్లతాంగల్ బాలాజీ ప్రసాద రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన మండలంలోని పాతవీరాపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పలకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నైతిక విలువలను పెంపొందించుకోవాలన్నారు. విద్యకు పేదరికం అడ్డుకాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం ఏర్పేడు మండల అధ్యక్షుడు కందపరెడ్డి, మునికృష్ణారెడ్డి, మునిరత్నంరెడ్డి, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

శ్రీకాళహస్తి

సాయిరాం	వివేకం
బలరాం	ఆనందో బ్రహ్మ
శ్రీనివాస	నేనే రాజు నేనే మంత్రి
విజయలక్ష్మి	అర్జున్ రెడ్డి
ఆర్.ఆర్	వీఐపీ
రామచంద్ర	జయ జానకీ నాయక

'అంటరానితనం పాటిస్తే జైలుకే'


సమావేశంలో మాట్లాడుతున్న విజయబాబు

బుచ్చినాయుడుకండ్రిగ: గ్రామాలలో ఎవరైనా అంటరానితనం పాటిస్తే జైలుకు వెళ్ళక తప్పదని ఎస్సీ, ఎస్టీ జిల్లా మానిటరింగ్ చైర్మన్ విజయబాబు హెచ్చరించారు. మండలంలోని తలారివెట్టి దళితవాడలో బుధవారం ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. కులం పేరుతో దూషించడం, గ్రామ బహిష్కరణ చేయడంపై అట్రాసిటీ కేసు నమోదు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రామ్‌మోహన్, ఆర్ఐ అశోక్, దళితులు పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ పోటీల్లో నాయుడిపేట జట్టు ముందంజ

మదనపల్లె రూరల్: మదనపల్లె మండలం ఆరోగ్యవరంలో జరుగుతున్న సౌతిండియాస్థాయి అలెగ్జాండర్ మెమోరియల్ ఫుట్‌బాల్ పోటీల్లో నాయుడుపేట జట్టు ముందంజలో వుంది. బుధవారం జరిగిన నాకౌట్ మ్యాచ్ లలో హాబ్టీ జట్టుపై నాయుడుపేట జట్టు 2-0 గోల్స్ తో విజయంసాధించింది. వైజాగ్‌కు చెందిన ఈస్ట్‌కోస్ట్ రైల్వేస్ జట్టుపై ఏలూరు జట్టు 1-0 స్కోరుతో గెలవగా, చెన్నై జట్టుపై ఆరోగ్యవరం జట్టు 3-0 గోల్స్ చేసి విజయం సాధించింది. హోరాహోరీగా జరుగుతున్న ఫుట్‌బాల్ మ్యాచ్ లు తిలకించేందుకు చుట్టుపక్కల ప్రజలు ఆసక్తి కనబరిచారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

డీఎస్పీ చౌడేశ్వరి



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ చౌడేశ్వరి

మదనపల్లె అర్బన్: సబ్‌డివిజన్ పరిధిలో రోడ్డుప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు డీఎస్పీ చౌడేశ్వరి తెలిపారు. స్థానిక మల్లికార్జున సర్కిల్‌లో ట్రాఫిక్ సీఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో బుధవారం ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, రోడ్డు నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో డీఎస్పీ మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు నేటి నుంచి సబ్‌డివిజన్ పరిధిలో స్పెషల్‌డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. టూ, ఫోర్‌వీలర్ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు, సీటుబెల్టు ధరించే వాహనాలు నడపాలన్నారు. తనిఖీల్లో పట్టుబడితే జరిమానాతో పాటు కేసులు నమోదు చేస్తామన్నారు. మద్యం తాగి వాహనం నడిపితే వాహనదారుడిపై క్రిమినల్ కేసునమోదు చేసి బండిని సీజ్ చేస్తామన్నారు. మైనర్లు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా టూ, ఫోర్‌వీలర్స్ డ్రైవ్ చేస్తే వారి తల్లిదండ్రులపై కూడా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పలు కూడళ్ళ, మలుపుల వద్ద వేగనిరోధకాలు, ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు డీఎస్పీ చెప్పారు. అనంతరం ట్రాఫిక్ సీఐ శ్రీనివాసులు మాట్లాడుతూ వాహనదారులు నిబంధనల మేరకే వాహనాలు నడపాలన్నారు. హెల్మెట్లు, సీటుబెల్టు ధరిద్దాం..ప్రమాదాలు నివారిద్దామంటూ నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్‌వ్యాధులపై అప్రమత్తంగా వుండాలి



కొత్తపల్లెలో వైద్యశిబిరంలో పరీక్షలు చేస్తున్న వైద్యసిబ్బంది

మదనపల్లె రూరల్: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా వుండాలని బొమ్మనచెరువు పీహెచ్ సీ వైద్యాధికారి వెంకటస్వామి పేర్కొన్నారు. మండలంలోని కొత్తపల్లె, వేంపల్లె పంచాయతీల్లో బుధవారం ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ దోమల నివారణకు ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని, ఇందులో భాగంగా వినియోగంలో లేని నీటితొట్టెలు, డ్రమ్ములు, టెంకాయచిప్పల్లో నీరు నిల్వవుండకుండా చేయాలన్నారు. డెంగ్యూ జ్వరం సోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. అబేట్ ద్రావణాన్ని పిచికారి చేస్తూ, పరిసరాలు శుభ్రంగా వుంచుకోవాలన్నారు. 15 ఏళ్లలోపు వారికి ఎంఆర్ టీకాలు తప్పనిసరిగా వేయించాలన్నారు. కార్యక్రమంలో కొత్తపల్లె పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, వైద్యసిబ్బంది సుమలత, శ్రీనివాసహరి, రమణ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కలిచెర్లతో

ద్వారకనాథరెడ్డి మంతనాలు

పెద్దమండ్యం: మాజీ ఎమ్మెల్యే కలిచెర్ల ప్రభాకర్‌రెడ్డితో నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త ద్వారకనాథరెడ్డి బుధవారం మంతనాలు జరిపారు. మండలంలోని కలిచెర్ల స్వగృహంలో మాజీ ఎమ్మెల్యేతో అర్ధగంట పాటు సమావేశం నిర్వహించారు. నవరత్నాల ప్రచారంపై జరగనున్న సమావేశాలను చర్చించినట్లు కలిచెర్ల వర్గీయులు తెలిపారు. కలసికట్టుగా నవరత్నాల పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రమేష్, సర్పంచ్ లు మొలక సాంబశివారెడ్డి, వెంకటశివయ్య, శ్యామలమ్మ, మాజీ సర్పంచ్ విజయ్‌కుమార్, బయ్యారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

వాల్మీకిపురం: వైసీపీ ప్లీనరీలో జగన్ మోహన్ రెడ్డి ప్రకటించిన నవరత్నాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి వాలంటీర్లకు సూచించారు. బుధవారం ఆయన వాల్మీకిపురంలో నియోజకవర్గంలోని వాలంటీర్లకు వైసీపీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి ప్రకటించిన నవరత్నాలపై అవగాహన కల్పించారు. వైసీపీ అధికారంలోకి వస్తే అమలు చేయబోయే 9సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత వాలంటీర్లపై ఉందన్నారు. కార్యక్రమంలో జగదీష్, చక్రధర్, శివ, పవన్ , ద్వారకనాథ్, రాంబాబు, రెడ్డిబాషా, షఫీ, వికాష్, తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవీ రోగులకు మెరుగైన చికిత్స

అడిషనల్ డీఎంఅండ్‌హెచ్ వో అరుణ సులోచనాదేవి



వాల్మీకిపురంలో రికార్డులను పరిశీలిస్తున్న అరుణ సులోచనాదేవి

మదనపల్లె అర్బన్/వాల్మీకిపురం: ప్రభుత్వాసుపత్రుల్లోని ఏఆర్టీ కేంద్రాల్లో ట్రీట్ ఆల్ పాలసీ ద్వారా హెచ్ ఐవీ రోగులకు మెరుగైన చికిత్స అందిస్తున్నట్లు అడిషనల్ డీఎంఅండ్‌హెచ్ వో అరుణ సులోచనాదేవి పేర్కొన్నారు. బుధవారం ఆమె మదనపల్లెలోని ఏఆర్టీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెచ్ ఐవీ రోగులకు పాతపద్ధతిలో కాకుండా ఇటీవల నూతనంగా ప్రవేశపెట్టిన ట్రీట్ ఆల్ పాలసీ ద్వారా మెరుగైన చికిత్స అందిస్తున్నామన్నారు. ఈ విధానంలో చికిత్స పొందే రోగులు జీవితకాలం అంతటా మందులు వాడాల్సి ఉందన్నారు. నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకు ముప్పు సంభవిస్తుందన్నారు. దీంతోపాటు రోగులు నెలకోసారి తప్పనిసరిగా గళ్ల పరీక్ష చేయించుకోవాలన్నారు. అలా చేయించుకోకపోతే హెచ్ ఐవీ రోగులకు టీబీవ్యాధి సోకే అవకాశం ఉందన్నారు. వైద్యకేంద్రాలకు కించపరిచే విధంగా మాట్లాడితే వారి మనోభావాలు దెబ్బతింటాయన్నారు. దీంతో వారు మందులు వాడుతున్నా..సమాజంలో మామూలు మనిషిగా జీవించలేరని సిబ్బందికి సూచించారు. మదనపల్లె ఏఆర్టీ కేంద్రం పరిధిలో మొత్తం 2వేల మంది హెచ్ ఐవీ బాధితులు ఉన్నట్లు తెలిపారు. అనంతరం ఆమె రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏఆర్టీ డాక్టర్లు రాజేష్‌కుమార్, శ్రీలక్ష్మి, సిబ్బంది పురుషోత్తం, సుబ్బారెడ్డి, లీలావతి, అనురాధ, ప్రభాకర్, బాషా, జయకుమార్, పుల్లయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

కుష్టును నయం చేయవచ్చు

కుష్టువ్యాధిని తొలిదశలో గుర్తిస్తే తొందరగా నయం చేసుకోవచ్చని అడిషనల్ డీఎం అండ్ హెచ్ వో అరుణసులోచనాదేవి స్పష్టం చేశారు. బుధవారం ఆమె చింతపర్తి, వాల్మీకిపురం, ఆసుపత్రులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆసుపత్రులలోని అన్ని విభాగాల రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. కార్యక్రమంలో డాక్టర్ పెరోల్‌యాదవ్, మెడికలాఫీసర్ డాక్టర్ హరిత, డీపీఎంవో రాజేంద్ర, హెల్త్ సూపర్‌వైజర్ సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

నిమ్మనపల్లె ఏపీవోగా సుబ్రహ్మణ్యం

నిమ్మనపల్లె: మండల ఉపాధి హామీ ఏపీవోగా సుబ్రహ్మణ్యంను నియమించినట్లు ఎంపీడీవో గంగయ్య తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గతంలో పనిచేసిన ఏపీవో సుజాత బదిలీపై వెళ్లడంతో ఇన్ ఛార్జి ఏపీవోగా పవన్ కుమార్ బాధ్యతలు చేపట్టారన్నారు. పూర్తి స్థాయి ఏపీవోగా వాల్మీకిపురంలో పనిచేస్తున్న సుబ్రహ్మణ్యంను నిమ్మనపల్లె ఏపీవోగా నియమించినట్లు ఆయన తెలిపారు.

తెలుగు లెక్చరర్‌కు సన్మానం



జ్యోతీశ్వరిని అభినందిస్తున్న బీటీ కళాశాల ఎస్ఎఫ్‌సీ ప్రిన్సిపాల్ మల్లికార్జున

మదనపల్లె రూరల్: మదనపల్లె బీటీ కళాశాలలో తెలుగు అధ్యాపకురాలిగా పనిచేస్తున్న జ్యోతీశ్వరిదేవికి చిత్తూరు లలిత కళావేదిక నుంచి జాతీయస్థాయి అవార్డు అందుకున్నారు. బుధవారం బీటీ కళాశాలలో జ్యోతీశ్వరిని ఎస్ఎఫ్‌సీ ప్రిన్సిపాల్ మల్లికార్జున, సహచరులు అభినందించారు. ఈ సందర్భంగా జ్యోతీశ్వరి మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో లలితకళావేదిక ఆధ్వర్యంలో 13 జాతీయస్థాయి అవార్డులు ప్రకటించగా, అందులో తనకు రావడం సంతోషంగా వుందన్నారు. తెలుగు సాహిత్యంపై మరిన్ని పరిశోధనలు నిర్వహించి, బీటీ కళాశాలకీర్తిని పెంచుతానన్నారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ ఆనందనాయుడు పాల్గొన్నారు.

మాకు రూ.3లక్షలు కట్టలేదు

● ఐసీయూకు ఎక్కడైనా అనస్థటిస్టే ఇన్‌చార్జి ● హీలియోస్ ఆస్పత్రి అధినేత డాక్టర్ ఉదయ్

తిరుపతి (వైద్యం): తమ ఆస్పత్రికి రూ.3లక్షల ఫీజు చెల్లించారని అసత్య ఆరోపణలతో ఫిర్యాదు చేశారంటూ హీలియోస్ ఆస్పత్రి అధినేత డాక్టర్ ఉదయ్ అన్నారు. మదనపల్లెకి చెందిన రెడ్డిబాబు(25) తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతూ ఈనెల 20న తిరుపతిలో హీలియోస్ ఆస్పత్రిలో చేరారు. అతడి పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం 24న చెన్నై తీసుకెళ్లారు. అక్కడ చికిత్సపొందుతూ రెడ్డిబాబు మృతిచెందాడు. కాగా, హీలియోస్ వైద్యులు సరైన వైద్యం అందించకపోగా, రూ.3 లక్షలు వసూలుచేసి వేరే ఆస్పత్రికి రెఫర్ చేశారంటూ రెడ్డిబాబు కుటుంబీకులు మంగళవారం మదనపల్లె డీఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం పత్రికల్లో వచ్చిన ఆరోపణలను డాక్టర్ ఉదయ్ తీవ్రంగా ఖండించారు. తీవ్రమైన పాంక్రియాసిస్ వ్యాధితో బాధపడుతూ రెడ్డిబాబు తమ ఆస్పత్రికి వచ్చారన్నారు. అడ్మిషన్ సమయంలోనే అన్ని పరీక్షలు చేశాక కోలుకోవడం కష్టమని చెప్పామన్నారు. నాలుగు రోజులకు కలిపి రూ25,950 బిల్లు అయిందన్నారు. వారు రూ.15 వేలు కట్టి.. తక్కిన మొత్తం అప్పుపెట్టారన్నారు. నెఫ్రాలజిస్ట్, జనరల్ సర్జన్ వైద్యులు అతడిని పూర్తిగా పరీక్షించారన్నారు. ఏ ఆస్పత్రిలోనైనా అనస్థటిస్టే ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తారని, అతడే ఐసీయూలోని రోగులను పర్యవేక్షిస్తారన్నారు. అలాంటిది అవగాహన రాహిత్యంతో నిపుణులు చూడకుండా అనస్థటిస్టే చూశారనడం సరికాదన్నారు. ఇలాంటి ఘటనలతో వైద్యులు ఆత్మస్థైర్యం కోల్పోతారని ఆందోళన వ్యక్తంచేశారు.

సినిమా గైడ్

మదనపల్లె

ఏఎస్ఆర్	:	ఆనందో బ్రహ్మ
ఎంఎస్ఆర్	:	జెంటిల్‌మాన్ (హిందీ)
సిద్ధార్థ	:	అర్జున్ రెడ్డి
మినీసిద్ధార్థ	:	వీఐపీ-2
శ్రీకృష్ణ	:	వివేకం
సాయిచిత్ర	:	నేనే రాజు నేనే మంత్రి
రవి	:	జయ జానకి నాయక
సునీల్	:	ఫిదా





శ్రీకాళహస్తీశ్వరాలయంలో దర్శన వేళలు

ఉదయం: 4.45 గంటలకు గోపూజ, 5.00కు సుప్రభాత సేవ, 6.00, 7.00, 10.30 గంటలకు అభిషేకాలు **సాయంత్రం:** 5.00 గంటలకు నాలుగవ కాలాభిషేకం **ఉదయం:**6నుంచిరాత్రి 8:30 గంటలవరకు రాహు-కేతు సర్పదోష నివారణ పూజలు **సాయంత్రం:** 6.30 గంటలకు దీపారాధన **రాత్రి:** 9.30 గంటలకు ఏకాంత సేవ

ముక్కంటి ఆర్జిత సేవల సమాచారం

శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరిగే ఆర్జిత సేవలు, వాటి ధరలు ఇలా ఉన్నాయి... సుప్రభాత సేవ: రూ.50, గోమాత పూజ: రూ.50, అర్చన: రూ.25, సహస్రనామార్చన: రూ.200, త్రిశతి అర్చన: రూ.125, సోమవారం ప్రదోషకాల సయంలో స్వామి అమ్మవార్లకు మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం: రూ.1,500 (ప్రతి సోమవారం, మాసశివరాత్రి, అమావాస్య, ఆరుద్ర నక్షత్రం రోజుల్లో), రోజువారి ఆర్జిత అభిషేక సేవల్లో రుద్రాభిషేకం (ఇద్దరు భక్తులకు అనుమతి): రూ.వెయ్యి, నిత్యదిట్ట అభిషేకం: రూ.100, శనీశ్వరాభిషేకం: రూ.150, అఖండ దీపారాధన: రూ.200, ప్రత్యేక ప్రవేశం: రూ.50, వీఐపీ బ్రేక్ దర్శనం: రూ.200, నిత్యోత్సవం: రూ.58, నిత్య కల్యాణోత్సవం: రూ.501, రుద్రహోమం: రూ.1,116, చండీహోమం: రూ.1,116, అష్టోత్తర స్వర్ణకమల పుష్పార్చన (శుక్రవారం మాత్రమే): రూ. 1,000, ప్రత్యేక ఆశీర్వచనం: రూ.500, సాధారణ సర్పదోష పూజలు: రూ.300, ప్రత్యేక సర్పదోష నివారణ పూజలు: రూ.750, ఆశీర్వచన, సర్పదోష నివారణ పూజలు: రూ.1,500, (అద్దాల మండపం పక్కన), ప్రత్యేక ఆశీర్వచన, సర్పదోష నివారణ పూజలు: రూ.2,500 (చెంగల్వరాయస్వామి ఆలయం వద్ద), వీవీఐపీ టికెట్టు రూ.5 వేలు (సహస్రలింగేశ్వరుడి సమీపంలో) ఏకాంత సేవ: రూ.200, వాహన పూజలు (పెద్దవి): రూ.25, (చిన్నవి): రూ.20, ఏకాంతసేవ: రూ.100.

- ఆంధ్రజ్యోతి, శ్రీకాళహస్తి.

దర్జాగా ప్రభుత్వ భూమి కబ్జా

● పట్టించుకోని రెవెన్యూ యంత్రాంగం

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి - పిచ్చాటూరు ప్రధాన రహదారి పక్కన రామచంద్రాపురం వద్ద గల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ భూమి విస్తీర్ణం ఐదు ఎకరాలకు పైనే ఉంది. ఈ భూమి శ్రీకాళహస్తి పట్టణ శివారులో ఉండటం... చుట్టూ రియల్ ఎస్టేట్ వెంచర్లు ఉండటంతో ఎకరా రూ.కోటికి పైగానే పలుకుతోంది. అయితే ఈ భూమిని ఓ వ్యక్తి దర్జాగా ఆక్రమించుకుని మామిడి మొక్కలు,మల్లెతోటతో పాటు నీలగిరి మొక్కలు పెంచుతున్నాడు. వెంకయ్యస్వామి గుడికి రాజీవ్‌నగర్, జర్నలిస్టు కాలనీకి ఉన్న మార్గాన్ని దర్జాగా ఆక్రమించి, కంచె వేస్తున్నాడు. రూ.కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తున్నా... రెవెన్యూ అధికారులు మాత్రం పట్టనట్లు వ్యవహరిస్తుండడంపై తొట్టంబేడు తహసీల్దారు యుగంధర్‌ను వివరణ కోరగా... సిబ్బందిని పంపి ఆక్రమణలు తొలగిస్తామని ఆయన చెప్పారు.



రామచంద్రాపురం వద్ద ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమి

'అందరికీ ఇళ్లు'పై స్పష్టత ఇవ్వండి



వినతిపత్రం సమర్పిస్తున్న కౌన్సిలర్లు

శ్రీకాళహస్తి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అందరికీ ఇళ్ల పథకంపై స్పష్టత ఇవ్వాలని కౌన్సిలర్లు సుప్రజ, జయ, గురునాగరాజు, విజయలక్ష్మి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు బుధవారం పురపాలక సంఘ మేనేజర్ నాగరాజుకు వినతి పత్రం సమర్పించారు. శ్రీకాళహస్తి పట్టణంలో అందరికీ ఇళ్ల పథకం బాధ్యత పురపాలక, రెవెన్యూ, గృహనిర్మాణశాఖ అధికారులు కలిసి చేస్తున్నారన్నారు. వీరి మధ్య సమన్వయం లేకపోవడంతో పథకం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని ఆరోపించారు.

గురువారం నిర్వహించనున్న శ్రీకాళహస్తి పురపాలక సంఘ సమావేశానికి రెవెన్యూ, గృహనిర్మాణశాఖ అధికారులను తప్పక పిలిపించి వివరాలు తెలియజేయాలని వారు కోరారు.

ఆధునిక సాగుతో అధిక లాభాలు





సమావేశంలో మాట్లాడుతున్న మోహన్ రావు

శ్రీకాళహస్తి రూరల్: ఆధునిక యాంత్రీకరణ సాగుతో అధిక లాభాలు సాధించవచ్చని ఆత్మ జిల్లా డిప్యూటీ ప్రాజెక్టు డైరెక్టరు మోహన్ రావు తెలిపారు. బుధవారం ఆయన మండల కార్యాలయంలో శ్రీకాళహస్తి, ఏర్పేడు మండలాలకు చెందిన రైతులతో పీఎంకేఎస్‌వై పథకం ద్వారా నీటి సంరక్షణ, యాజమాన్య పద్ధతులపై అవగాహన సదస్సు నిర్వహించారు. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా నీటిని ఎలా నిల్వ చేయాలి, బిందు సేద్యం, రెయిన్ గన్ల వినియోగం తదితర అంశాలను వివరించారు. రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సేంద్రీయ ఎరువులను వినియోగించడం వల్ల దిగుబడి పెరుగుతుందన్నారు. వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ ఎర్రంరెడ్డి, ఏవో రమేష్‌రెడ్డి, శాస్త్రవేత్త ప్రతిమ, ఆత్మ బీటీఎం ప్రియ, ఏటీఎం సాయిసంతోష్, పాల్గొన్నారు.

అవినీతికి అవకాశం ఇవ్వొద్దు



సమావేశంలో మాట్లాడుతున్న మురళీనాయుడు

తొట్టంబేడు: సామాజిక తనిఖీలలో అవినీతికి తావులేకుండా సక్రమంగా తనిఖీలు నిర్వహించాలని మండల టీడీపీ అధ్యక్షుడు మురళీ నాయుడు సామాజిక తనిఖీ బృందానికి సూచించారు. బుధవారం ఆయన తనిఖీ బృందంతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ... ఉపాధి హామీ పథకం ద్వారా ఎంతో మంది పేద ప్రజలు జీవనం సాగిస్తున్నారని, ఈ పథకంలో అవినీతి జరిగితే పేదలకు అన్యాయం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని గుర్తుంచుకుని ఎక్కడైన అవినీతి జరిగినట్లు గుర్తిస్తే బహిర్గతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎంపీడీవో అలీ, ఈవోపీఆర్డీ అరుణ, ఏపీవో కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోండి



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న నాగరాజు తదితరులు

శ్రీకాళహస్తి అర్బన్: శ్రీకాళహస్తి పట్టణంలోని 1వ పట్టణ పోలీస్‌స్టేషన్ లో రాస్ మహిళా సంఘాలు, పోలీసుశాఖ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని రాస్ మానసిక వైద్యుడు నాగరాజు తెలిపారు. బుధవారం ఆయన శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన సాయితేజ, అనీల్‌కుమార్ దంపతులకు కౌన్సెలింగ్ ఇచ్చి ఒకటి చేశారు. ఈ కేంద్రం ద్వారా మహిళలు తమ సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవచ్చని నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో షీటీం ఇన్‌ఛార్జి శారద, మహిళా పోలీసులు అరుణ, రాణి, మంజుల, రజిత, మునిలక్ష్మి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మనస్తాపంతో గ్రామసేవకుడి ఆత్మహత్య

కేవీబీపురం: స్థానిక దళితవాడకు చెందిన గ్రామసేవకుడు సత్యం (54) బుధవారం తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్థుల కథనం మేరకు... కొంతకాలంగా సత్యం ఆర్థిక సమస్యలతో ఇబ్బందిపడుతున్నాడు.దీనికితోడు ఆరోగ్యం దెబ్బతినడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు.



సత్యం (పాతచిత్రం)

ఆంధ్రజ్యోతి
12 చిత్తూరు
పీలేరు
గురువారం 31 ఆగస్టు 2017
పీలేరు • కలికిరి • కలకడ • కేవీపల్లె • పులిచెర్ల • చిన్నగొట్టిగల్లు • ఎర్రావారిపాలెం

జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి

కలికిరి: జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మేడికుర్తి పీహెచ్‌సీ వైద్యాధికారి లోకవర్ధన్ అన్నారు. మేడికుర్తి పీహెచ్‌సీ పరిధిలోని తణుకువారిపల్లె, నడింపల్లెలో వైద్య శిబిరం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపతి, మహ్మద్‌రఫీ తదితరులు పాల్గొన్నారు.



మేడికుర్తిలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి లోకవర్ధన్

పింఛనుదారులకు ఉచిత భోజనం

కేవీపల్లె: మండలంలోని మద్దిపట్లవాండ్లపల్లిపంచాయతీ పరిధిలోని వితంతు, వికలాంగ పింఛను దారులకు సెప్టెంబర్ 1వతేదీ నుంచి ప్రతినెలా పంచాయతీ కార్యాలయ ఆవరణంలో ఉచిత భోజన సౌకర్యం కల్పించడం జరుగుతుందని సర్పంచ్ కె. రమణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఎంఎ రెడ్డెప్ప తెలిపారు.

'రాసాని'కి అవార్డుపై హర్షం

కల్లూరు: ప్రముఖ రచయిత రాసాని వెంకటరమణకు తెలుగుభాషా దినోత్సవం సందర్భంగా అవార్డులు రావడం పట్ల పులిచెర్ల మండల సామాజిక కార్యకర్తలు ఎస్. వెంకటమునినాయుడు, వెంకటాచలం హర్షం తెలిపారు. తెలుగుభాషాభివృద్ధికి రాసాని వెంకటరమణ చేస్తున్న కృషి మరువలేనిదని అన్నారు. .

నూర్‌బాషా యువజన సంఘ ఉపాధ్యక్షుడిగా ఫజురుల్లా



భాకరాపేట: నూర్‌బాషా మైనారిటీ యువజన సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఫజురుల్లాను నియమించినట్లు ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు మస్తాన్ తెలిపారు. బుధవారం సంఘ సమావేశం విజయవాడలో నిర్వహించి రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, తన నియామకానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ఉచితంగా నాలుగు టన్నుల ఉలవల పంపిణీ



రైతులకు ఉలవలు పంపిణీ చేస్తున్న అధికారులు

ఎర్రావారిపాళెం: రైతులకు ఉచితంగా నాలుగు టన్నుల ఉలవలు పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయాధికారి మురళీకృష్ణ తెలిపారు. అక్టోబరు, నవంబరు వరకు ఉలవల సాగుకు నేల అదును ఉంటుందన్నారు. ఉలవలు సాగు చేసే రైతులు ఆధార్‌కార్డు, పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్ వ్యవసాయ కార్యాలయానికి అందజేస్తే ఉచితంగా ప్రతి రైతుకు ఐదు కిలోల ఉలవలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు లక్ష్మీనారాయణ, నళినిదేవి, హసీనా తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

షుకూర్	అర్జున్‌రెడ్డి
ఎస్వీ మహల్	వివిపి 2
ఎస్వీ డీలక్స్	వివేకం
అజంతా	జయ జానకి నాయక

మాతా శిశుమరణాల తగ్గింపే లక్ష్యంగా పనిచేయండి

డిప్యూటి డెమో అధికారిణి నిర్మలమ్మ



రొంపిచెర్లలో ఎంఆర్ టీకాలపై ఆరా తీస్తున్న నిర్మలమ్మ

రొంపిచెర్ల: మాతా శిశుమరణాల తగ్గింపే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా డిప్యూటి డెమో అధికారిణి నిర్మలమ్మ అన్నారు. బుధవారం రొంపిచెర్లలోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు వేసిన ఎంఆర్ టీకాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలందరికీ వ్యాధి నిరోధక టీకాలు, సరైన సమయంలో ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. తల్లిబిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసావాలు జరగాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత 108, 104 వాహన సేవల గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి డాక్టర్ రామ్‌నారాయణరెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్త సుభాషిణి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

అంటువ్యాధులపై అవగాహన కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఆరోగ్యవాఖ డీఐవో ఆర్‌ఆర్ రెడ్డి

కల్లూరు: గ్రామాల్లో ప్రజలకు అంటువ్యాధులపై అవగాహన కల్పించాలని జిల్లా ఆరోగ్యశాఖ డీఐవో ఆర్‌ఆర్ రెడ్డి అన్నారు. బుధవారం పులిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్‌డీసీ అధ్యక్షుడు మధుసూధన్ రెడ్డి అధ్యక్షతన ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న డీఐవో మాట్లాడుతూ వర్షాకాలంలో వైద్య సిబ్బంది గ్రామాల్లో పర్యటించి పరిసరాల పరిశుభ్రత , అంటువ్యాధుల నివారణపై ప్రజలకు వివరించాలని, ఎంఆర్ టీకాల లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించాలన్నారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు పులిచెర్ల పీహెచ్‌సీలోని సమస్యలను డీఐవో దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం కల్లూరు పీహెచ్‌సీని ఆయన పరిశీలించారు. ఈ సమావేశాల్లో వైద్యాధికారులు రమేష్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ఏఎంసీ ఉపాధ్యక్షుడు ధనుంజయనాయుడు, ముల్లంగి వెంకటరమణ, మేడసాని దామోదర నాయుడు, అబ్బాస్, మహేష్ , డిప్యూటి డెమో అధికారిణి అనంత నిర్మలమ్మ, డీపీఎంవో దామోదర్‌నాయుడు, రమాదేవి, మురళి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

హెల్మెట్లు ధరించాలని పెద్దలను కోరండి



పీలేరులో హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు, యువకులు



కలికిరిలో మాట్లాడుతున్న ఎస్ఐ పురుషోత్తంరెడ్డి

కలికిరి: పెద్దలు ఇళ్ల నుంచి ద్విచక్రవాహనాల్లో వెళ్లేటప్పుడు హెల్మెట్లు ధరించమని కోరాలని ఎస్ఐ పురుషోత్తంరెడ్డి విద్యార్థినులకు సూచించారు. స్థానిక బాలికోన్నత పాఠశాలలో బుధవారం ఆయన బాల్యవివాహాలు, హెల్మెట్ల ధారణపై అవగాహన సమావేశాన్ని నిర్వహించి పలు సూచనలు చేశారు. సమావేశంలో హెచ్‌ఎం విశ్వగుణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పీలేరు: హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకుందామని పీలేరు అర్బన్ సీఐ నాగరాజు అన్నారు. బుధవారం రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా 'హెల్మెట్లు ధరిద్దాం-ప్రాణాలు కాపాడుకుందాం' అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ద్విచక్రవాహనదారులతో హెల్మెట్లు ధరించి నాలుగు రోడ్ల కూడలి నుంచి సంజయ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వరకు పోలీసులు, యువకులు ర్యాలీ నిర్వహించారు. నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐలు సుధాకర్ రెడ్డి, రామస్వామి సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తాం



సమావేశంలో మాట్లాడుతన్న తహసీల్దార్ రహంతుల్లా

కల్లూరు: పులిచెర్ల మండలంలో ఎస్సీ,ఎస్టీల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని తహసీల్దార్ రహంతుల్లా అన్నారు. బుధవారం పులిచెర్ల మండలం కమ్మపల్లి పంచాయతీ దిన్నెదళితవాడలో ఎస్సీ,ఎస్టీ మానటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీల భూసమస్యలను పరిష్కరించి మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. గ్రామంలో రక్షితమంచినీటి పథకానికి విద్యుత్ సరఫరా లేక పోవడంతో పూర్తి స్థాయిలో తాగునీటి సరఫరా లేదని గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. విద్యుత్ సమస్యను వెంటనే పరిష్కరిస్తామని ఈవోపీఆర్‌ఆర్‌డీ రాజేశ్వరి అన్నారు. సమావేశంలో సర్పంచ్ రవీంద్రనాథ రెడ్డి, సీడీపీవో నాగశైజల, సూపర్‌వైజర్ రాజేశ్వరి, వెటర్నరీ అధికారిణి కల్పన, కార్యదర్శి శిరీష, వీఆర్వోలు సుబ్రమణ్యం, ముబారక్, దళితసంఘాల నాయకులు వెంకటేష్, రత్నం, గుణశేఖర్, గురుస్వామి, రాజేష్ పాల్గొన్నారు.

కలికిరి: దళితవాడల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తహసీల్దార్ నటరాజ అన్నారు. బుధవారం మండలంలోని గుండ్లూరు దళితవాడల్లో పౌర హక్కుల దినాన్ని నిర్వహించారు. ఎంపీడీవో ఇందిర, ఆర్ఐ చంద్ర, పోలీసులు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి గంగరాజు, శ్రీనివాసవర్మ, మల్లికార్జున పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి మృతికి పలువురు సంతాపం

రొంపిచెర్ల: మండలంలోని గానుగచింత ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు టి.రమేష్(45) బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతి పట్ల పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా రామచంద్రారెడ్డి, పులిచెర్ల ఎంపీపీ మురళీధర్, వైసీపీ రాష్ట్ర మైనారిటీ ప్రచార కార్యదర్శి ఇబ్రహీంఖాన్, మండల టీడీపీ అధ్యక్షుడు ఉయ్యాల రమణ రమేష్ పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఎమ్మార్సీ కార్యాలయంలో రమేష్ మృతి పట్ల ఎంఈవో చంద్రమోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు శ్రద్ధాంజలి ఘటించారు.

వ్యవసాయంలో మహిళలు ముందుండాలి



రిజిస్ట్రేషన్ పత్రాలు అందిస్తున్న జెడ్పీటీసీ, ఎంపీపీ

భాకరాపేట: వ్యవసాయ రంగంలో మహిళలు ముందుండాలని జడ్పీటీసీ శోభ, ఎంపీపీ సంధ్య అన్నారు. బుధవారం చిన్నగొట్టిగల్లు స్త్రీశక్తి భవన్‌లో వ్యవసాయ అనుబంధ ఉత్పత్తుల పరస్పర సహాయక సహకార సంఘ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ సహాయక సంఘాల ద్వారా మహిళలు అభివృద్ధి సాధించి పేదరికాన్ని నిర్మూలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీపీఎం మునిరత్నం, ఏపీఎం రాధమ్మ, ఏవో సంజీవరెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు ఖదీర్‌అహ్మద్, సీసీలు ధనుంజయ, మధుసూదన్, చెంగ్రాయులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

విపత్తు నివారణపై యువతకు శిక్షణ



ధ్రువపత్రాలు అందజేస్తున్న రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు

పీలేరు: స్థానిక సంజయ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తిరుపతి సెట్విన్ యువజన సర్వీసుల శాఖ, చిత్తూరు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో విపత్తు నివారణపై యువతకు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. విపత్తుల నివారణ, ప్రథమ చికిత్స, అగ్ని ప్రమాదాలు, ఆరోగ్య పరిరక్షణ తదితర అంశాలపై శిక్షణకు కళాశాలకు చెందిన 40మంది విద్యార్థిని, విద్యార్థులను ఎంపిక చేసి, పాల్గొన్న వారికి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చిత్తూరు జిల్లాశాఖ కోశాధికారి రామలక్ష్మి , పీలేరు అర్బన్ సీఐ నాగరాజు, తహసీల్దార్ మునిప్రకాశం, పీలేరు రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి రాయలబాబు రాజేంద్రప్రసాద్, ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్, సెట్విన్ మేనేజర్ నారాయణస్వామి నాయుడు, ఫీల్డ్ ఆఫీసర్ చక్రి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో పలువురి చేరిక

చిత్తూరు అర్బన్: కేవీపల్లె మండలం మహల్‌క్రాస్, ఎగువరాజపల్లె, హిస్సాపల్లె, పిల్లవంకకు చెందిన 23 మంది జైసమైక్యాంధ్ర పార్టీ కార్యకర్తలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం జిల్లా టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్సీ దొరబాబు, జిల్లా టీడీపీ అధ్యక్షుడు పులివర్తి నాని, సమన్వయ కార్యదర్శి సురేంద్రకుమార్ సమక్షంలో పచ్చకండువా వేసుకున్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు చేస్తున్న కృషిని గుర్తించి టీడీపీలో చేరినట్లు వారు వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీపీ కుసుమ, నాయకులు శ్రీనివాసులు, త్రివిక్రమ్‌రెడ్డి, ఎం.భాస్కర్‌రెడ్డి, ఈశ్వరయ్య, రామమూర్తి, రమణ, శంకర, నాగయ్య, కృష్ణయ్య, అన్నయ్య, తిరుమలేశు తదితరులు పాల్గొన్నారు.



టీడీపీలో చేరిన కార్యకర్తలతో దొరబాబు, నాని తదితరులు

అసంపూర్తిగా అంగన్‌వాడీ భవనం

విజయపురం: మండలంలోని మహారాజపురంలో అంగన్‌వాడీ భవనం అసంపూర్తిగా ఉంది. రెండు సంవత్సరాలుగా నిర్మాణ దశలోనే ఉంది. స్మార్ట్ గ్రామంలో అభివృద్ధికి నోచుకోవడం లేదు. వర్షాకాలంలో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అంగన్ వాడీ భవన నిర్మాణాన్ని వేగవంతం చేయాలని కోరుతున్నారు.



పల్లికొండేశ్వరాలయ హుండీ ఆదాయం రూ.5,07,170

నాగలాపురం: మండల పరిధిలోని సురుటుపల్లె పల్లికొండేశ్వరాలయంలో బుధవారం హుండీ లెక్కింపు జరిగింది. ఈ లెక్కింపులో రూ.5లక్షల 71వేల 70 వచ్చిందని ఆలయ ఇన్ చార్జి ఈవో మునిశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ ఆదాయం 44 రోజులకి సంబంధించి భక్తులు చెల్లించుకున్న కానుకలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ లత, ఆలయ జూనియర్ అసిస్టెంట్ శరవణ, రికార్డ్ అసిస్టెంట్ దండపాణి, మధురెడ్డి, దీనా, పళని తదితరులు పాల్గొన్నారు.

2న గురుసంచార మహాయాగ పూజలు

నాగలాపురం: సురుటుపల్లి పల్లికొండేశ్వరాలయంలో సెప్టెంబర్ 2న గురు సంచార మహాయాగ పూజలు వైభవంగా నిర్వహిస్తామని ఆలయ ఇన్ చార్జి ఈవో మునిశేఖర్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.31 గంటలకు గురుగ్రహం కన్యారాశి నుంచి తులారాశిలోకి మారుతున్న సందర్భంగా ఆలయంలోని గురు భగవానుడు, దక్షిణా మూర్తి స్వామి వారికి పరిహార సంకల్పం, అర్చనలు, విశేష పూజలు నిర్వహిస్తామన్నారు. ఉదయం 5గంటలకు విఘ్నేశ్వర పూజతో ప్రారంభించి నవ గ్రహ హోమం, 27 నక్షత్రాల హోమం, 12 రాశుల హోమం, ఆయుష్ హోమం, గురుశాంతి హోమం జరుగుతాయన్నారు. అలాగే ఆలయ ప్రదోష మండపంలో 8 అడుగుల పొడవుగల మేధా దక్షిణా మూర్తిని గజవాహనంపై అధిష్టింపజేసి భక్తులకు స్వామివారి వద్ద పరిహార సంకల్ప పూజలు జరుపనున్నారని ఆయన తెలిపారు. వృషభం, సింహం, వృశ్చికం, మకరం, కర్కాటకం, తులా, మీన రాశుల రూ.100 చెల్లించి పూజల్లో పాల్గొన వచ్చున్నారు.

ప్రధానోపాధ్యాయుడికి సన్మానం

నాగలాపురం: ఉత్తమ ఉపాధ్యాయుడిగా పలు అవార్డులు అందుకున్న ఎస్ఎస్ పురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కామాక్షయ్య పిచ్చాటూరు మండలం రఘునగర్ ప్రభుత్వ పాఠశాలకు బదిలీ కావడంతో ఆ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. బుధవారం బదిలీపై వెళ్లనున్న కామాక్షయ్య, ఉపాధ్యాయులు సప్తగిరి, సుధాకరరాజు, శోభనాదేవి, రాజేశ్వరి, స్వర్ణలత తదితరులకు ఆ పాఠశాల ఆవరణలో వీడ్కోలు సమావేశం నిర్వహించి ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో ఇన్ చార్జి ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ రాజు మాట్లాడుతూ... అధికారులతో పోరాడి పాఠశాల అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన కామాక్షయ్యకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే 8 సంవత్సరాల సుదీర్ఘకాలంగా ఒకే పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులు బదిలీ కావడంపై విద్యార్థులు, తోటి ఉపాధ్యాయులు భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి మన ఊరు, మనబడి కాని మా ఉపాధ్యాయులు మాకే సొంత అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంజిత్ కుమార్, కార్తికేయన్, నిర్మల, ఉదయచంద్రిక, మోక్షదాయని తదితరులు పాల్గొన్నారు.

మైదానాలు కరవు... ఆటలు కనుమరుగు!

పిచ్చాటూరు: క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు మానసికోల్లాసం పొందవచ్చు. క్రీడలకు పెద్దపీట వేస్తున్న ట్టు పాలకులు చెబుతున్నా.. వారి హామీలు నీటిపై రాతలుగానే మిగిలిపోతున్నాయి. విద్యార్థులకు క్రీడల్లో తర్ఫీదు ఇచ్చే వ్యాయామ ఉపాధ్యాయులున్నా ఆడుకునేందుకు మైదానాలు లేకపోవడంతో ఎందరో ఆణిముత్యాలు తమ నైపుణ్యాలు ప్రదర్శించలేకపోతున్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఎంతో మంది తెలుగు క్రీడా తేజాలు భారత పతాకాన్ని ప్రపంచస్థాయిలో రెపరెప లాడించి తమ సత్తా చాటారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని క్రీడల్లో ప్రతిభ చాటాలని పల్లెసీమల్లోని క్రీడాకారులకున్నా... మౌలిక వసతుల లేమితో ఆ దిశగా ముందడుగు వేయలేకపోతున్నారు. ఉన్నత పాఠశాల స్థాయి నుంచి మాత్రమే విద్యార్థులు క్రీడల్లో శిక్షణ పొందాల్సి ఉంది. ఉన్నత పాఠశాలల్లోను మైదానాలు అధ్వానంగా ఉన్నాయి. మండలంలోని 21 పంచాయతీల్లోని ఒక్కటంటే ఒక్క పాఠశాలలోను మైదానాలు



దుస్థితిలో ఉన్న పులిగుంట జడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం

అనువుగా లేవు. పలు చోట్ల అరకొర వసతుల నడుమే కొంతమంది విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణిస్తున్నారు. మైదానాల అభివృద్ధికి పాలకులు, అధికారులు దృష్టి పెట్టాల్సి ఉంది. దీనిపై ఎంఈవో హేమమాలిని మాట్లాడుతూ... ఉపాధి హామీ పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మైదానాల అభివృద్ధికి శ్రీకారం చుట్టామన్నారు. ముళ్ళ పొదలు, పిచ్చి మొక్కలను తొలగించి చెరువు మట్టి తోలి బాగు చేస్తున్నామన్నారు. మైదానం లేని పాఠశాలలకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నామని చెప్పారు. దశలవారీగా ప్రతి పాఠశాలకు మైదానం ఉండేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

అభివృద్ధి కార్యక్రమాలకే ప్రాధాన్యం: ముద్దుకృష్ణమ

నగరి: టీడీపీ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలకే ప్రాధాన్యం ఇస్తుందని ఎమ్మెల్సీ ముద్దుకృష్ణమ అన్నారు. నగరి మండలం మీరాసాహెబ్‌పాళెం, మేళపట్టు గ్రామాల్లో డంపింగ్‌యార్డులను బుధవారం ఆయన ప్రారంభించారు. రాష్ట్రంలో అభివృద్ధి జరిగింది టీడీపీ ప్రభుత్వ హయాంలోనేనని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుపయోగంగా ఉన్న చెత్తను ఎరువులుగా మార్చే విధానం రైతులకు ఉపయోగపడుతుందన్నారు. రైతుల సంక్షేమానికి దూరదృష్టితో పంట సంజీవిని వంటి పథకాలను ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని చెప్పారు. నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయడానికే ఎన్టీఆర్ గృహ కల్ప పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. మున్సిపాలిటీల్లో అపార్ట్‌మెంట్ తరహాలో ఇళ్లను నిర్మిస్తున్నట్టు చెప్పారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల నేపథ్యంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్టు తెలిపారు. అలాగే మేళపట్టులో వ్యక్తిగత ఇళ్లను ఆయన ప్రారంభించారు. అనంతరం పట్టణంలో ముస్లిం మైనారిటీ నాయకుడు అమానుల్లా తండ్రి మహ్మద్‌అలీని ఎమ్మెల్సీ పరామర్శించారు. సీఎం సంక్షేమనిధి నుంచి వైద్య బిల్లులకు ఆర్థిక



మీరాసాహెబ్ పాళెంలో డంపింగ్‌యార్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ

సాయం అందజేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ మీర, జడ్పీటీసీ సభ్యుడు వెంకటరత్నం, ఎంపీడీవో సుశీలాదేవి, సర్పంచ్ లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకం కూలి అందేనా...?

పిచ్చాటూరు: మండలంలో ఉపాధి పనులు పలు గ్రామాల్లో విస్తృతంగా జరుగుతున్నా కూలి కోసం మూడు నెలలుగా ఎదురు చూస్తున్నారు. కూలి చెల్లించాలంటూ ఉపాధి అధికారులపై కూలీలు ఒత్తిడి పెంచడంతో జిల్లా అధికారులను సంప్రదించి వినాయక చవితిలోగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని హామీ ఇచ్చినా అమలు చేయలేకపోయారు. కూలి డబ్బు చేతికందక పండుగ పూట కూడా పస్తులున్నామని కూలీలు వాపోయారు. అదే వ్యవసాయ, ఇతర పనులకు వెళుతుంటే పండుగ రోజైనా ఎంతో కొంత వచ్చేదని చెబుతున్నారు. మండలంలో ఉపాధి కూలీలకు సుమారు రూ.50 లక్షల వరకు బిల్లులు చెల్లించాల్సి ఉందని సంబంధిత అధికారులే చెబుతున్నారు. ఇదేకాక వ్యక్తిగత మరుగుదొడ్లు, డంపింగ్‌యార్డుల నిర్మాణాలు, శ్మశాన వాటికలు, నాడాప్ తొట్టెలు, సేంద్రియ ఎరువుల తయారీ తొట్టెలు నిర్మించుకున్న వారికి కూడా ఇప్పటి వరకు బిల్లులు అందలేదని తెలిసింది. ఇప్పటికైనా ఉపాధి సిబ్బంది ఉన్నతాధికారులతో చర్చించి సత్వరం చర్యలు చేపట్టాలని కూలీలు కోరుతున్నారు.



ఉపాధి హామీ పథకంలో నిర్మితమవుతున్న డంపింగ్ యార్డు



మౌలిక వసతుల కోసం ఎదురు చూసున్న నాయీ బ్రాహ్మణ కాలనీ

మౌలిక వసతులు కల్పించండి

పిచ్చాటూరు: మండలంలోని ముడియూరు పంచాయతీలోని రెప్పాలపట్టు అటవీ మార్గంలో అరణియార్ రిజర్వాయర్ పక్కన నూతనంగా నిర్మితమవుతున్న నాయిబ్రాహ్మణ కాలనీకి కరెంటు సౌకర్యంతో పాటు నీళ్ల లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని సుమారు 60 కుటుంబాల నాయిబ్రాహ్మణులకు ఇక్కడ ఇంటి స్థలాలు కేటాయించారు. వీరికి ఎన్టీఆర్ పక్కా గృహాల కోసం ప్రతిపాదనలు పంపగా ప్రస్తుతానికి ఐదుగురు లబ్ధిదారులకు ఇళ్లు మంజూరయ్యాయి. విడతల వారీగా అందరికీ పక్కా ఇళ్లు ఇస్తామని హౌసింగ్ అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఇళ్లు నిర్మించుకుంటున్న వారికి నీళ్ల లేక ట్యాంకర్ల ద్వారా తెచ్చుకుంటున్నారు. విద్యుత్తు వసతి లేకపోవడంతో రాత్రిపూట బిక్కు బిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి యుద్ధప్రాతిపదికన నీళ్ల, విద్యుత్తు సౌకర్యం కల్పించాల్సి ఉంది.

నేడు మున్సిపల్ సమావేశం

నగరి: నగరి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఈనెల 31న ఉదయం 10.30 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో జరుగుతుందని కమిషనర్ వెంకటేశ్వర్లు తెలిపారు. చైర్‌పర్సన్ కేజే శాంతి అధ్యక్షతన జరిగే సమావేశానికి కౌన్సిలర్లు, అధికారులు తప్పకుండా పాల్గొనాలని కమిషనర్ కోరారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

సత్యవేడు: సత్యవేడు పట్టణంలోని భారత్ పెట్రోలియం కార్పోరేషన్ లిమిటెడ్ పెట్రోల్ బంక్ సిబ్బందికి, ప్రజలకు అగ్నిమాపక అధికారులు బుధవారం ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు అగ్నిమాపక అధికారి గురుస్వామి నాయుడు మాట్లాడుతూ... అకస్మాత్తుగా ఏదైనా ప్రమాదం జరిగిన వెంటనే అగ్నిమాపక కార్యాలయానికి సమాచారాన్ని చేరవేయాలన్నారు. ప్రధానంగా పెట్రోల్ బంకుల వద్ద సెల్‌ఫోన్ లో మాట్లాడడం, పొగతాగడం వంటివి చేయవద్దన్నారు. అలాగే అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్‌మెన్ రామ్మూర్తిరెడ్డి, మాధవరాజు, క్రిష్ణయ్య, వేలు తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి

సత్యవేడు: కౌలు రైతులు వ్యవసాయం చేస్తున్నట్టు ఇచ్చే ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా ఉండాలని వ్యవసాయాధికారి గౌరి చెప్పారు. బుధవారం మండల పరిధిలోని వీఆర్ కండ్రిగలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ.. ధ్రువీకరణ పత్రం ఉంటే కౌలు రైతులకు భూ యజమాని అవసరం లేకుండా వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద విత్తనాలు, సూక్ష్మపోషకాలు, పంట రుణాలు తీసుకోవచ్చన్నారు. అనంతరం భూసార పరిక్ష కార్డుల్లో సూక్ష్మపోషకాల లోపాలున్న రైతులకు 100శాతం రాయితీతో సూక్ష్మపోషక ఎరువులు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో హేమలత తదితరులు పాల్గొన్నారు.

యూనిఫాం పంపిణీ



యూనిఫాం పంపిణీలో సర్పంచ్ తదితరులు

నాగలాపురం: నాగలాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం సర్పంచ్ మహేష్‌రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ బాబు యూనిఫాం పంపిణీ చేశారు. పాఠశాలలోని 6 నుంచి 8వ తరగతి చదువుతున్న 279 మంది విద్యార్థులకు యూనిఫాం అందించినట్టు ఎంఈవో బాబయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయ, సీఆర్పీ శివయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే పెద్దిరెడ్డి పరామర్శ

సదుం: ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కంభంవారిపల్లె నివాసి సికె.కృష్ణమ్మ(70) కుటుంబ సభ్యులను పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బుధవారం పరామర్శించారు. స్థానికంగా నివాసముంటు న్న మృతురాలి కుటుంబ సభ్యుల ఇంటికెళ్లి సంతాపం తెలిపారు. ఆయన వెంట వైసీపీ నాయకులు పెద్దిరెడ్డి, నాగరాజరెడ్డి, ఇమ్రాన్, శివారెడ్డి, బావాజీ, మోహన్‌రెడ్డి తదితరులున్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి


విద్యార్థులను పరీక్షిస్తున్న చెంబకూరు వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్

రామసముద్రం: ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని చెంబకూరు వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం పెద్దకురప్పల్లె పంచాయతీ తిరుమలరెడ్డిపల్లెలో వైద్య శిభిరం ఏర్పాటు చేసి ఇంటింటికీ తిరిగి నీటితొట్టెలు, సంపుల్లో క్లోరినేషన్ మాత్రలు వేసి దోమల నివారణకు కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి వ్యాధిగ్రస్తులకు చికిత్స అందించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అంటువ్యాధులపట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈవో వెంకటరమణ, ఏఎన్ఎంటు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు ఆదేశాలు అమలు చేయాలి


ఈవోకు హైకోర్టు ఉత్తర్వులను అందజేస్తున్న బీసీ నాయకులు

చౌడేపల్లె: బోయకొండ ఆలయ కమిటీ సభ్యుల ఎంపికపై ఈ నెల 7వ తేదీ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను యథా ప్రకారం అమలు చేయాలని ఈనెల 28వ తేదీ కోర్టు ఆదేశాలు జారీ చేసినట్లు పుంగనూరు బీసీ సంక్షేమ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కృష్ణమూర్తి తెలిపారు. బుధవారం బోయకొండ ఆలయ కార్యాలయంలో బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి అయూబ్‌ఖాన్‌తో కలిసి బీసీ నాయకులు హైకోర్టు ఉత్తర్వులను ఈవో రమణమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోయకొండ ఆలయ కమిటీలో వివాదాస్పదంగా ఉన్న సభ్యులను తొలగించాలని గతంలో చౌడేపల్లె మండలానికి చెందిన జి.గంగరాజు హైకోర్టులో కేసు దాఖలు చేశారు. కానీ ఇటీవల ఆయన కేసు ఉపసంహరించుకుంటునట్లు కోర్టుకు లిఖిత పూర్వకంగా తెలియజేశారు. పిటిషనర్ కేసు నుంచి తప్పుకోవడంతో ఈ కేసును ఉపసంహరించకుండా కొనసాగించాలని బీసీ నాయకుడు కృష్ణమూర్తి హైకోర్టును ఆశ్రయించగా ఈ నెల 7వ తేదీ ఇచ్చిన ఇంటీరియమ్ ఆర్డర్‌ను కొనసాగించాలని హైకోర్టు జడ్జి శేషసాయి ఇచ్చిన ఉత్తర్వులను ఈవోకు అందజేశారు. కార్యక్రమంలో నారాయణస్వామి, కృష్ణయ్య, ఎస్వీ.రమణ, రాజగోపాల్, నరసింహులు, మొగిలప్ప తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత లోపిస్తే బిల్లులు మంజూరు కావు


కాంట్రాక్టర్లతో మాట్లాడుతున్న ఇరిగేషన్ ఎస్ఈ రామకృష్ణ

రామసముద్రం: నీరు-ప్రగతి పనుల్లో నాణ్యత లోపిస్తే బిల్లులు మంజూరు చేసే ప్రసక్తేలేదని ఇరిగేషన్ ఎస్ఈ రామకృష్ణ హెచ్చరించారు. బుధవారం రామసముద్రం మండలంలోని ఎలవానెల్లూరు, పెద్దకురప్పల్లె పంచాయతీల్లోని చెరువులు, చెక్‌డ్యామ్‌లు, కుంటల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2017 - 2018కి గానూ జిల్లాలో రూ.590 కోట్లతో 5435 పనులు మంజూరుకాగా 3666 పనులను ప్రారంభించినట్లు తెలిపారు. 1680 చెక్‌డ్యామ్ పనులు ప్రారంభించగా 425 పనులు పూర్తయ్యాయన్నారు. ఇప్పటి వరకు జరిగిన రూ.125 కోట్ల పనులకు రూ25 కోట్లు మంజూరు చేయగా రూ.36 కోట్లు నిధులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఆయన వెంట డీఈలు ప్రభాకర్‌రెడ్డి, ఉదయ్ కుమార్‌రెడ్డి, ఏఈ మన్నాన్, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

చెల్లాయిచెరువు ఆయకట్టుదారులకు మహర్దశ


చెల్లాయిచెరువు కట్టకు ట్రాక్టర్లలో తరలిస్తున్న మట్టి

రామసముద్రం: రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నీరు - ప్రగతి పథకం ద్వారా కాప్పల్లె పంచాయతీలోని చెల్లాయి చెరువు కట్ట అభివృద్ధితో ఆయకట్టుదారులకు మహర్థశ పట్టనుందని సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఎంవీ.రమణ పేర్కొన్నారు. బుధవారం చెల్లాయిచెరువు కట్ట వెడల్పు నిర్మాణ పనులను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ నీరు - ప్రగతి పథకం ద్వారా రూ.8.90 లక్షల వ్యయంతో కట్ట మరమ్మతు పనులు చేపట్టినట్లు తెలిపారు. చెల్లాయిచెరువు కట్ట అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ నిర్మాణంలో నాణ్యతకు రాజీ పడకుండా రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని కట్ట వెడల్పు పనులు చేస్తున్నట్లు చెప్పారు. ఆయన వెంట వైస్ సర్పంచ్ లోకనాథరాజు, టీడీపీ నాయకులు సుధాకర్ రెడ్డి, వెంకటేశ్, రెడ్డిప్రసాద్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

దళితవాడల శ్మశానాల గుర్తింపుపై అధికారుల నిర్లక్ష్యం తగదు


సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ కెఎల్.వర్మ

పుంగనూరు: దళితవాడలకు స్మశానాలను గుర్తించడం లో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దళిత సంఘనాయకులు ఆరోపించారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ఎస్సీ మానిటరింగ్ సమావేశంలో దళితనాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామానికి స్మశానాలను గుర్తించాలని, వాటిచుట్టూ ప్రహారీ ఏర్పాటు చేసి తాగునీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించినా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. వ్యవసాయ భూమి లేని ఎస్సీ, ఎస్టీ కులాలకు భూములు కొనుగోలు చేసి ఇవ్వాలని ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా ఇప్పటి వరకు ఒక్కరికైనా భూమి ఇచ్చారా అని ప్రశ్నించారు. మున్సిపల్ కమిషనర్ కెఎల్.వర్మ మాట్లాడుతూ పుంగనూరు పట్టణంలో ఎస్సీ,ఎస్టీ కాలనీల్లో రూ.2కోట్ల సబ్‌ప్లాన్ నిధులతో అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందన్నారు. సమావేశంలో జడ్పీటీసీ వెంకటరెడ్డియాదవ్, ఎస్ఐ హరిప్రసాద్, ఎంఈవో లీలారాణి, సీడీపీవో భారతి, ఆర్ఐ రెడ్డెప్ప, దళితనాయకులు మిద్దింటి వెంకటస్వామి, నరసింహులు, చిన్నబ్బ, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

వేగంగా వాహనాలు నడిపేతే జరిమానా


వాటర్‌ట్యాంక్ డ్రైవర్లతో మాట్లాడుతున్న సీఐ చంద్రశేఖర్

పుంగనూరు రూరల్: పట్టణ పరిధిలో వాహనాలు అతివేగంగా నడిపితే జరిమానా తప్పదని పుంగనూరు సీఐ చంద్రశేఖర్ హెచ్చరించారు. బుధవారం పోలీసు స్టేషన్ ఆవరణలో పట్టణంలోని తాగునీటి ట్యాంకర్లు, ఆటో డ్రైవర్లతో ఆయన మాట్లాడుతూ 20కిలోమీటర్ల కన్నా వేగంగా నడిపితే జరిమానా విధించడం, ఏదైనా ప్రమాదం జరిగితే క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. సమావేశంలో ఎస్ఐ హరిప్రసాద్, ట్రాఫిక్ ఏఎస్ఐ బాషా, పోలీసు సిబ్బంది, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

విధిగా హెల్మెట్లు ధరించాలి

రామసముద్రం: రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ద్విచక్రవాహనదారులు హెల్మెట్లు తప్పనిసరిగా వాడాలని ఎస్ఐ సోమశేఖర్ పేర్కొన్నారు. బుధవారం రామసముద్రం- పుంగనూరు మార్గంలో ద్విచక్రవాహనదారులతో కలిసి పోలీసులు హెల్మెట్లు ధరించి ర్యాలీ చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తూరు ఎస్పీ రాజశేఖర్‌బాబు ఆదేశాల మేరకు మండల పరిధిలోని ట్రాక్టర్, ఆటో డ్రైవర్లకు, ద్విచక్రవాహనదారులకు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా రోడ్డుపై వాహనాలు నడిపితే క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో లక్ష్మన్న, అర్జున్, బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.


హెల్మెట్లు ధరించి పోలీసుల ర్యాలీ

కంపోస్ట్ యార్డు వద్దంటూధర్నా

పుంగనూరు రూరల్: మండలంలోని భీమగానిపల్లె పంచాయతీ శాంతినగర్‌లో ఏర్పాటు చేస్తున్న కంపోస్ట్ యార్డును వెంటనే విరమించుకోవాలని కాలనీ వాసులు బుధవారం పుంగనూరు ఎంపీడీవో కార్యాలయం ముందు బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాల కోసం స్థలాలను సేకరించి ప్రస్తుతం రెండు కాలనీల మధ్యలో కంపోస్ట్‌యార్డులు నిర్మిస్తే అంటురోగాలు ప్రబలే అవకాశాలు ఉన్నాయని, యార్డు నిర్మాణ పనులను వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశా రు. కాలనీవాసులు శ్రీనివాసులు, వెంకటప్రసాద్, వేమారెడ్డి, చౌడప్ప, భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.


దర్నా చేస్తున్న శాంతినగర్ కాలనీ వాసులు

ప్రభుత్వ పాఠశాలలకు గ్యాస్ సిలిండర్లు

పుంగనూరు రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నభోజన తయారీకి ప్రభుత్వం కేటాయించిన సిలిండర్లను ఎంఈవో లీలారాణి పంపిణీ చేశారు. బుధవారం స్థానిక గ్యాస్ ఏజెన్సీ వద్ద ఉపాధ్యాయులకు గ్యాస్ సిలిండర్లు అందజేశారు. మండల పరిధిలోని 136 ప్రభుత్వ పాఠశాలకు నెలకు ఒక్కటి చొప్పున సబ్సిడీపై ఇవ్వనున్నట్లు తెలిపారు.

బయోమెట్రిక్‌పై ఎరువుల విక్రయాలు

చౌడేపల్లె: ఇకమీదట డీలర్లు బయోమెట్రిక్ విధానంలో ఎరువుల విక్రయాలు సాగించాలని పుంగనూరు ఏఈఏ శివకుమార్ తెలిపారు. బుధవారం ఆయన స్థానిక వ్యవసాయ కార్యాలయంలో డీలర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనల మేరకు ప్రతిడీలరు బయోమెట్రిక్ మిషన్‌ను వినియోగించాలన్నారు. రైతులకు విక్రయించే ఎరువులు, క్రిమిసంహారక మందులకు బిల్లులు ఇవ్వాలని సూచించారు. అనంతరం బయోమెట్రిక్ మిషన్ వినియోగంపై డీలర్లుకు అవగాహన కల్పించి విక్రయాలు జరిపారు.

'ఒడ్డు' ఆక్రమణలపై అధికారుల పరిశీలన

సదుం: స్థానిక కల్లూరు రోడ్డులోని కుమారుని ఒడ్డు చెరువు ఆక్రమణలపై రైతులు ఫిర్యాదు చేయడంతో స్థానిక తహసీల్దారు హనుమానాయక్, ఎస్ఐ నాగరాజు బుధవారం ఆక్రమణలను పరిశీలించారు. మంగళవారం రైతుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు చెరువు విస్తీర్ణం, ఆక్రమణలపై రెవెన్యూ రికార్డుల ప్రకారం సర్వే నిర్వహించి ఆక్రమణలు తొలగిస్తామని ఆయకట్టుదారులకు అధికారులు భరోసా ఇచ్చారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తాం



మాట్లాడుతున్న మేనేజరు వెంకటశివారెడ్డి

చౌడేపల్లె: సిండికేట్ బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలిందిస్తామని బ్యాంక్ మేనేజరు వెంకటశివారెడ్డి పేర్కొన్నారు. బుధ వారం బ్యాంక్ నాలుగో వార్షికోత్సవ సందర్భంగా ఖాతాదారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగేళ్లలో బ్యాంకు లావాదేవీలు రూ.22 కోట్లు టర్నోవర్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.44 కోట్లు టర్నోవర్‌కు లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి డ్వాక్రా రుణాలు, హౌసింగ్, వ్యాపార, వ్యవసాయ, విద్య, విదేశీ విద్యకు రుణాలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. రూరల్ బ్యాంకు సర్వీసులో చౌడేపల్లె బ్రాంచి జిల్లాలో అగ్రస్థానంలో ఉందని తెలిపారు. సమావేశంలో అసిస్టెంట్ మేనేజరు సందీప్, సిబ్బంది నీలేశ్, బాలాజీ, ఖాతాదారులు పాల్గొన్నారు.

సాధికార సర్వేకు ప్రత్యేక కౌంటరు ఏర్పాటు



చౌడేపల్లె: ప్రజాసాధికార సర్వేకు తహసీల్దారు కార్యాలయంలో ప్రత్యేక కౌంటరు ఏర్పాటు చేసినట్లు తహసీల్దారు భాగ్యలత తెలిపారు. బుధవారం కౌంటర్‌ను ప్రారంభించిన ఆమె వీఆర్ఏ సుమంత్‌ను నియమించి సర్వే నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ గత సర్వేలో తప్పిపోయినవారు సెప్టెంబర్ ఆఖరులోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

సినిమా గైడ్

వెంకటేశ్వర	అర్జున్‌రెడ్డి
తాజ్‌మహల్	జయ జానకి నాయక
గోకుల్	వివేకం
ఎంఎస్ఆర్	విఐపి 2